ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

శనివారం 3 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 107 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

తమిళనాడులోనూ మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్

వెట్రి పయనం పథకం ప్రారంభించిన సీఎం విజయ్



2



2

కెప్టెన్ స్మిత్ మచ్చార్‌కు ప్రధాని మోదీ భరోసా!



త్వరలో ఆర్టీసీలో 4,538 పోస్టుల భర్తీ

2

ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు

మంత్రి పొన్నం కీలక ప్రకటన

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో సిబ్బంది కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. త్వరలోనే ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 4,538 పోస్టులను భర్తీ చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై ఉన్న పనిభారం తగించడంతో పాటు ఆర్టీసీ సేవలను మరింత బలోపేతం చేసేందుకు నియామకాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. టీజీఎస్ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక, సర్వీస్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

హైదరాబాద్, అక్టోబర్ 2 (సింగిడి)

రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్ల ఏర్పాటు

ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల బ్రేక్ ఫాస్ట్ పథకం



తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని విస్తరించనుంది. డిసెంబర్ 9వ తేదీన అన్ని జిల్లాల్లో సెంట్రల్ కిచెన్స్ సేవలను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ బ హత్తర కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ 25 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఉదయం వేళ బలవర్ధకమైన, పరిశుభ్రమైన అల్పాహారం లభిస్తుంది. నవంబర్ 30 నాటికి వంటశాలల నిర్మాణ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

2

హైదరాబాద్, అక్టోబర్ 2 (సింగిడి)

ఆహార నాణ్యత, పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఈ కిచెన్లను హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానిస్తారు. పిల్లలకు అందించే ఆహారంలో ఉండే క్యాలరీల స్థాయిని ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా రోజువారీగా ట్రాక్ చేస్తారు. స్థానిక ఆహారపు అలవాట్లను గౌరవిస్తూనే సంపూర్ణ పోషకాలతో కూడిన మెనూను ఖరారు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే బ హత్తర ప్రాజెక్టు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ...మిగతా 2లో

డిసెంబర్ 9 నుంచి ప్రభుత్వ స్కూళ్లలో అమలు

- సరికొత్త కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం
- కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం
- నిత్యం 25 లక్షల మందికి పౌష్టికాహార టిఫిన్
- పలు సంస్థలతో సీఎం సమక్షంలో ఒప్పందం

ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం

సత్యం, అహింస మార్గంలో శాంతి, న్యాయం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

బాపూఘాట్‌లో గవర్నర్, సీఎం నివాళులు

గాంధీ మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద ఆయన సమాధికి గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 2 (సింగిడి):



2

జయంతికే కాదు.. నిత్యం స్మరిస్తూ ఆచరించాలి

గాంధీజీ ఆశయాలే భవిష్యత్ తరాలకు వరాలు

ఏఐఎఫ్‌బీ జిల్లా కన్వీనర్, బీసీ నేత కొలిపాక శ్రీనివాస్





పెద్దపల్లి, అక్టోబర్ 2 (సింగిడి):

మహాత్మాగాంధీ అనుసరించిన సత్యం, అహింస, శాంతి మార్గాలు భావితరాలకు బంగారు బాటలని ఏఐఎఫ్‌బీ జిల్లా కన్వీనర్, బీసీ నేత కొలిపాక శ్రీనివాస్ అన్నారు. గాంధీజీ ఆశయాలను జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా నిత్యం స్మరిస్తూ, ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం పెద్దపల్లి పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు, అందించిన సేవలు చిర స్మరణీయమని కొనియాడారు. సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలతో స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. గాంధీజీ బోధించిన విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సోదరభావం, ఐక్యత పరిఢవిల్లేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. మహాత్ముడు చూపిన మార్గంలో పయనిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్, కౌన్సిలర్ కొలిపాక సంపత్, కుక్క అశోక్, కుక్క కనకరాజు, ఎండీ షఫీ, నూనె వెంకటేష్, కుక్క అభినవ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



మెట్రో, ఆర్టీసీ కామన్ పాస్

అధికారికంగా ప్రారంభించిన ప్రభుత్వం

2

హైదరాబాద్, అక్టోబర్ 2 (సింగిడి):

హైదరాబాద్ మహానగర పరిధిలోని ప్రయాణీకుల రవాణా అవసరాలను సులభతరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో ప్రయాణించే పౌరుల కోసం హైదరాబాద్ మెట్రో, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) సంయుక్తంగా రూపొందించిన ఒకే ఉమ్మడి పాస్‌ను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ నూతన కామన్ పాస్‌ను ఆవిష్కరించారు. ఈ కామన్ పాస్ ఆవిష్కరణ వెనుక ప్రధాన ...మిగతా 2లో

సర్ విచారణ మీ ఇంటి వద్దకే

ఈసి కొత్త మార్గదర్శకాలు

ఓటుకు భద్రత కల్పించేలా నిర్ణయం



హైదరాబాద్, అక్టోబర్ 2 (సింగిడి):

తెలంగాణా రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలను ఇచ్చింది. ఈ మేరకు ఓటర్లకు నష్టం జరగకుండా, ఇబ్బంది కలగకుండా వారి ఓటుకు భద్రత కల్పించేలా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎస్ఐఆర్ 2026 ప్రక్రియను ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తాజాగా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

2

ఆపదలో ఆదుకున్న కొలిపాక శ్రీనివాస్

రోడ్డు ప్రమాద బాధితులకు రూ.20 వేల ఆర్థిక సాయం.. సామాజిక బాధ్యతకు పలువురి అభినందనలు

కాల్వ శ్రీరాంపూర్, అక్టోబర్ 2 (సింగిడి):

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సామాజిక బాధ్యత అని పెద్దపల్లి బీసీ నేత కొలిపాక శ్రీనివాస్ నిరూపించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఓ కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన బోయిని సంధ్య భర్త రాజ్‌కుమార్ నాలుగు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.



ఈ విషయం గ్రామ పెద్దల ద్వారా తెలుసుకున్న కొలిపాక శ్రీనివాస్ వెంటనే స్పందించారు. ప్రమాదంలో గాయపడిన సంధ్య చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో అండగా నిలిచి ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. శ్రీనివాస్ చూపిన చొరవ, సామాజిక బాధ్యత పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.శ్రీనివాస్ వెంట గంగారం గ్రామ మత్స్యశాఖ అధ్యక్షుడు మేడి శంకర్‌తో పాటు నూనె అశోక్, ఈర్ల వెంకటేష్, ఈర్ల మల్లయ్య, చిలవేరి శివకుమార్, దామ రాజేశం, ఈర్ల మోహన్ తదితరులు ఉన్నారు.



వణికిస్తున్న వైరల్ ఫీవర్

2

క్రమంగా పెరుగుతున్న డెంగీ కేసులు

ఇప్పటివరకు 3,000కు పైగా కేసులు

రాష్ట్రవ్యాప్తంగా డెంగీ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు వంటి ఏజెన్సీ ప్రాంతాల్లోనూ పెద్ద సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు డెంగీ కారణంగా మరణించడం మరింత ఆందోళన కలిగిస్తోంది.

హైదరాబాద్, అక్టోబర్ 2 (సింగిడి)

లద్దాఖ్‌లోని 28 ప్రాంతాలు అధికారికంగా గుర్తింపు

2

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే



ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన

సర్ ప్రక్రియలో పారదర్శకత ఉండాలి

జాబితాను మార్చకుండా నిలిపివేయాలి

కాక్రోచ్ జనతా పార్టీ కీలక డిమాండ్..!

ముంబైలో పోటాపోటీ నిరసనలు..

సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్స్ట్' ఆందోళన

రాజీనామా డిమాండ్ చేస్తూ సీజేపీ ఆందోళన

2

మహారాష్ట్ర రాజధాని ముంబయిలో శుక్రవారం కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన జరిగింది. సర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న సీజేపీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది.

న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (సింగిడి)

మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్

ఈ పరిశ్రమతో కరవుసీమ ఇకపై కనకసీమగా మారుతుంది

సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారు

మూడేళ్లలో 36 ప్రాజెక్టులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం

గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన

2



భారీగా పెరిగిన ఆటో ఛార్జీలు

కిలోమీటర్‌కు రూ.15 చొప్పున పెంపు

తొలి 1.6 కిలోమీటర్లకు కనీస ఛార్జీ రూ.30

పెంచిన ధరలు నేటి నుంచే అమల్లోకి

లగేజీపై కూడా అదనపు చార్జీలకు అనుమతి

అధికారికంగా జీవో జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, అక్టోబర్ 2 (సింగిడి):

ఆటో డ్రైవర్లకు తెలంగాణ ప్రభుత్వ ఊరట కల్పించింది. ఆటో ఛార్జీలను ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు శుక్రవారం రేవంత్ సర్కార్ అధికారికంగా ఒక జీవో కూడా జారీ చేసింది.

2

ఇకపై అన్ని సబ్జెక్టులకు ప్రాక్టికల్స్!

సిలబస్‌తో పాటు మారిన మార్కుల విధానం

2

జనరల్ న్యూస్ సింగిడి

లద్దాఖ్‌లోని 28 ప్రాంతాలు అధికారికంగా గుర్తింపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 02 (సింగిడి):

లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతంలోని 28 ప్రదేశాలు, భౌగోళిక అంశాలను కేంద్రం అధికారిక మ్యాప్‌లో గుర్తించింది. ఈ మేరకు 'సర్వే ఆఫ్ ఇండియా' అధికారిక మ్యాప్‌లో చేర్చుతున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అక్కడి యంత్రాంగంతో సంప్రదింపులు జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. వీటిని అధికారిక మ్యాప్‌లో గుర్తించడం ద్వారా కచ్చితమైన గుర్తింపుతో పాటు ప్రజల్లో విస్త త అవగాహన కల్పించడం సాధ్యమవుతుందని తెలిపింది. (వాస్తవ నియంత్రణ రేఖ) వెంబడి ఉన్న గోగ్రా, హాట్ స్ప్రింగ్ వంటి కీలకమైన సరిహద్దు ఉద్రిక్తత ప్రాంతాలతో కలిపి మొత్తం 28 వ్యూహాత్మక ప్రదేశాలు, భౌగోళిక అంశాలను కేంద్రం అధికారిక భారతీయ మ్యాప్‌లో గుర్తించింది. "లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతంతో సంప్రదింపులు జరిపి అక్కడ ఉన్న మొత్తం 28 ప్రదేశాలు, భౌగోళిక అంశాలను 'సర్వే ఆఫ్ ఇండియా' అధికారిక



మ్యాప్‌లో వాటి ప్రామాణిక పేర్లతో కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో వాటిని అధికారికంగా గుర్తించడం ద్వారా, వాటిని కచ్చితంగా గుర్తించడంతో పాటు ప్రజల్లో విస్త త అవగాహన కల్పించడమే లక్ష్యం" అని కేంద్రం హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్రం గుర్తించిన 28 ప్రదేశాలు, భౌగోళిక లక్షణాల్లో శిఖరాలు, పర్వత శ్రేణులు, కనుమలు, హిమానీనదాలు, లోయలు, నదులు, సరస్సులు, భూభాగాలు ఉన్నాయి. ఇందులో గోగ్రా, హాట్ స్ప్రింగ్ వంటివి కీలకమైన వ్యూహాత్మక ప్రదేశాల్లో ఉన్నాయి. భారతీయ సైనికుల పెట్రోలింగ్‌కు అత్యంత ముఖ్యమైన ఈ ప్రాంతాలు 2020లో భారత, చైనా బలగాల మధ్య జరిగిన ప్రతిష్టంభన సమయంలో ఉద్రిక్తతలకు కేంద్రబిందువుగా నిలిచాయి. అటు పాంగాంగ్ సరస్సు ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘర్షణ తర్వాత 2020 మే 5న తూర్పు లద్దాఖ్ సరిహద్దులో ఈ వివాదం మొదలైంది. ఆ సమయంలో జరిగిన గల్వాన్ ఘర్షణల్లో 20 మంది భారత జవాన్లు, నలుగురు చైనా సైనికులు మరణించారు. అనంతరం రెండు పక్షాలు 2022లో బలగాల ఉపసంహరణ ప్రక్రియను ప్రారంభించాయి. అయితే 2024 ఉపసంహరణ ఒప్పందంతో పాటు ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొంత మేరకు తగ్గాయి. ఈ సమయంలో ఇరుదేశాల మధ్య వాణిజ్యం కొనసాగినప్పటికీ, అధికారిక రాకపోకలు, వీసా జారీ, విమాన సర్వీసులు మాత్రం ప్రభావిత మయ్యాయి.సర్వేయింగ్, మ్యాపింగ్ కార్యకలాపాలకు భారతదేశ అధికారిక పటాల తయారీకి సర్వే ఆఫ్ ఇండియా బాధ్యత వహిస్తుంది. భౌగోళిక లక్షణాల ప్రామాణిక ప్రాతినిధ్యం అధికారిక మ్యాపింగ్, ప్రభుత్వ రికార్డుల్లో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి సహాయపడుతుంది. ఈ కేంద్రపాలిత ప్రాంతం అంతర్జాతీయ సరిహద్దులను పంచుకోవడంతో పాటు ఎత్తైన పర్వత ప్రాంతాలు ఉండటంతో లద్దాఖ్ వ్యూహాత్మక, భౌగోళిక ప్రాముఖ్యత నేపథ్యంలో ఈ చర్య చేపట్టింది. లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంత యంత్రాంగంతో సంప్రదించిన తర్వాతే ఈ గుర్తింపు ప్రక్రియను చేపట్టినట్లు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.



సీఈసీ జ్ఞానేశ్ కుమార్
తప్పుకోవాల్సిందే

ఈ క్రమంలోనే అభిజిత్ దీపక్కే నేత త్వంలోని సీజేపీ పిలుపు మేరకు ముంబయి శివాజీ పార్క్‌లో నిరసనకు వేలాది మంది యువకులు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు తరలి వచ్చారు. ఈ ఆందోళనలో గాంధీ కుటుంబానికి చెందిన తుషార్ గాంధీ, ప్రముఖ బాలీవుడ్ నటులు షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా, సంగీత దర్శకుడు విశాల్ దద్లానీ కూడా పాల్గొని మద్దతు తెలిపారు. రాజకీయ పార్టీలు శివసేన , మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన పార్టీలు కూడా నిరసనకు తమ మద్దతు ప్రకటించాయి. నిరసనకారుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీజేపీ నాయకుడు అభిజిత్ దీపక్కే, నరేంద్ర మోదీ నేత త్వంలోని కేంద్ర ప్రభుత్వం అసమర్థంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక వ్యవహారంపై జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు జరిగిన 2 నెలల వ్యవధిలోనే మరోసారి తాము నిరసన చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. మరోవైపు సీఈసీ తప్పక రాజీనామా చేయాల్సిందేనని, నేర విచారణ ఎదుర్కోవాల్సిందేనని దాదర్‌లో జరిగిన నిరసనలో సీజేపీ నాయకుడు అజింక్యా శిందే డిమాండ్ చేశారు. ఇంకా దిల్లీ పోలీసులు మళ్లీ క్రూరంగా ప్రవర్తించారని, మారండి లేకపోతే తామే మారుస్తామని సీజేపీ నాయకుడు సౌరవ్ దాస్ హెచ్చరించారు.అంతకుముందు అక్టోబర్ 2న శివాజీ పార్క్‌లో మధ్యాహ్నం 4 గంటలకు నిరసన చేపడతామని సీజేపీ ముందుగానే హెచ్చరించింది. పోలీసుల నుంచి అనుమతి లభించకపోయినప్పటికీ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చింది. నిరసన నేపథ్యంలో శివాజీ పార్క్ పరిసరాల్లో భారీగా పోలీసులు, భద్రతా సిబ్బందిని మోహరించారు. సమీపంలోని దాదర్ రైల్వే స్టేషన్ నుంచి వచ్చే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పెద్ద సంఖ్యలోనే యువత శివాజీ పార్క్ వద్ద నిరసన ప్రాంతానికి చేరుకుంది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ త్రివర్ణ పతాకాలతో పాటు వివిధ ప్లకార్డులను ప్రదర్శించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. 2025 ఓటర్ల జాబితాను మార్చకుండా నిలిపివేయాలని కోరుతోంది. ఇటీవల ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి– సర్ ప్రక్రియ సంబంధించి కొన్ని నిర్ణయాలు, ఉత్తర్వులపై 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఈ నివేదికల ఆధారంగానే పలు ప్రతిపక్ష పార్టీలతో పాటుగా సీజేపీ కూడా సీఈసీ రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తోంది. అయితే మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణల్ని ఖండించింది. సర్ ప్రక్రియ సహా ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలన్నీ ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ ఏకగ్రీవంగానే తీసుకున్నవని స్పష్టం చేసింది.సీజేపీ చేపట్టిన నిరసనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఎన్నికల సంఘం కమిషనర్లు ఇప్పటికే అన్ని అనుమానాలకు వివరణ ఇచ్చారని, ప్రతిపక్షాలు నకిలీ కథనాలు వ్యాప్తి చేస్తున్నాయని, దీనిని ప్రజలు నమ్మరని వ్యాఖ్యానించారు. మరోవైపు మహారాష్ట్ర మంత్రి, బీజేపీ నేత ఆశిష్ షెలార్ కూడా సీజేపీ నిరసనలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఆందోళనలను రాజ్యాంగ విరుద్ధ చర్యగా అభివర్ణించారు. సర్ ప్రక్రియపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే న్యాయపరంగా, రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కోవాలని, వీధుల్లోకి వచ్చి అరాచకం సృష్టించడం సరికాదన్నారు.మరోవైపు ముంబైలో శుక్రవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఓవైపు నిరసనలు చేపట్టగా, మరోవైపు ఆ పార్టీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్ట్స ముంబై' బందం కౌంటర్ ప్రదర్శన నిర్వహించింది.

సర్ విచారణ
మీ ఇంటి వద్దకే

సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు అందుకోవడానికి లేదా అవసరమైన పత్రాలు సమర్పించడానికి కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు.ఇకపై సాధారణంగా ఓటర్లను విచారణ కోసం కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు సందర్భంగా డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఫారం-6, పెండింగ్ నోటీసులు, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ ఆదేశించారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. ఇక తాజా ఆదేశాలతో విచారణకు రాని వారి ఇళ్ళకు నేరుగా బీఎల్ వోలు వెళ్లి కావాల్సిన డాక్యుమెంట్స్ తీసుకోవాలని సూచించారు.

వణికిస్తున్న వైరల్ ఫీవర్

వైరల్ ఫీవర్ల ద ష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం వస్తే సరైన వైద్య చికిత్స పొందాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభంలో అధికారులు జ్వర సర్వేను చేపట్టారు. ఇప్పటివరకు 5 లక్షల మందికి పైగా జ్వరంతో బాధపడినట్లు గుర్తించారు. వీరిలో సుమారు 3,000 డెంగీ కేసులు బయటపడటం ఆందోళనకరమైన విషయం. సుమారు 5,000 టైఫాయిడ్ కేసులు నమోదైనప్పటికీ, మరణాలు సంభవించకపోవడం ఊరట నిచ్చే అంశం. తక్కువ సంఖ్యలో మలేరియా కేసులు కూడా నమోదయ్యాయి. గాంధీ ఆసుపత్రిలో చేరే రోగులలో 20 శాతం వరకు జ్వర బాధితులే ఉంటున్నారు. వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రి జ్వర బాధితులతో కిక్కిరిసిపోతోంది. హైదరాబాద్‌లోని ఫీవర్ ఆసుపత్రిలో, జ్వర బాధితుల రోజువారీ అవుట్‌పేషెంట్ సంఖ్య సెప్టెంబర్ మూడవ వారంలో సుమారు 400 ఉండగా, నెలాఖరు నాటికి 600 దాటడం తీవ్రతను తెలియజేస్తోంది. ఆగస్టు వరకు వందల సంఖ్యలో మాత్రమే ఉన్న డెంగీ కేసులు సెప్టెంబర్‌లో వేల సంఖ్యకు చేరడం, అలాగే రెండు మరణాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. డెంగీ లక్షణాలు ఉన్న రోగులలో ప్లేట్‌లెట్ల సంఖ్య ప్రారంభంలో సుమారు 1,20,000 ఉన్నప్పటికీ కేవలం నాలుగు రోజుల్లోనే 20,000 నుంచి 30,000 స్థాయికి పడిపోతోందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



భారీగా పెరిగిన
ఆటో ఛార్జీలు

ఆటోల కనీస చార్జీని రూ.20 నుంచి రూ.30కి పెంచుతున్నట్లు జీవోలో పొందుపర్చింది. ప్రతీ కిలోమీటర్‌కు రూ.11 నుంచి రూ.14కి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇక టిటెన్షన్ చార్జి 50 పైసల నుంచి 75 పైసలకు పెంచగా.. లగేజీ ఛార్జీ 25 పైసల నుంచి 50 పైసలకు పెంచారు. ఇక గరిష్ట లగేజీ పరిమితి 100 కిలోలుగా కొనసాగించారు. ఇక రాత్రి సమయాల్లో ఛార్జీలపై 1.5 రెట్లు కొనసాగించారు. దాదాపు 12 ఏళ్ల తర్వాత ఆటో ఛార్జీలను ప్రభుత్వం సవరించింది.కొత్త ఆటో ఛార్జీల అమలు కోసం మీటర్ల రీసెట్టింగ్‌కు ప్రభుత్వం 3 నెలల గడువు విధించింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసుకునేలా వెసులుబాటు కల్పించింది. మూడు నెలల్లోగా ఆటో డ్రైవర్లు డిజిటల్ మీటర్లను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఆటో ఛార్జీలను అధికారికంగా ధ వీకరిస్తూ జీవో 46 జారీ చేసింది. ఈ చార్జీలు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఇక ట్రాఫిక లేదా ఇతర కారణాల వల్ల ఆటో ఆగినప్పుడు నిమిషానికి 75 పైసలు చొప్పున వెయిటింగ్ ఛార్జీ ఖరారు చేశారు. రాత్రి సమయాల్లో ప్రయాణించేవారు సాధారణ ఛార్జీల కంటే అదనంగా 50 శాతం చెల్లించాల్సి ఉంటుంది. ఇక ప్రయాణికులు ఆటోలో తమ వెంట హ్యాండ్ బ్యాగ్, బ్రీఫ్ కేస్ వంటికి ఉచితంగా తీసుకెళ్లవచ్చు. ఇతర పెద్ద లగేజీలు తీసుకెళ్లాలంటే కిలోమీటర్‌కు 50 పైసలు చొప్పున అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.ఆటోలో తొలి 1.6 కిలో మీటర్లకు కనీస ఛార్జీ రూ.30గా ఫిక్స్ చేశారు. ఆ తర్వాత ప్రతీ అదనపు కిలోమీటర్‌కు రూ.15 చొప్పున ఖరారు చేశారు. ఇక కొత్త ధరలపై ఆటోల్లో ఫేర్ కార్డులను ఏర్పాటు చేయాలని డ్రైవర్లను ప్రభుత్వం ఆదేశించింది. కాగా ఆటో ఛార్జీలను పెంచాలని డ్రైవర్ల సంఘాలు ఇటీవల సమ్మెకు పిలుపునిచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆటోలను నిలిపివేసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దీంతో ప్రభుత్వం దిగొచ్చి ఆటో సంఘాలతో చర్చలు జరిపింది. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడంతో ఆటో డ్రైవర్లు సమ్మెపై వెనక్కి తగ్గారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్లకు ఊరట కల్పిస్తూ ఛార్జీలను ప్రభుత్వం పెంచింది. అలాగే డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసే పనిలో ప్రభుత్వం ఉంది. అయితే ఛార్జీల పెంపు వల్ల డ్రైవర్లకు ప్రయోజనం చేకూరనుండగా.. సామాన్యులకు భారమనే చెప్పుకోవచ్చు.

కెప్టెన్ స్మిత్ మచ్చార్‌కు ప్రధాని మోదీ భరోసా!

న్యూఢిల్లీ, అక్టోబర్ 02 (సింగిడి):

ఫ్లెదుబాయ్ విమానంలో జరిగిన తీవ్ర ఘటనలో ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు అసాధారణ ధైర్యం ప్రదర్శించిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. ఘటన సమయంలో తాను ఎదుర్కొన్న పరిస్థితులను, ఆ సమయంలో తనకు ధైర్యం ఇచ్చిన అంశాలను మచ్చార్ ప్రధానితో పంచుకున్నారు.దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళ్తున్న ఫ్లెదుబాయ్ విమానంలో కో-పైలట్ దాడి చేయడంతో మచ్చార్ తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. కాకపిట్ తలుపు తెరవడంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి చేరుకుని దాడి చేసిన కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలోని తబూక విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానంలో ఉన్న 174 మంది సురక్షితంగా బయటపడ్డారు. ఈ సందర్భంగా మచ్చార్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తిని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చిన ఆయనను అభినందిస్తూ.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రస్తుతం మచ్చార్‌ను మెరుగైన చికిత్స కోసం యూఏఈకి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు భారత దౌత్య వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనపై యూఏఈ, ఇజ్రాయెల్ దర్యాప్తు కొనసాగిస్తున్నాయి. దాడికి దారి తీసిన కారణాలు, కో-పైలట్ ఉద్దేశ్యంపై అధికారులు పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. మరోవైపు కెప్టెన్ స్మిత్ మచ్చర్ సాహసంపై ఆయన తండ్రి భూపేంద్ర మచ్చర్ స్పందించారు. విమానం నడపడమంటే తన కుమారుడికి అత్యంత ప్రీతిపాత్రమని, అదే అతని ప్రపంచమని ఆయన పేర్కొన్నారు. ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే తమ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి, ఆందోళనకు గురైందని భూపేంద్ర తెలిపారు. "తల్లిదండ్రులుగా ఆ వార్త వినగానే మేము ఎంతగానో కలత చెందాం. వెంటనే ఇంట్లో దేవుడి ముందు దీపం వెలిగించి, ఎలాంటి అశుభవార్త వినకూడదని ప్రార్థించాం. ఆందోళనతో గుడికి కూడా వెళ్లాం" అని ఆయన ఆనాటి క్షణాలను గుర్తుచేసుకున్నారు.



రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్ల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు అధికారిక ఒప్పందం కుదుర్చుకున్నాయి. నాగర్‌కర్నూల్ సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణం కోసం జున్నా సోలార్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును అందించారు. వికారాబాద్ వంటశాల కోసం చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల విరాళం చెక్కును సీఎం చేతుల మీదుగా ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీకి అందజేశారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల శారీరక ఎదుగుదల, చదువులో ప్రగతిని నిరంతరం పరిశీలించడానికి డిజిటల్ హెల్త్ రికార్డులను నిర్వహిస్తారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని అరికట్టి పాఠశాలల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పరిశుభ్రమైన వాతావరణంలో వేడివేడిగా సిద్ధమయ్యే అల్పాహారాన్ని ప్రత్యేక వాహనాల్లో నేరుగా బడులకు తరలిస్తారు. ఈ మహత్తర కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థలు కూడా పెద్దపీట వేస్తున్నాయి. హరేక ష్ణ మూవ్‌మెంట్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో వంటశాలల నిర్మాణం వేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ సెంట్రల్ కిచెన్ కోసం రూ. 5.17 కోట్లు, వికారాబాద్ యూనిట్ కోసం రూ. 4 కోట్లు విరాళంగా అందించేందుకు ఆ సంస్థ ముందుకొచ్చింది.

ఇకపై అన్ని సబ్జెక్టులకు ప్రాక్టికల్స్!

హైదరాబాద్, అక్టోబర్ 02 (సింగిడి):

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరం (2026-27) నుంచి ఇంటర్మీడియట్ ఫస్టియర్ విద్యార్థులకు బోర్డు కీలక మార్పులు తీసుకొచ్చింది. చదువుకునే సిలబస్‌తో పాటు పరీక్షల విధానంలోనూ సమూల మార్పులు చేశారు. ఇప్పటివరకు కేవలం కొన్ని సబ్జెక్టులకే పరిమితమైన ప్రాక్టికల్స్‌ను.. ఇప్పుడు అన్ని సబ్జెక్టులకు (ఇంటర్నల్ అసెస్‌మెంట్ రూపంలో) ప్రవేశపెట్టారు. ఈ కొత్త విధానంపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. కొత్త విధానం ప్రకారం మొత్తం మార్కుల్లో రాత పరీక్షకు 80 శాతం, ప్రాక్టికల్స్‌కు 20 శాతం మార్కులను కేటాయించారు. ఒకవేళ ఎగ్జామ్ 80 మార్కులకు ఉంటే, విద్యార్థులు పాస్ కావాలంటే కనీసం 28 మార్కులు (35 శాతం) సాధించాల్సి ఉంటుంది. అలాగే ప్రాక్టికల్స్‌కు కేటాయించిన 20 మార్కులలో కనీసం 7 మార్కులు వస్తేనే పాసైనట్లు లెక్క. సైన్స్ సబ్జెక్టుల విషయానికి వస్తే.. గతంలో కేవలం సెకండియర్‌లోనే ప్రాక్టికల్స్ ఉండేవి. కానీ, ఇకపై ఫస్టియర్‌లో సగం, సెకండియర్‌లో మరో సగం చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఇంగ్లీష్ సబ్జెక్ట విషయంలోనూ బోర్డు స్పష్టతనిచ్చింది. ఫస్టియర్ విద్యార్థులకు ఒకే ఒక పాఠ్య పుస్తకం ఉంటుంది. ఇక సెకండ్ ఇయర్లో టెక్స్ట్ బుకతో పాటు ప్రత్యేకంగా 'ఇంగ్లిష్ ప్రాక్టికల్ మాన్యువల్' కూడా అందుబాటులో ఉంటుంది. ఈ కొత్త మార్పులు, సిలబస్ వివరాలు, సబ్జెక్టుల వారీగా మార్కుల కేటాయింపు వంటి సమస్త సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్ లో పొందుపరిచామని బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ తెలిపారు. ఈ కొత్త పరీక్షా విధానంపై విద్యార్థులకు ఎటువంటి గందరగోళం లేకుండా చూడాల్సిన బాధ్యత కళాశాలల యాజమాన్యాలపై ఉంది. ఏ సబ్జెక్టుకు ఎన్ని మార్కులు ఉంటాయి, పాస్ మార్కులు ఎలా లెక్కగడతారు అనే పూర్తి వివరాలను ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు విద్యార్థులకు చక్కగా అర్థమయ్యేలా వివరించాలని బోర్డు ఆదేశించింది. కాబట్టి విద్యార్థులందరూ ఈ కొత్త విధానాన్ని గమనించి అందుకు తగ్గట్టుగా చదువులో విజయం సాధించాలి

మదనపల్లెలో
గ్లోబల్ హార్టికల్చర్ హబ్

మదనపల్లె, అక్టోబర్ 02 (సింగిడి):

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒక 'ఉక్కు మహిళ' అని, దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలతో ముంచెత్తారు. ఓ మహిళ ఇంటిని ఎంత చక్కగా తీర్చిదిద్దగలదో, అదే విధంగా దేశ ఆర్థిక వ్యవస్థను నిర్మలా సీతారామన్ తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఆమె నాయకత్వ పటిమను గుర్తించే ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక శాఖ వంటి కీలక బాధ్యతలు అప్పగించారని చంద్రబాబు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శుక్రవారం జరిగిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ , ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీఎస్టీ వంటి నెక్స్ట్‌జెన్ సంస్కరణలు, డీబీటీ ద్వారా సంక్షేమ పథకాల్లో పారదర్శకత తీసుకురావడం ద్వారా దేశాన్ని బలోపేతం చేస్తున్న ఘనత నిర్మలా సీతారామన్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ స్థాయిలో అభివ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలుగుతోందంటే దానికి కేంద్ర ప్రభుత్వ సహకారమే కారణమని స్పష్టం చేశారు. అమరావతి, విశాఖ ఉక్కు, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం అండగా నిలుస్తోందని గుర్తుచేశారు. ముఖ్యంగా, మదనపల్లెలో ఏర్పాటు కానున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కోసం నిధుల కేటాయింపులో నిర్మలా సీతారామన్ చూపిన చొరవ, అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేమని చంద్రబాబు క తజ్ఞతలు తెలిపారు. మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండిస్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ, మంత్రి నారా లోకేశ్ కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో ఈ హబ్‌ను అభివ ద్ధి చేయనున్నారు. ఇందులో కేంద్ర సహకారంతో రూ.40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడుల ద్వారా మరో రూ.60 వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ భారీ ప్రాజెక్టు రాయలసీమ ప్రాంత అభివ ద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.కాగా "అనంత్ అంబానీ... మీరు ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ" అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రిలయన్స్ ఇండిస్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అంతకు ముందు, సభలో ప్రసంగించిన అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.

మెట్రో, ఆర్టీసీ కామన్ పాస్

మొదటి పేజీ తరువాయి

లక్ష్యం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో

కృతజ్ఞత సభకు హాజరుకావాల్సిందిగా జగ్గారెడ్డిని ఆహ్వానించిన గ్రామపాలనాధికారులు



సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 2(సింగిడి): గ్రామ పాలన అధికారులుగా నియామకం జరిగి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి లో నిర్వహిస్తున్నకృతజ్ఞత సభకు హాజరుకావాలని జిపివో ల సంఘం నాయకులు జగ్గారెడ్డి ని అహ్వానించారు. ఐబీ గెస్ట్ హౌస్‌లో కలిసి ఈ మేరకు ఆహ్వానం పలికారు. గత ప్రభుత్వం లో విఆర్వో వ్యవస్థ ను చిన్నాభిన్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం లో తిరిగి తమ స్వంత శాఖలకు వచ్చామని జగ్గారెడ్డి కి వివరించారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిపివో ల కు జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిపివో ల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి , సుజాత లు , నాయకులు బొంగుల రవి, కూన సంతోష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ లు పాల్గొన్నారు.

భూ భారతి రీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి





కలెక్టర్ హైమావతి

సిద్ధిపేట బ్యూరో,అక్టోబర్ 2(సింగిడి): జిల్లాలో భూ భారతి రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం రోజున కోహెడ మండల కేంద్ర పరిధిలోని జుమ్లా తండా లో నిర్వహించిన భూ భారతి రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు 90 సంవత్సరాలుగా క్రితం భూ సర్వే నిర్వహించారని మారుతున్న కాలం తో పాటు పెరిగిన జనాభా వలన భూమీ కొరత కారణంగా భూ సమస్యలు అధికంగా తలెత్తాయని, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి - రీ సర్వే ను నిర్వహిస్తుందని తెలిపారు. రీ-సర్వే సమయంలో భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులు, పట్టా వివరాలు తదితర అంశాలను సంబంధిత రికా ర్డులతో సరిపోల్చి నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో రైతులు, భూ హక్కుదారుల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, భూ రికార్డులను పకడ్బందీగా నవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముందుగా గ్రామ సరిహద్దు నిర్దేశించి, ప్రభుత్వం స్థలాలలో సర్వే చెయ్యాలని, తర్వాత పట్టా, అసైన్డ్ భూములను సర్వే చెయ్యాలని సర్వే అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ నవీన్ కుమార్, ఆర్ఐ, సర్వే అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార సమరభేరిని జయప్రదం చేయండి

కట్టెల మల్లేశం, ఇస్సప్ప, రమేష్ బాబు



కొడంగల్, అక్టోబర్ 2(సింగిడి): అక్టోబర్ 09న హైదరాబాద్ లోని బడంగ్ పేట్ లో నిర్వహించే బహుజన రాజ్యాధికార సమరభేరి ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ పరిధిలోని బహుజనులందరూ అధికసంఖ్యలో తరలిరావాలని బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కట్టెల మల్లేశం, చెట్టుకింద ఇస్సప్ప ,కొడంగల్ నియోజకవర్గవర్గ ఇన్చార్జి యు.రమేష్ బాబులు పిలుపునిచ్చారు. కొడంగల్, దౌల్తాబాద్, మండల కేంద్రాల్లోఫలో హైదరాబాద్ వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, మాన్యవర్ కాన్షీరాం20 వ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 09న బిఎస్పీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సమరభేరి నిర్వహించనున్నట్లు తెలిపారు. బహుజన రాజ్యాధికారంతోనే బహుజనుల బతు కులు బాగుపడతాయని, బహుజనులందరికీ విద్య, ఉద్యో గాల్లో, రాజకీయాల్లో సమాన వాటా దక్కుతుందనీ తెలిపారు. బహుజనులు విడిగా ఉన్నంతకాలం అన్ని రంగాల్లో అణచివేతకు, అసమానతలకు, వెనకబాటుకు గురవుతూనే ఉంటామ న్నారు. ఇప్పటికైన బహుజనులందరూ ఏకమ వ్వాలని పిలుపునిచ్చారు. ఇన్నేళ్ల వెనకబాటును బహుజన రాజ్యాధికారంతో తుడిచివేసుకుందామన్నారు. బిఎస్పీ పార్టీ తోనే బహుజన రాజ్యాధికారం సాధ్యమన్నారు. అందుకు బహుజనులం దరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మ్యా తరి శ్రీనివాస్, ఎం.వెంకటేష్, కేశవులు, అన్నారం సాయిలు, రమేష్, అంజి, బారెప్ప, శామప్ప, రాములు, వెంకటప్ప, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లోకి వెళ్ళండి.. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టండి

గ్రామ గ్రామానికి బిఆర్ఎస్వి
విద్యార్థి విభాగం బలోపేతం కు కృషి చేయాలి.. కొత్త
నాయకత్వం ప్రాధాన్యత ఇవ్వాలి
నియోజకవర్గ విద్యార్థి నాయకులతో
మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమావేశం



సిద్ధిపేట ప్రతినిధి, అక్టోబర్ 2 (సింగిడి): సమైక్య పాలన లో కాంగ్రెస్ తెచ్చిన ఫీజు రీయంబర్స్ మెంట్ తెస్తే తెలంగాణ వచ్చాక కెసిఆర్ ఆ పథకాన్ని కొనసాగించారని నేడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయాంబర్స్‌మెంట్ తీసేసే కుట్ర చేస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మండి పడ్డారు క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతు.. విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టి లో పెట్టుకొని సమైక్య పాలన లో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయాంబర్స్ మెంట్ పథకాన్ని ఎలాంటి మార్పు లేకుండా కెసిఆర్ అమలు చేశారు. గొప్ప మనసు చాటుకున్నారు. కరోనా వంటి ఆర్థిక సంక్షోభ కాలం సహా, ఏనాడు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఆపలేదు. ప్రతి ఏటా సగటున రెండు వేల కోట్లు, తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ పాలనలో మొత్తం 19,500 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసాము. ఈ ప్రభుత్వం ఈ మూడు ఏళ్లలో సుమారు 400 కోట్లు మాత్ర మే. ఈ ప్రభుత్వ ప్రాధాన్యాల్లో విద్య అనేది మిథ్య అని స్పష్టమవుతు న్నది...యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి 5 లక్షల విద్య భరోసా కార్డు ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో పెట్టారు. దానికి అతి గతి లేదు ఫీజు రీయింబ ర్స్మెంట్ పథకాన్ని ఇంకా మెరుగైన రీతిలో కొనసాగిస్తామని మేనిఫెస్టో లో చెప్పి, పథకాన్ని మరుగున పడేలా చేశారు. అన్నారు పెండింగ్ బకా యిలు వెంటనే చెల్లిస్తామని మొన్న నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు గాలి మాటలే అయ్యాయి రెండు నెలల్లో మొత్తం బకాయిలు క్లియర్ చేస్తామని, కళా శాల యాజమాన్యాలకు ఆర్థిక మం త్రి భట్టి ఇచ్చిన హామీ నీటి మూటలే అయ్యాయి. , ఇచ్చిన హామీలు నెరవే ర్చేది లేదు. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరిదీ అదే దారి.' నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బిసి ఎస్సి ఎస్టీ విద్యార్థులకు అన్యాయం చేస్తుందని, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఈ రేవంత్ అన్న బాధ్యత' అంటూ స్ట్రీచులు దంచే సీఎం ఈ నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యులు విద్యార్థుల పరీక్ష ఫీజులు కూడా చెల్లించని దారుణమైన స్థితిలో కాం గ్రెస్ ప్రభుత్వం ఉంది ఈ కాంగ్రెస్ పాలనలో సంక్షేమ హాస్టళ్లకు తాళాలు పడ్డాయి. డిగ్రీ కళాశాలలకు తాళాలు పడ్డాయి. కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థలో తెచ్చిన కాంగ్రెస్ మార్కు మార్పు అంటే ఇదేన అంటూ మండి పడ్డారు. జాబ్ క్యాలెండర్ అన్నారు ఆటకెక్కించారని, మెగా డి ఎస్సి అన్నారు దగా చేసారని చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం లో మన ఊరు మన బడి ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠ శాల లు అభివృద్ధి చేసుకున్నా మని నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఒక్క స్కూల్ కూడా బాగు చేయలేదన్నారు.

సిద్ధిపేట విద్యాలయాలకు నిలయం

గత పదేళ్లలో సిద్ధిపేట విద్యాలయా లకు నిలయం గా మారిందని అన్ని విద్యాలయాలు ఏర్పాటు చేసుకున్నా మని అన్నారు.. జిల్లా ఏర్పాటు లో భాగంగా మెడికల్ కళాశాల మంజూరు చేసుకున్నామని, నర్సింగ్ కళాశాల, 4 పాలిటెక్నీక్ మంజురు చేసుకున్నమన్నారు, మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, ఐ టి ఐ, మోడల్ స్కూల్స్, కేంద్రియ విద్యాలయం, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళా శాల, కస్తూర్భా పాఠశాలలు, విద్యాల యాలు ఏర్పాటు చేసాం అన్నారు ఈ ప్రభుత్వం రాగానే అగ్రికల్చర్ కళా శాల ను రద్దు చేసారు, వెటర్నరీ కళా శాల 25% పనులు పూర్తి అయ్యా యి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేవంత్ రెడ్డి రాత్రి కి రాత్రి కొడంగల్ కి తరలించుక పోయాడు. ఆయన ముఖ్యమంత్రి నే కదా కొత్త ది ఏర్పాటు చేసుకోవాలి కానీ సిద్దిపేట తరలించుక పోవడం ఇక్కడి విద్యార్థులకు అన్యాయం చేసినట్టనని అని మళ్లి వచ్చేది మన ప్రభుత్వమే నని ఎట్లా పోయిందో అట్లనే కాలేజ్ తెచ్చుకుందామని చెప్పారు.

విద్యార్థి విభాగం బలోపేతం కు కృషి చేయండి

గ్రామ గ్రామాన బిఆర్ఎస్వి వెళ్ళాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపునిచ్చారు.. విద్యార్థుల కు, యువత కు, రైతులకు మహిళలకు ఇలా అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఈ మోసాన్ని ప్రజల్లో తెలియ జేసీ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని విద్యార్థి నాయకులకు చెప్పారు..ఈ మూడేళ్లలో కాంగ్రెస్ పాలనా ఎలా ఉందొ... గత పదేళ్లలో బి ఆర్ ఎస్ పాలన ఎలా ఉందొ ప్రజలకు వివరించాలని చెప్పారు.. విద్యార్థి విభాగం బలోపేతం కు కృషి చేయాలని సూచించారు. అందరు సమన్వయం తో పార్టీ విద్యార్థి విభాగం బలోపేతం కు పాటు పడాలని సూచించారు.

మెరుగైన మౌలిక వసతుల కల్పనతోనే ప్రజల జీవన ప్రమాణాల పెంపు

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానందు





కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2(సింగిడి): కుత్బుల్లా పూర్ డివిజన్ లో 1.16 కోట్ల రూపాయల వ్యయం తో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా సురై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులను కల్పించాలనే లక్ష్యంలో భాగంగా కుత్బుల్లాపూర్ డివిజన్లోని పలు కాలనీలలో సుమారు 1.16 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్నసిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల అభివృద్ధి ద్వారానే ప్రజల జీవన ప్రమా ణాలు పెరిగి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లోని పలు కాలనీలలో కోట్లాది రూపాయల నిధు లు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్నిప్రాం తాలలో ప్రజలకు కావలసిన మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి పరుస్తామన్నారు. గురువారం సిసి రోడ్డ పనులు ప్రారంభో త్సవంలో భాగంగా పద్మా నగర్ ఫేస్ -2 కాలనీ అభివృద్ధిలో భాగంగా నూత నంగా 77.20 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చేపట్టిన పద్మా నగర్ ఫేస్ -1 కాలనీ అభివృద్ధిలో భాగంగా నూతనంగా 28 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ నగర్ అభి వృద్ధిలో భాగంగా నూతనంగా 11 లక్షల రూపాయలతో చేపట్టనున్నసిసి రోడ్డు పనుల శంకుస్థాపన చేపట్టారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పనులను పూర్తి చేసి ప్రజ లకు అందుబా టులోకి తీసుకురావాలని అధికారులు గుత్తేదారుకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, నార్లకంటి బాలయ్య, యాదగిరి బాపు, వనం శ్రీను, ఎండి.నసీరుద్దీన్, ఆంజ నేయులు, వెంకటేష్, అజయ్, నాగేష్, యాదగిరి, డీజే రమేష్, జయం చారి, శౌరి రాజ్, శివ రాజ్, సతీష్, కేదార్నాథ్, వైద్యనాథ్, స్థానిక కాలనీల వాసులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై

విచారణకు గ్రామస్తుల డిమాండ్

పంచాయతీ కార్యదర్శి
గ్రామ సర్పంచ్ కుమ్ముకై...
చేసిన పనులు కొంచెం..
పంచాయతీ ఖర్చులు కొండంత!
సీనియర్ నాయకుల అండదండ
ఉన్నట్టు సమాచారం
టీఆర్ఎస్ సీనియర్
నాయకులు దండు ప్రశాంత్ తేజ



కొల్చారం, అక్టోబర్ 2(సింగిడి): పనులు శూన్యం నిధులు ఘనంగా అన్నట్లు తయారయింది , వరిగుంతం గ్రామపంచాయతీ పనితీరు. చేసిన పనులు కొంచెం ఖర్చు కొండంత.. పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచ్ మోహన్ కుమ్ముకై ఎవరికి దోచునంత వారు ఇష్టానుసారంగా గ్రామపంచా యతీ నిధులను డ్రా చేసుకొనిచున్నారు.కొల్చారం మండలం వరిగుంతం గ్రామపంచాయతీలో నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని టీఆర్ఎస్ యువ నాయకుడు దండు ప్రశాంత్ తేజ డిమాండ్ చేశారు. గ్రామంలో పనులు చేపట్టకుండానే చేపట్టినట్లు చూపిస్తూ పంచాయతీ నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 1, 2026న ఖర్చు వివరాలు పేర్కొనకుండా సరస్వతి పేరుతో రూ.1,23,281, ఆగస్టు 4న పుట్లగళ్ల సువర్ణ పేరుతో రూ.1,83,089 డ్రా చేసినట్లు ఆరోపించారు. గ్రామంలో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేసినట్లు చూపిస్తూ ఆగస్టు 4న రూ.1,25,721, సెప్టెంబర్ 22న ఎల్ఈడీ బల్బులు, క్లాంపులు, వైర్ కొనుగోలు చేసినట్లు చూపిస్తూ రూ.44,900 డ్రా చేశారని తెలిపారు. అదేవిధంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మోటార్ రిపేర్, పారిశుధ్య వాహనం డీజిల్ ఛార్జీలు, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులు, గడ్డి మందు పిచికారీ తదితర పనుల పేరుతో పుట్లగళ్ల సువర్ణ పేరుపై రూ.1,25,454 డ్రా చేసినట్లు ప్రశాంత్ తేజ ఆరోపించారు. పనులు చేపట్టకుండానే తప్పుడు లెక్కలు చూపిస్తూ పంచాయతీ నిధులు ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజావాణిలో ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు వరిగుంతం గ్రామాన్ని సందర్శించి పంచాయతీ నిధుల విని యోగంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని, ఆరోపణలు వాస్తవమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని దండు ప్రశాంత్ తేజ విజ్ఞప్తి చేశారు.

ప్రగతి నగర్‌లో12 లక్షల సీఎంసీ నిధులతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులు

అభివృద్ధి పనులు ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2(సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ 276వ ప్రగతి నగర్ డివిజన్‌లోని జయ ఆర్మేడ్ నుంచి వింధ్య ప్రైడ్ వరకు సీఎంసీ నిధులు 12 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కృషిచేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి

కఠిన కారాగార శిక్ష

మేడ్చల్ ఫాస్ట్ ట్రాక్ ఫోక్సో కోర్టు తీర్పు



జవహర్ నగర్, అక్టోబర్ 2 (సింగిడి): ఫోక్సో కేసులో నిందితుడికి కఠిన కారాగార శిక్ష పడ్డ సంఘ టన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జోరిల్ల వేంకటయ్య (55) స్థానిక జ్యోతి (బాలాజీ నగర్) కాలనీలో నివసిస్తు న్నారు. అతనిపై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఐపిసి సెక్షన్ 354 ఫోక్సో చట్టం 2012 సెక్షన్ 12 మేడ్చల్ జిల్లాలోని అత్యాచారం విచారణ పరిష్కార కోసం నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 3 వేల రూపాయల జరి మానా విధించారు. బాధితురాలికి 50 వేల రూపాయల పరిహారం చెల్లించాలని తీర్పు వెల్లడించింది. ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ సైదులు మాట్లాడుతూ త్వరగా తీర్పు రావడం శుభ పరిణామం అన్నారు. చట్టం తమ పని తాము చేసుకుబోతుందన్నారు. ప్రజలు చట్టాలను గౌరవించాలని, శాంతి భద్రతలు అసాంఘిక కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోండి

తహసీల్దార్ బుచ్చయ్య



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2(సింగిడి): 31 అక్టోబర్ 2023 వరకు డిగ్రీ, డిప్లమా లేదా డిగ్రీ తో సమానమైన కోర్సును పూర్తిచేసిన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయడానికి ఫారం 18 నింపి ఆన్లైన్, ఆఫ్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని నవాబుపేట తహసీల్దార్ జెవాళ్ళ బుచ్చయ్య అన్నారు. గతంలో ఓటు వేశామని ప్రస్తుతం అవసరం లేదులే అని నిర్లక్ష్యం వహించరాదని సూచిం చారు. గతంలో ఓటేసిన వారు కూడా ప్రస్తుతం ఆన్లైన్, ఆఫ్ లైన్లో తప్ప నిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏమైనా అభ్యంత రాలు ఉంటే తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ద్వారా నివృత్తి చేసుకొని ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవ డానికి డిగ్రీ ఉన్న ప్రతి ఒకరు అప్లై చేసుకోవాలని గుర్తు చేశారు.

మణికొండలో అంగన్‌వాడీ

టీచర్లకు ఘన సన్మానం



రాజేంద్రనగర్, అక్టోబర్ 2 (సింగిడి): నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలో సేవా సంకల్ప్ అభి యాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం అంగన్‌వాడీ టీచర్లకు ఘనంగా సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సమాజానికి అంగన్‌వాడీ టీచర్లు అంది స్తున్న సేవలను కొనియాడుతూ టీచర్లు సరస్వతి, బాలలక్ష్మి, ప్రణీతలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్యతో పాటు గర్భిణులు, బాలింతలకు పోషకాహారాన్ని అందిస్తూ అంగన్‌వాడీ సిబ్బంది అంది స్తున్న సేవలు అత్యంత అభినందనీయమని కొనియాడారు. ? ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షురాలు సిహెచ్. ఇందిర, మాజీ కౌన్సిలర్ వందన నాగేష్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ జొన్నాడ సిద్ధప్ప, మణికొండ డివిజన్ అధ్యక్షుడు బి. రవికాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. వినోద్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, రఘు, సతీష్ కుమార్, రాజశేఖర్, రామ్‌చందర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ ఎత్తున బిజెపిలో చేరికలు

కీసర, అక్టోబర్ 2(సింగిడి): భారతీయ జనతా పార్టీ కీసర డివిజన్ 1లో డివిజన్ అధ్యక్షుడు కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో కీసర గ్రామం, యాదగిరి పల్లి గ్రామం నుండి పలువురు నాయకులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా తాను మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు చేస్తున్న సేవ, సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని అధికార పార్టీ అయినా కాంగ్రెస్ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నరేంద్ర మోడీ నాయకత్వానికి మద్దతు పలుకుతూ బిజెపి పార్టీలో చేరడం జరిగిందని కొనియాడారు. అలాగే రాబోయే ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో గెలుస్తుం దని, ఈసారి బిజెపి పార్టీ భారీ మెజార్టీతో పట్టం కడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కీసర గ్రామం నుండి అధికార



కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ కండాడి బాలమణి ప్రభాకర్ రెడ్డి, కీసర మాజీవార్డు సభ్యులు కళాసకం వినోద్ కుమార్, ఎం. వెంకటేశ్వరరావు, ఆర్ కొండల్ రెడ్డి, కే కృష్ణారెడ్డి, కొరడి ఆంజనేయులు, రామారశీ రమేష్, యాదగిరి పల్లి గ్రామం నుండి మాజీ వార్డు సభ్యుడు బోయిని భాస్కర్ ముదిరాజ్ , లెక్చరర్ కొమ్ము చిరంజీవి, యువ నాయకులు బోయిన రాంబాబు, లింగం పలువురు కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొకుట్ల చంద్రరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లాల తిరుమలరెడ్డి, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మెట్టు కృష్ణ యాదవ్, దొబ్బల శ్రీశైలం, ఏలూరు సత్యనారాయణ, తర్రె సత్యనారాయణ, చంద్రమౌళి, సత్యనారాయణ, తర్రె కృష్ణ యాదవ్, లింగం ముదిరాజ్ లు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎడిటోరియల్

Editorial

కడుపు కోతల్లో అగ్రస్థానం
తెలంగాణ రాష్ట్రానిదే !

గర్భం దాల్చడం ఓ మధుర అనుభూతి. మాతృత్వం ఓ దేవుడిచ్చిన వరం. సహజ ప్రసవం ఓ అద్భుత అదృష్టం. సహజ ప్రసవంతో మాతాశిశు ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయి. అన్నీ తెలిసిన నడవంత్రపు నరులు తీరొక్క ఆలోచన చేస్తున్నారు. పిల్లల్ని కనడం భూమిని మోసినంత భారం అవుతున్నది. పిల్లల పెంపకంలో బాధ్యతలు బాధలతో కూడినవే అంటూ విపరీత ఆలోచనలు చేస్తున్నాం. కుటుంబ నియంత్రణ బహుళ ప్రచార దీవెనలతో 'వన్ ఆర్ నన్' నినాదాన్ని నిజం చేస్తున్నాం. సహజ ప్రసవంలో ప్రసవ వేదన పడలేమంటూ, మంచి ముహూర్తాలు చూసి ఆయా సమయాలకు ఆపరేషన్ ద్వారా అవాంఛనీయ కృత్రిమ ప్రసవాలకు మొగ్గు చూపుతున్నాం. సుముహూర్తాలను చూసుకొని కడుపు కోతలు, అధిక బిల్లల వసూలుకు ప్రైవేట్ ఆసుపత్రులు పాటిస్తున్న అనైతిక ఆచారాలు, పూర్తి అవగాహన లేకపోవడం లాంటి పలు కారణాలతో క్రమంగా సహజ ప్రసవాలు తగ్గుతూ సిజేరియన్ ఆపరేషన్లు పలు రెట్లు పెరుగుతున్నాయి. ఆధునిక ప్రసవాల్లో సహజ ప్రసవాలు అరుదై పోతున్నాయి. మాతాశిశు ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నాం.

ప్రపంచ స్థాయిలో నేడు సిజేరియన్ ప్రసవాలు 21 శాతం జరుగుతుండగా, ఇవి 2030 నాటికి 28 శాతానికి పెరగవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. భారత్‌లో 2016లో 17.2 శాతం ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ ద్వారా జరుగగా, 2021లో అది 21.5 శాతానికి పెరగడం గమనించారు.

2021లో ప్రైవేట ఆసుపత్రి ప్రసవాల్లో ఏకంగా 47.4 శాతం ప్రసవాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 14 శాతం ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ల ద్వారా జరిగినట్లు లాంసెట్ దేశవ్యాప్త విస్తృత అధ్యయనాల ద్వారా తెలుస్తున్నది. 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' సూచనల ప్రకారం కేవలం 15 శాతం కన్న తక్రువగా కావలసిన సిజేరియన్ ప్రసవాలు నేడు భారతదేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అత్యధిక శాతం నమోదు కావడం విచారకరం.

దేశంలో సిజేరియన్ ప్రసవాలు అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలో 60.7 శాతం వరకు జరుగుతున్నాయని, అతి తక్కువ సిజేరియన్ ప్రసవాలు నాగాలాండ్‌లో 5.2 శాతం మాత్రమే జరుగుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా తమిళనాడులో 44.9 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 42.4 శాతంగా సిజేరియన్ ప్రసవాలు నమోదు అయ్యాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో మేఘాలయాలో 8.2 శాతం, బీహార్‌లో 9.7 శాతం మాత్రమే సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నాయి. పేదలతో పోల్చితే ధనిక వర్గాల్లో ఐదు రెట్లు అధికంగా సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నట్లు స్పష్టం అవుతున్నది. సహజ ప్రసావాలకు వైద్యులు, వైద్య సిబ్బంది ఎక్కువ సమయం, శ్రమ కేటాయించాల్సి వస్తున్నది. సిజేరియన్ ఆపరేషన్ ప్రసవాలు కేవలం గంటలో పూర్తి కావడంతో వైద్యులకు, ప్రసవించిన తల్లులకు శ్రమ తగ్గుతోంది.

ప్రసవ సమయంలో మాతాశిశు ఆరోగ్యానికి ప్రమాదం కావచ్చని భావించినపుడు మాత్రమే సిజేరియన్ ప్రసవాలను ఆశ్రయించాలి. సహజ ప్రకృతి ప్రసవాలకు అవకాశం ఉన్నప్పటికీ సిజేరియన్ ప్రసవాలను ఆశ్రయించడం తల్లి బిడ్డలకు ఆరోగ్యకరం కాదు. సహజ ప్రసవాలతో శిశువులపై మాతృత్వ అనుభూతులు తియ్యగా ఉంటుంది. మన సౌలభ్యం కోసం జరిగే సిజేరియన్ కృత్రిమ ప్రసవాలతో తల్లుల మానసిక తృప్తి తరుగుతుంది. ప్రకృతి నియామకాలకు విరుద్ధంగా వేసే ప్రతి అడుగు అనర్థానికి దారి తీస్తుందని గమనించి సహజ ప్రసవాలకు పట్టం కడదాం, మాతాశిశు ఆయురారోగ్యాలను పొందుదాం.

– డాక్టర్ మధుసూదన్ రెడ్డి బుర్ర
9949700037

ధీరోధాత్తుడు రామానందతీర్థ
అక్టోబర్ 3... బహుముఖ ప్రజ్ఞుని జన్మదినం

స్వామి రామానంద తీర్థ (అక్టోబర్ 3, 1903 – జనవరి 22, 1972) స్వాతంత్ర్య సమర యోధుడు, హైదరాబాద్ సంస్థాన విమోచ నానికి పాటు పడిన మహా నాయకుడు, భారత పార్లమెంట్ సభ్యుడు, సన్యాసి, కార్మిక నాయకుడు, విద్యావేత్త. ఆయన అసలు పేరు వెంకటరావు ఖేడ్గీకర్. తండ్రి భాపూరావు, తల్లి యసుబాయి. 1903 అక్టోబరు 3వ తేదీన అప్పటి హైదరాబాదు సంస్థానంలోని గుల్బర్గా జిల్లా, ఝువర్గీ తాలూకా సింద్గీ గ్రామంలో ఆయన జన్మించారు. ఆయన తండ్రి సన్యాసం స్వీకరించటంతో బంధువుల ఔదార్యంతో తన విద్యాభ్యాసాన్ని సాగించ వలసి వచ్చింది. లోకమాన్య బాల గంగాధర తిలక్‌ను ఆయన ఆదర్శంగా తీసుకున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థిగా ఉండగానే 1920 జూలై 31 వ తేదీ రాత్రి లోకమాన్య బాలగంగాధర తిలక్ కాలధర్మం చెందారన్న వార్త విని బ్రహ్మచారిగా తన జీవితాన్నంతా మాతృభూమి సేవకే అంకితం చేయగలను అని ప్రతిజ్ఞ చేసి, ఆ ప్రకారమే ఉండి పోయిన ధీరోధాత్తుడు ఆయన. గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ



ఉద్యమంలో పాల్గొని బడికి గాంధీ టోపి వేసుకుని వెళ్ళి తన నిరసన తెలిపి కొంత కాలం చదువుకు సెలవిచ్చారు. తరవాత పూనాలోని తిలక్ విద్యాపీఠ్‌లో మూడేళ్ళు అధ్యయనం చేసి, ప్రజాస్వామ్యం, దాని క్రమాభివృద్ధి అనే అంశంపై సిద్ధాంత వ్యాసం రాసి పూనా విశ్వ విద్యాలయానికి సమర్పించి ఎం.ఏ పట్టాని పొందారు. కొంత కాలం ప్రసిద్ధ కార్మిక నాయకుడు ఎన్ ఎం జోషి కార్మికోద్యమంలో పాల్గొన్నారు. 1926 లో ఢిల్లీలో ఉండగా పాక్షిక పక్షవాతానికి గురై కొంత కాలానికి కోలుకున్నారు. తన ఆరోగ్య పరిమితి దృష్ట్యా జోషి అనుమతితో కార్మికోద్యమానికి స్వస్తి చెప్పి ఒస్మనాబాద్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడిగా చేరారు. ఈ దరిమిలా హైదరాబాదు రాష్ట్రంలో హిందువులపై జరుపుతున్న దుశ్చర్యలు, ఆంక్షల గురించి తెలుసు కున్నారు. అప్పటి ప్రభుత్వం, హిందూ ఉన్నత పాఠశాల స్థాపపనకు నిరాకరించింది. ఐతే ఓ లొసుగును ఉపయోగించుకుని ప్రాథమిక పాఠశాలను విస్తరించి ఉన్నత పాఠశాల నెలకొల్పారు. ఆ స్కూల్ ప్రప్రథమ ప్రధానోపాధ్యాయుడిగా రామానంద తీర్థను నియమించడం జరిగింది. హిప్పర్గి పాఠశాల ప్రధానోపాధ్యాయులై, ఆరు సంవత్సరాల పాటు ఆ విద్యా సంస్థను గురుకుల పద్ధతిపై చక్కగా ఆయన నిర్వహించారు. మరాఠ్వాడాలో ఉస్మానాబాదు జిల్లాలోని 1932లో స్వామి నారాయణ అనే గురువు ఆయనకు 'విద్వత్ సన్యాసం' అనే పద్ధతి ప్రకారం సన్యాస దీక్ష ఇచ్చి, 'స్వామీ రామానంద తీర్థ' అని నామకరణం చేశారు. 1938లో రాజకీయ రంగంలోకి ప్రవేశించి ఆయన మహారాష్ట్ర పరిషత్తుకు కార్యదర్శిగా పనిచేసి, ఆ సంవత్సరమే తన నివాసాన్ని మోమినాబాదు నుంచి హైదరాబాదుకు ఆయన మార్చారు. నిజాం సంస్థానంలో ఆనాడు ఎవరూ పాలనా సంస్కరణల్ని కోరినా నవాబులు దానిని మతపరమైన అంశంగా చిత్రీకరించే వారు. దాంతో మత ప్రమేయం లేని ఒక రాజకీయ సంస్థ ఆవిర్భావం ఆవశ్యకమైంది. ఆ అవసరాన్ని తీరుస్తూ వెలిసిందే 'హైదరా బాద్ స్టేట్ కాంగ్రెస్. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అవసరాన్ని తొలిసారి గుర్తించింది స్వామి రామానంద తీర్థ. ఆయనే సంస్థ స్థాపనకు ప్రధాన కారకులు.

1938, సెప్టెంబర్ 8న ఒక మహాజన సభ సమావేశాన్ని జరిపి అందులో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని నిర్ణయించారు. కానీ, ఈ సమావేశ ముందు రోజు 1938, సెప్టెంబర్ 8న అప్పటి హైదరాబాద్, ప్రధాని సర్ అక్బర్ హైదర్ ఈ సంస్థను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ సందర్శన చేశారు. అలా హైదరాబాద్ సంస్థానంలోనే కాదు... బహుశా దేశంలోనే ఆవిర్భావానికి ముందే నిషేధానికి గురైన సంస్థగా హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నిలిచింది. బూర్గుల రామకృష్ణా రావు హైదరాబాద్ స్టేట్ స్టేట్ కాం కాంగ్రెస్ మత సంస్థ కాదని ప్రభుత్వానికి తెలియజేస్తూ చర్చలు నిర్వ రాయబారం హించారు. ఈనేపథ్యంలో అహింసాయుత సత్యాగ్రహం ద్వారా మాత్రమే నిషేధాజ్ఞల్ని తొలిగింప చేసు కోవాలని కాంగ్రెస్ ప్రతినిధులు భావించారు. 1938 అక్టోబర్ లో సత్యాగ్రహం ప్రారంభమైంది. ఆ సంవత్సరం అక్టోబర్ 24న రావి నారాయణరెడ్డి, రామకృష్ణ దూత్, జనార్ధనరావు దేశాయ్, గోవిందరావు నానక్ కలిసి స్వామి రామానంద తీర్థ నేతృత్వంలో సత్యాగ్రహం చేశారు. వీరిలో సత్యాగ్రహం ఉద్యమ మొదటి డిక్టేటర్ (సర్వాధికారి) రామానంద తీర్థ కావడం గమనార్హం. ఈ క్రమంలో స్వామి రామానంద తీర్థను హైదరా బాదులో 1938 అక్టోబరు 27వ తేదీన ప్రభుత్వం బంధించి, 18 నెలలు కఠిన శిక్షకు గురి చేశారు. నిషేధం తొలగించని కారణంగా, తాను వ్యక్తిగత సత్యాగ్రహం చేస్తానని స్వామీజీ అప్పటి హైదరాబాద్ నిజాం ప్రభుత్వానికి తెలియ చేయగా, 1940 సెప్టెంబర్ 11 వ తేదీన ఆయనను బంధించి, ప్రజారక్షణ నిబంధనల క్రింద నిజామాబాద్ కారాగారంలో నిర్బంధంలో ఉంచారు. 1942–1950 సంవత్సరాల మధ్య హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నారు. దేశీయ సంస్థానాల మహాసభ కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా ఉన్నారు. 1942 ఆగస్ట్‌లో క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానం ఆమోదింప బడిన బొంబాయి కాంగ్రెస్ సభలో పాల్గొని షోలాపూర్ నుంచి తిరిగి రాగానే ఆయనను నిజాం ప్రభుత్వం బంధించి1943 డిసెంబరులో విడుదల చేసింది. హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావాలని ఉద్యమాన్ని ప్రారంభించి నందుకు ఆయనను 1948 జనవరిలో బంధించి, అనేక జైళ్ళల్లో ఉంచారు. నిజాం సైన్యం భారత ప్రభుత్వ సైన్యానికి లొంగిపోయిన 1948 సెప్టెంబర్ 17వ తేదీన రామానంద తీర్థ స్వామి నిర్బంధం నుండి విడుదల పొందారు. రామానంద తీర్థ నాందేడ్‌లోని పీపుల్స్ కాలేజి వ్యవస్థాపకులు. హైదరాబాదు ఖాదీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. హైదరాబాదు హిందీ ప్రచార సంఘానికి అధ్యక్షులు, 1952లో హైదరాబాదు కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగాను ఆయన పని చేశారు. 1952 నుండి 1962 వరకు లోకసభ సభ్యులుగా ఉన్నారు. 1953లో హైదరాబాదు నగరంలో ప్రప్రథమంగా జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహా సభకు స్వామీజీ ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా వ్యవహరించారు. హైదరాబాదు సంస్థానాన్ని భాషా ప్రాతిపదికపై విభజించాలని 1953లోనే గట్టిగా కోరిన స్వామీజీ ఎనిమిది తెలంగాణ జిల్లాలను మద్రాసు రాష్ట్రం నుండి విడిపడ్డ ఆంధ్ర ప్రాంతంలో కలిపేసి తెలుగు ప్రజల చిరకాల వాంఛయైన విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని ఒక ప్రకటన చేశారు. అంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఆయన అంధ్రప్రదేశ్ పౌరుడుగానే హైదరాబాదులో నివాసం ఏర్పరుచు కొన్నారు. 1957 నుండి ఆయన ఉస్మానియా సెనేట్‌లో శాశ్వత సభ్యులుగా కొంతకాలం ఉన్నారు. వినోభాజీ ప్రారంభించిన భూదాన్ ఉద్యమాలకు ఆయన చేయూత నిచ్చారు. స్వామీజి 1972 జనవరి 22 వ తేదీన హైదరా బాదులో నిర్యాణం చెందారు. రామానంద తీర్థ స్మారక తపాళా బిళ్ళను విడుదల చేశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494

18వ శతాబ్దపు కలకత్తా ముద్రణా విప్లవం ఆంగ్ల మాసపత్రికల ఆవిర్భావం
భారత పత్రికా ప్రస్థానంలో 1791 అక్టోబరు 3: ఓ చారిత్రక మైలురాయి

ముద్రిత అక్షరం నాగరికత ప్రస్థానంలో ప్రవహించే జీవనది వంటిది; అది దేశకాలాల సరిహద్దులను చెరిపివేసి జ్ఞానాన్ని తరతరాలకు అందించే అక్షయ పాత్రగా నిలుస్తుంది. భారతదేశ నేలపై అచ్చుయంత్రం ప్రవేశించి, వార్తా సంస్కృతి అంకురించిన తొలినాళ్లలో కలకత్తా నగరం ముద్రణా విప్లవానికి ప్రధాన కేంద్రంగా భాసిల్లింది. ఈ పరిణామ క్రమంలో సరిగ్గా 1791 అక్టోబరు 3వ తేదీన కలకత్తాలోని 51, కాసిటొల్లా వీధి నుంచి మిస్టర్ వైట్ సారథ్యంలో 'కలకత్తా మ్యాగజైన్ అండ్ ఓరియంటల్ మ్యూజియం' (ఝుశ్రీఎఝ్ఝు మ్ఝీస్ఝుఓఱఅవఖఅసూతీఱవఝ్ఝుశ్రీ వీబంవబఎ) అనే విశిష్ట ఆంగ్ల మాసపత్రిక వెలుగుచూసింది. 1911 నాటి ప్రఖ్యాత 'ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా' నమోదుల ప్రకారం 1785––1789 మధ్య కలకత్తా నుంచి వెలువడిన 'ఏషియాటిక్ మిసెలనీ' (ఞాంఱఖ్ఱఎఎ వీఱంఎవశ్రీశ్రీఖఅఎ) భారతదేశపు తొలి క్రమబద్ధ పీరియాడికల్‌గా గుర్తింపు పొందింది. అంతేగాక, 1785 ఏప్రిల్ 6న గోర్డన్ మరియు జాన్ హే ఆధ్వర్యంలో ప్రారంభమైన 'ది ఓరియంటల్ మ్యాగజైన్ ఆర్ కలకత్తా అమ్యూజ్‌మెంట్' (ఫ్ఫవూతీఱవఝ్ఝుశ్రీ మ్ఝీస్ఝుఓఱఅవ శీతీ ఝుశ్రీఎఝ్ఝూఎబంవఎవఝ్) భారతదేశపు ఆదిమ మాసపత్రికలలో అగ్రగణ్యమైనదిగా నిలిచింది. తదనంతరం 1790లో 'కలకత్తా మంత్లీ రిజిస్టర్' (ఝుశ్రీఎఝ్ఝు వీశీఝ్ఝ్ఫశ్రీఎ =వస్త్రఱర్‌వతీ) వంటి ప్రచురణలు వెలువడి మాసపత్రికా రీతిని మరింత బలపరిచాయి. కాబట్టి 1791 నాటి ఈ పత్రికను ప్రప్రథమ మాసపత్రికగా కాకుండా, భారతదేశపు ప్రారంభ ఆంగ్ల మాసపత్రికా సంప్రదాయాన్ని సుసంపన్నం చేసి, వైజ్ఞానిక, సాహిత్య రంగాల సంగమంగా నిలిచిన ఒక ఉజ్జ్వల మైలురాయిగా వీక్షించడం చారిత్రక న్యాయం.

?18వ శతాబ్ది ఉత్తరార్థంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనా, వాణిజ్య కార్యకలాపాలకు కలకత్తా ప్రధాన కేంద్రంగా మారడంతో అక్కడ యూరోపియన్ తరహా ముద్రణా సంస్కృతి వేగంగా విస్తరించింది. 1780 జనవరి 29న జేమ్స్ ఆగస్టస్ హికీ ప్రారంభించిన 'బెంగాల్ గెజిట్'తో దేశంలో వార్తాపత్రికా యుగానికి నాంది పలకగా, అనతికాలంలోనే వార్తలతో పాటు సమగ్ర విజ్ఞానాన్ని అందించే నియతకాలికల ఆవశ్యకత పెరిగింది. ఆ అవసరాన్ని తీరుస్తూ ఆవిర్భవించిన 'కలకత్తా మ్యాగజైన్ అండ్ ఓరియంటల్ మ్యూజియం' తన నామకరణంలోనే విశాల లక్ష్యాలను ప్రతిబింబించింది. 'మ్యాగజైన్' అంటే కేవలం వార్తల కూర్పు మాత్రమే కాక, అక్షర నిక్షేపమైన ఒక జ్ఞానాగారమనే భావన ఉండగా; 'ఓరియంటల్ మ్యూజియం' అనే పదం ప్రాచ్య దేశాల సంస్కృతి, కళలు, పురాతన చరిత్ర, ఆచార వ్యవహారాల సమాహారానికి అద్దం పట్టింది. ఈ పత్రికలో సమకాలీన రాజకీయ పరిణామాలతో పాటు లలిత కళలు, తత్వశాస్త్రం, యాత్రా విశేషాలు, బ్రిటిష్ పత్రికల నుంచి సేకరించిన అత్యున్నత కవిత్వం పాఠకులను అలరించేవి. ఆనాటి కాలంలో సమాచార మార్పిడికి ఆధునిక తంతి, తపాలా, టెలిగ్రాఫ్ లేదా విద్యుత్ మాధ్యమాలు లేవు. సుదూర సముద్రాలపై నెలల తరబడి ప్రయాణించి రేవులకు చేరే నౌకలే విదేశీ వార్తలకు జీవనాధారాలుగా ఉండేవి. యూరప్ నుంచి నౌకలు కలకత్తా తీరానికి చేరగానే విదేశీ పత్రికల సంచికలను చేజిక్కించుకోవడానికి ప్రచురణకర్తలు పోటీపడేవారంటే నాటి వార్తాదాహం ఎంతటి తీవ్రమైనదో అర్థం చేసుకోవచ్చు.

?1791 నాటి ప్రపంచ రాజకీయ యవనికను పరిశీలిస్తే, యూరప్‌లో ఫ్రెంచ్ విప్లవ జ్వాలలు రాచరిక పునాదులను కదిలిస్తుండగా, భారతదేశంలో లార్డ్ కార్న్‌వాలిస్ ఆధ్వర్యంలో బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణ విస్తృతమవుతున్న క్లిష్ట సమయమది. మైసూర్ పాలకుడు టిప్పు సుల్తాన్‌తో జరిగిన పోరాటాలు, మరాఠా రాజ్య పరిణామాలు, ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనా సంస్కరణలు నాటి పత్రికల్లో ప్రముఖంగా ప్రచురితమయ్యేవి. 1792 నాటి పత్రికా ప్రతినిధుల సమాచారాన్ని బట్టి లండన్ రాజకీయాలు, పారిస్ విప్లవ చలనాలు, శ్రీరంగపట్నం యుద్ధ వ్యూహాలు అన్నీ ఒకే వేదికపై పక్కపక్కనే ముద్రితమై పాఠకలోకాన్ని ఆలోచింపజేశాయి. ఈ దశలో కలకత్తా ప్రచురణా రంగం గణాంకాల పరంగా విస్మయకరమైన వేగాన్ని ప్రదర్శించింది. 1790 నవంబరులో 'కలకత్తా సండే రికార్డర్', 'బెంగాల్ యూనివర్సల్ ఇంటెలిజెన్సర్', 1791 ఏప్రిల్‌లో 'కలకత్తా జనరల్ అడ్వర్టైజర్', అక్టోబరులో 'కలకత్తా మ్యాగజైన్ అండ్ ఓరియంటల్ మ్యూజియం' వెలుగుచూశాయి. ఆ వెనువెంటనే 1793లో 'ఓరియంటల్ స్టార్', 1794లో 'కలకత్తా మంత్లీ జర్నల్', 1795లో 'బెంగాల్ హర్కారు', 1796లో 'కలకత్తా టెలిగ్రాఫ్', 1798లో 'కలకత్తా కొరియర్' వంటి పత్రికలు వరుసకట్టి కలకత్తాను ముద్రణా కేంద్రంగా నిలబెట్టాయి.

?ఈ తొలితరం పత్రికలు ఆంగ్ల పాఠకులను, విదేశీ పాలకులను ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని నడిచినప్పటికీ, భారతదేశంలో ఒక పటిష్టమైన ప్రజా చైతన్య వేదికకు, పఠనా సంస్కృతికి ఇవే అభేద్యమైన పునాదిరాళ్లు వేశాయి. తర్వాతి కాలంలో భారతీయ భాషల్లో జాతీయ భావాలు, సామాజిక సంస్కరణలు, స్వాతంత్ర్య సమర శంఖారావం మోగించిన అనేక దేశీయ పత్రికలకు ఈ ముద్రణా సంప్రదాయమే సాంకేతిక, సంపాదకీయ దిశా నిర్దేశాన్ని అందించింది. కాలగర్భంలో ఎన్నో ప్రచురణలు కలిసిపోయినా, 1791 అక్టోబరు 3న అక్షర రూపం దాల్చిన 'కలకత్తా మ్యాగజైన్ అండ్ ఓరియంటల్ మ్యూజియం' భారత పత్రికా ప్రస్థానంలో చెరగని చారిత్రక సాక్ష్యంగా మిగిలింది. తొందరపాటు విశేషణాలతో తొలి పత్రికగా భ్రమపడటం కంటే, నాటి సమాచార విప్లవంలో అది వహించిన విశిష్ట కర్తవ్యాన్ని యథాతథంగా గౌరవించడమే చరిత్రకు సమర్పించే నిజమైన నివాళి. ఆనాటి నెమ్మదైన ముద్రణాయుగపు నిశ్శబ్ద ప్రయాణం నుండి నేటి క్షణక్షణ సమాచార డిజిటల్ యుగం వరకు సాగిన భారత జర్నలిజం మహా ప్రవాహంలో ఈ పత్రిక ఒక ప్రకాశవంతమైన దీపస్తంభంగా చిరస్థాయిగా నిలిచిపోతుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

నిజాంపై బాంబు విసిరిన తెలంగాణ విప్లవ వీరుడు
నారాయణరావు పవార్ జయంతి

ఆయన ఒక పోరాట యోధుడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు. ప్రాణాలను పణంగా పెట్టీ, ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ త్యాగ ధనుడు. రాచరికంలో బందీ అయిన తెలంగాణ ప్రజల స్వేచ్ఛాకాంక్షను ప్రపంచానికి చాటడానికి, నిజాం ప్రభువు హత్యకై ఆయనపై బాంబును విసిరిన సాహస వంతుడు. ఆయనే పోరాటాల పురిటిగడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ నారాయణ పవార్. బాంబు గురి తప్పినా, ఆయన బందీ అయినా, ఆయన త్యాగ నిరతి, స్ఫూర్తి దాయకం అయింది. పవార్ బాంబు వేసిన సంఘటనను పార్లమెంట్‌లో భగత్‌సింగ్ చేసిన సాహసంతో నాటి ప్రజలు పోల్చుకునే వారు. అయితే ఆ సాహస వీరునికి ప్రాధాన్యత దక్కలేదు. తానే స్వయంగా నిరాహార దీక్ష చేస్తే గానీ రాజకీయ ఖైదిగా గుర్తించలేదు. నాటి తరానికి పవార్ ఆదర్శవంతుడే అయినా, చరిత్ర ఆయన కు తగిన ప్రాధాన్యత ఇవ్వని కారణంగా, నాటి తరానికీ స్ఫూర్తి ప్రదాత అయిన పవార్ పేరు కూడా నేటి తరానికీ తెలియని దుస్థితి శోచనీయం. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, హైదరాబాద్ సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో మగ్గక తప్ప లేదు. సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసిగొల్పాడు. నిజాంకు అండగా ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపై బడి దోపిడి చేయడం, ఇండ్లు తగల బెట్టడం నానా అరాచకాలు సృష్టించగా, హైదరాబాదు సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. 1926 అక్టోబర్ 3న వరంగల్‌లో జన్మించిన నారాయణరావు పవార్. బాల్యం నుంచే స్వేచ్ఛ భావాలు కలిగి అణచివేత ఏ రూపంలో ఉన్నా సహించేవాడు కాదు. 8వ తంగతిలోనే ఆర్య సమాజ్‌లో చేరాడు. నిజాం నవాబ్ ఆకృత్యాలు చదివాడు. ప్రత్యక్షంగా చూసాడు. అప్పుడే నిజాం నవాబ్‌కు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించు కున్నాడు. కొంత మంది యువకు లతో కలిసి "ఆర్య యువ క్రాంతి దళ్" ఏర్పాటు చేశాడు. దీనికి కొండా లక్ష్మణ్ బాపూజీ సలహాదారుడుగా ఆర్థిక సహాయం చేశాడు. సమకాలీన రాజకీయాలపై నిరంతరం చర్చించేవారు. '' మారు వేశాల లతో వెళ్ళి హైదరాబాద్లో. జిన్నా "రెచ్చగొట్టే ఉపన్యాసం విన్నాడు.



తెలంగాణ సాయుధ పోరుకు సంఘీభావంగా ఏదైనా చేయాలనుకున్నారు. ప్రతి దినం సాయంత్రం నిజాం నవాబ్ దారుల్ షిఫాల ఉండే తన తల్లి సమాధిని దర్శించుకు నేందుకు వెళతాడని తెలుసుకుని మిత్రులతో కలిసి నైజాంను చంపాలని, ప్రాణత్యాగానికైనా సిద్దపడ్డారు. నారాయణ పవార్, పండిత విశ్వనాధ్ బొంబాయి వెళ్లి బాంబులు కొనాలని బయలు దేరారు. మార్గ మధ్యలో షోలాపూర్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ కనబడ్డాడు. విషయం చెప్పారు. ఆరు వందల రూపాయ లిచ్చి జాగ్రత్తలు చెప్పి వెళ్లాడు. బొంబాయి వెళ్లి రెండు బాంబులు, రెండు రివాల్వర్లను తీసుకున్నారు. బాంబులు ఫెయిల్ అయితే రివాల్వర్, అదీ ఫెయిల్ అయితే శత్రువుకు మాత్రం చిక్కకూడదు, పథకం ఎక్కడ పొక్క కూడదు. ఇది పథకం. హైదరాబాద్‌కు వచ్చిన పవార్ నిజాంను ఎందుకు చంపాలనుకున్నది వివరంగా ఒక ఉత్తరం రాసారు. పవార్, జగదీష్, గండయ్యలు దానిపై రక్తంతో సంతకం చేసి నారాయణ స్వామికి ఇచ్చారు. బాంబులు వేసిన తర్వాత విజయవాడకు వెళ్లి ఆ పత్రాన్ని పత్రికలకు, రేడియో సంబంధీకులకు, నారాయణ స్వామి ఇవ్వాలన్నది వారి పథకం. అనుకున్న విధంగా వారు సంసిద్ధ మైన క్రమంలో, 1947 డిసెంబర్ 4న సాయంత్రం సుమారు 4 గంటల సమయాన, కింగ్‌కోఠి రోడ్డు నుండి తల్లి సమాధి దగ్గరకు వెళ్లే సమయంలో నిజాం ఇంటి ముందే గండయ్య, జగదీష్‌తో కలిసి పవార్ మాటు వేశాడు. పవార్ అందరికంటే ముందు ఉన్నాడు. ఒకవేళ అతని చేతిలో తప్పింకుంటే రెండోవాడు, అక్కడా తప్పితే మూడో వ్యక్తి పూర్తి చేయాలని రెడీ అయ్యారు.

నిజాం కారు పవార్ దగ్గరకు రాంగనే కారుపై బాంబు విసిరాడు. అది గురి తప్పింది. కానీ ఆ బాంబు పేలుడుకు ఒక ఆడ మనిషి చనిపోయింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే నిజాంపై రివాల్వర్‌తో కాల్చాలనుకున్నాడు. ఈలోపే పోలీసులు పట్టుకున్నారు. బాంబు శబ్దం విన్న జగదీష్, గండయ్య పథకం విజయవంతమైందని అనుకొని వెళ్లిపోయారు. లేకుంటే నిజాంకు అదే ఆఖరి రోజు అయ్యేది. సైకిల్ ఆధారంగా గండయ్యను కూడా అరెస్టు చేశారు. ఐదు రోజులు నారాయణ పవార్‌ను పోలీసులు నానా చిత్ర హింసలు పెట్టారు. తన కేసును వాదించడానికి కోవడానికి వకీల్‌ను నియమించు కోక, స్వయంగా తానే తన వాదనలను వినిపించు కున్నాడు. ఎందుకు చంపాలను కు న్నాడో విచారణలో వివరించాడు. చివరికి కోర్టు పవార్‌కు ఉరిశిక్ష విధించింది. 1948 సెప్టెంబర్ 18న అది అమలు కావాల్సి ఉండగా, ఒక్క రోజు ముందు సెప్టెంబరు 17 న నిజాము నవాబు వల్లబాయి పటేల్ ముందు లొంగిపోగా, హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర భారత్ లో విలీనం అయిపోయింది. సంస్థానం విముక్తి తర్వాత మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి, ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాడు. కాని వివిధ సంస్థల ఆందోళనతో 1949 ఆగస్టు 10న జనరల్ చౌదరి వీరిని విడుదల చేశాడు. అతనితోపాటు గండయ్య కూడా విడుదలయ్యాడు.

ఎట్టకేలకు పవార్ 2009 ఆగస్టు 9న నాటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ద్వారా పవార్ సన్మానించ బడి నాడు. నారాయణరావు పవార్ 85 యేళ్ళ వయసులో హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో, 2010, డిసెంబర్ 8 న కన్నుమూసాడు. తెలంగాణ గర్వించ దగిన పవార్ లాంటి దీరులను, త్యాగ ధనులను భావితరాలకు తెలిసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నాటి చరిత్ర ను మరవకుండా ఉండేందుకు వైయక్తిక, చారిత్రక సంఘటనలను, సందర్భాలను పాఠ్యాంశాలుగా చేయాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

ఘనంగా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి



మానకొండూరు,అక్టోబర్ 02(సింగిడి): మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. 'సేవా సంకల్ప్' భాగంగా మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి, పరిసరాలను శుభ్రం చేశారు.అనంతరం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహం వంటి చారిత్రాత్మక ఉద్యమాలను నడిపి, శాంతియుత మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ అందించిన సేవలు, కృషి ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మియాపురం లక్ష్మణాచారి, రావుల శంకరాచారి, మండల నాయకులు కత్తి ప్రభాకర్ గౌడ్, పోచంపల్లి శ్రీనివాస్, మీసా రమణయ్య, మర్రి ఆంజనేయులు, గాదిచర్ల భూమయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు అడప రవి, నాయకులు నందగిరి బలరాం, మడ్డి రాకేష్ గౌడ్, మాదాస్ కుమారస్వామి, దాడి అనిల్, ఆరెపల్లి సునంద్, మాదాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు తీసిన కరెంటు తీగలు

విద్యుత్ ఘాతంతో ప్రాణాలు కోల్పోయిన రైతు దంపతులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన



సిరిసిల్ల, అక్టోబర్ 2,(సింగిడి): చేను రక్షణ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు రైతు దంపతుల ప్రాణాలు బలిగొన్నాయి. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లిన గంట దేవయ్య (58), గంట లక్ష్మి (52) దంపతులు కోతుల నుంచి పంటను రక్షించేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెపై అడుగు వేయడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. కాగా, ఈ విషయం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. విద్యుత్ ఘాతానికి బలైన రైతు దంపతుల ఘటన జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపింది.

గాంధీచూపిన బాటలోనే.. శాంతియుత సమాజ నిర్మాణం!

సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

మహాత్ముడి ఆశయాలు నేటి తరానికి నిత్య స్ఫూర్తిదాయకం

గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కొలిపాక శ్రీనివాస్



పెద్దపల్లి, అక్టోబర్ 02 (నినాదం): సత్యం, అహింస, శాంతి అనే ఆయుధాలతో ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని చూపిన మహాత్మా గాంధీ ఆశయాలు నేటి సమాజానికి మరింత అవసరమని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కన్వీనర్, బీసీ నాయకులు కొలిపాక శ్రీనివాస్ అన్నారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలో కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

ఆచరణలోకి రావాలి.. గాంధీ సిద్ధాంతాలు

ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ అనుసరించిన సత్యం, అహింసా మార్గాలు భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. గాంధీజీని కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో విభేదాలకు తావులేకుండా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడమే గాంధీజీకి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కొలిపాక శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్, కౌన్సిలర్ కొలిపాక సంపత్, కుక్క అశోక్, కుక్క కనకరాజు, ఎండి షఫీ, నూనె వెంకటేష్, కుక్క అభినవ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



మానకొండూరు, అక్టోబర్ 02(సింగిడి) : మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి గాంధీజీ అందించిన శాంతి, అహింసా మార్గాలు ఎప్పటికీ ఆదర్శనీయమని వారు కొనియాడారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి,మారెళ్ల నాగిరెడ్డి,గుడాల మహేందర్, సీత నాగరాజు శ్రీనివాస్,మొగిలి,కసుక రాజేశం, కుమార్, కొండ్రా సురేష్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఘనంగా గాంధీ జయంతి



కరీంనగర్, అక్టోబర్ 2(సింగిడి): మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సత్యం, అహింస, శాంతి, సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో శాంతి, సోదరభావం, సమానత్వం పెంపొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ మాట్లాడుతూ, గాంధీజీ జీవితం, త్యాగాలు దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజలకు సేవ చేయడమే నిజమైన నివాళి అన్నారు. రైతుల సంక్షేమం, మార్కెట్ కమిటీ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

కుటుంబ వారసత్వ రాజకీయాలకు గాంధీజీ వ్యతిరేకి

- గాంధీ అసలు సిసలైన వారసుడు .. నరేంద్ర మోదీ
- ఇటలీ నేషనల్ కాంగ్రెస్ డూప్లికేట్ గాంధీ కుటుంబానిదే
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బొందపెడతాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్





జమ్మికుంట, అక్టోబర్ 2 (సింగిడి) : కుటుంబ వారసత్వ, అవినీతిమయ రాజకీయాలకు గాంధీజీ పూర్తి వ్యతిరేకమని, ప్రస్తుతమున్న డూప్లికేట్ గాంధీ కుటుంబం మాత్రం అందుకు భిన్నంగా వారసత్వ, అవినీతిమయ రాజకీయాలు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. గాంధీ హిందుధర్మాన్ని ఆచరించారని, ప్రస్తుతమున్న ఇటలీ నేషనల్ కాంగ్రెస్ మాత్రం హిందువులను చీల్చేందుకు కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట లో స్థానిక బీజేపీ నేతలతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు ఎవరి రాజకీయ ప్రయోజనాల కోసం వారు గాంధీ పేరును వాడుకుంటూ ఆయన గొప్పతనాన్ని ఎట్లా దిగజారుస్తున్నారో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తన జీవితం మొత్తం ప్రజల కోసమే ధారపోసిన మహనీయుడు గాంధీజీ. గాంధీ పేరు చెప్పుకుని వేల కోట్లు సంపాదించి స్టార్ హోటల్ సౌకర్యాలను అనుభవిస్తున్న మీరు గాంధీ వారసులేనా అని ప్రశ్నించారు. గాంధీ జీ ఏనాడూ కుటుంబ వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించలేదు. అందుకే గాంధీజీ వారసులెవరూ ఈనాడు అధికారంలో లేరు అని వెల్లడించారు. గాంధీ పేరును తగిలించుకున్న ఈ డూప్లికేట్ గాంధీ కుటుంబం మాత్రం గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా అధికారాన్ని చెలాయిస్తూ కుటుంబ వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తుంద న్నారు. గాంధీజీ చెప్పిన మాటను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న మోదీయే గాంధీజీ నిజమైన వారసుడని పేర్కొన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి కూడా హిందువులను చీల్చేందుకు కుట్ర చేస్తున్నరు. 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజల ద్రుష్టిని మళ్లించడానికి రోజుకో కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏనాడూ ప్రజలను పట్టించుకున్న దాఖలాల్లేవు. ఎన్నికల సమయంలో తప్ప ఏనాడూ బయటకు రాని నాయకుడు కేసీఆర్ అని ఉద్ఘాటించారు. గాంధీ, అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి, వర్ధంతి రోజు కూడా బయటకు రాకుండా ఫాంహౌజ్ కే పరిమితమైన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమే ఉంటారని ఎద్దేవా చేశారు. తెలంగాణాలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలకు ముమ్మాటికీ కారణం కాంగ్రెస్సే. అట్లాంటి కాంగ్రెస్ ను కచ్చితంగా బొంద పెట్టాల్సిందే అన్నారు. ఖైరతాబాద్ లో 32 వేల ముస్లిం ఓట్లు ఉన్నాయి కాబట్టి అక్కడ కాంగ్రెస్సే గెలిచి తీరుతుందని ఆ పార్టీ నేతలు వాదిస్తున్నారు. అక్కడ 32 వేల మంది ముస్లింలుంటే... 2 లక్షలకుపైగా హిందువుల ఓట్లున్నాయనే విషయాన్ని మర్చి పోతున్నారని గుర్తు చేశారు. హిందువులందరినీ ఏకం చేసి ఖైరతాబాద్ లో బిజెపి జెండా ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్ తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్' లెక్క ప్రజలే తేలుస్తారు

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

బీఆర్ఎస్ నాయకుల తీరుపై మండిపాటు



సిరిసిల్ల, అక్టోబర్ 2,(సింగిడి): రాబోయే ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్ లెక్క తేలుస్తారని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్లకు రావడంతో బీఆర్ఎస్ నాయకుల్లో వణుకు మొదలైందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని, బిఆర్ఎస్ లెక్కలు ప్రజలే తేలుస్తారని అన్నారు. మీడియా సమావేశంలో అసత్యాలు మాట్లాడారంటూ బీఆర్ఎస్ నాయకుల తీరుపై మండిపడ్డారు.ఇతర జిల్లాల నుంచి ప్రజలు వచ్చారంటూ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరయ్యారని స్పష్టం చేశారు. ప్రజల చేతుల్లో ఉండాల్సిన భూములు బీఆర్ఎస్ నాయకుల చేతుల్లోకి వెళ్లాయని ఆరోపించారు.బీఆర్ఎస్ నాయకుల మాటలు అసత్యమని, అప్పట్లో జీవన్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడే బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. రాజన్న ఆలయ చెరువు విషయంలోనూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఉన్న చెరువును పూడ్చారే తప్ప కొత్తగా తవ్వలేదని పేర్కొన్నారు. బద్దిపోచమ్మ ఆలయ షెడ్ల నిర్మాణానికి రూ.30 కోట్లతో పనులు చేశామని చెబుతున్నారని, హుడా నుంచి వచ్చిన రూ.20 కోట్ల నిధులు వెనక్కి వెళ్లిపోతే ముఖ్యమంత్రితో మాట్లాడి తిరిగి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులకు అప్పటి మంత్రి హరీశ్‌రావు భూసేకరణ చేయకుండానే శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి పనులను ఆయన ప్రస్తావించారు. బీఆర్ఎస్ వ్యవహారశైలిపై తీవ్రంగా మండిపడ్డారు. రానున్న రోజుల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణగౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూరదేవరాజు, గడ్డం నరసయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టకాలంలో నేనున్నానంటూ కొలిపాక భరోసా..!!

రోడ్డు ప్రమాద బాధితురాలి కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక చేయూత

కష్టాల్లో ఉన్న కుటుంబానికి భరోసా.. వెంటనే స్పందించిన కొలిపాక శ్రీనివాస్



పెద్దపల్లి, అక్టోబర్ 02 (సింగిడి): ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు కొలిపాక శ్రీనివాస్. కష్టాల్లో ఉన్న వారి పరిస్థితిని తెలుసుకుని తన వంతు సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన గంగారం గ్రామానికి చెందిన బోయిని సంధ్య కుటుంబానికి రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన బోయిని సంధ్య (23), భర్త రాజ్‌కుమార్.. నాలుగు రోజుల క్రితం కాల్వ శ్రీరాంపూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం గ్రామ పెద్దల ద్వారా కొలిపాక శ్రీనివాస్ దృష్టికి వెళ్లింది. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన కొలిపాక శ్రీనివాస్.. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, చికిత్స ఖర్చులకు అండగా నిలిచేందుకు రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచినందుకు సంధ్య కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కష్టాల్లో ఉన్న వారికి తన వంతు సహాయం అందించడం ద్వారా కొలిపాక శ్రీనివాస్ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి మరింత సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ మత్స్యశాఖ అధ్యక్షుడు మేడి శంకర్, నూనె అశోక్, ఈర్ల వెంకటేష్, ఈర్ల మల్లయ్య, చిలవేరి శివకుమార్, దామ రాజేశం, ఈర్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి చిత్రపటం బహుకరించిన అబేదా బాను

సంతోషం వ్యక్తం చేసిన బండి సంజయ్

భాను ను అభినందించిన" బండి"



జమ్మికుంట, అక్టోబర్ 2 (సింగిడి) : గాంధీ జయంతిని పురస్కరించుకుని జమ్మికుంట పర్యటనకు వచ్చిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఎంబ్రాయిడరీ వర్క్ తో తయారు చేసిన తన చిత్రపటాన్ని బహుకరించిన పట్టణానికి చెందిన భాను టైలర్స్ అండ్ ఎంబ్రాయిడరీ షాప్ యజమాని అబేదా బాను. ఎంబ్రాయిడరీ వర్క్ తో తయారు చేసిన తన చిత్రపటాన్ని చూసిన కేంద్రమంత్రి సంతోషం వ్యక్తం చేసి భాను ను అభినందించిన బండి సంజయ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కలలకు పుట్టినిల్లు అని మారుతున్న ట్రెండుకు అనుగుణంగా తెలంగాణ ఆడపడుచులు అన్ని రంగాల్లో ముందుంటున్నారని తనలో ఉన్న ప్రతిభను వెలికి తీసి అద్భుతమైన చిత్రపటం తయారుచేసిన భాను భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుతూ ఆమెను అభినందించారు. అనంతరం ప్రముఖ న్యాయవాది శిరీష దూడపాక శ్రీనివాస్ మాట్లాడుతూ వర్క్‌తో తాను పదిమందికి ఉపాధి కల్పిస్తుందని నేటి పోటీ ప్రపంచంలో తన కాళ్ళ మీద తాను నిలబడుతూ నలుగురికి ఉపాధి కల్పిస్తున్న భాను సేవలు అభినందనీయమని తెలిపారు. అనంతరం అబేదా భాను మాట్లాడుతూ, కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటం తయారుచేసి ఇవ్వడం సంతోషంగా ఉందని తాను చేసిన చిత్రపటాన్ని చూసి మంత్రి సంతోషంతో అభినందించడం జీవితంలో మరిచిపోలేని ఒక అనుభూతి అని ఆమె పేర్కొన్నారు. నన్ను ఆదరిస్తున్న కస్టమర్లకు సహకరిస్తున్న సిబ్బందికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ మాజీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుకైన జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం

- కలం సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి
- ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ భవనాల ఏర్పాటుపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే
- అంతర్గాం ప్రెస్‌క్లబ్‌ను సందర్శించిన మక్కన్ సింగ్ రాజ్‌ఠాగూర్



అంతర్గాం, అక్టోబర్ 02 (సింగిడి): జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. ప్రజల సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. అంతర్గాం మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) అనుబంధ ప్రెస్ క్లబ్‌ను శుక్రవారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంజాల రాధాస్వామిగౌడ్ నేతృత్వంలో జర్నలిస్టులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు.అంతర్గాం, రామగుండం ప్రాంతాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని జర్నలిస్టులు ఎమ్మెల్యేను కోరారు. అలాగే అంతర్గాం మండల కేంద్రం, రామగుండం పట్టణంలో ప్రెస్ క్లబ్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ స్థాయిలో తన వంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

'ప్రజా సమస్యలకు మీడియా వారధి'

ఈ సందర్భంగా మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ప్రత్యేకమన్నారు.ప్రజల పక్షాన నిలబడి పనిచేసే జర్నలిస్టులను కలం సైనికులుగా అభివర్ణించిన ఎమ్మెల్యే.. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా బాధ్యత ఎంతో కీలకమని పేర్కొన్నారు.



ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హత మేరకు ఇతర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రామగుండం నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జర్నలిస్టులను కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇసంపల్లి అంజుల్, నెలకంటి రాము, మాజీ ఎంపీపీ ఊరిమెట్ల రాజలింగం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం కిరణ్ కుమార్ గౌడ్, టిటిఎస్ అంతర్గాం సర్పంచి అంబోతు రవికుమార్ నాయక్, మాజీ సర్పంచి చింతల ప్రసన్న, యువజన కాంగ్రెస్ నాయకుడు ఆలకుంట రాజేశం, పాత్రికేయులు కాంపెల్లి మల్లిఖార్జున స్వామి, దాసరి విష్ణు కుమార్, తగురం కరుణాకర్, పూసాల రవి కుమార్, గౌడ సతీష్ కుమార్, తూండ్ల శ్రీనివాస్ పటేల్, నగునూరి రాజయ్య గౌడ్, పల్లికొండ మధుకర్, ఆరెపల్లి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు ఆపడం లేదంటూ

గ్రామస్థుల రాస్తారోకో..



జమ్మికుంట, అక్టోబర్ 2 (సింగిడి): కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో ఆర్టీసీ బస్సులు నిలపడం లేదని ఆరోపిస్తూ గ్రామ ప్రజలు ఆందోళనకు దిగారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట హుజురాబాద్ – జమ్మికుంట ప్రధాన రహదారిపై గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ పాలకవర్గం బైఠాయించి నిరసన తెలిపారు. హుజురాబాద్ -- జమ్మికుంట ప్రధాన రహదారిపై నిత్యం వందలాది ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో బస్సులు నిలపడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామ ప్రజలు ప్రయాణాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రత్యేకంగా నిత్యం ఉద్యోగాలు, కూలి పనులకు వెళ్లే కార్మికులు, విద్యార్థులు, మహిళలు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామంలో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని పలుమార్లు హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆరోపించారు. దీంతో సమస్య పరిష్కారం కోసం గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా "వీ వాంట్ జస్టిస్" అంటూ నినాదాలు చేస్తూ ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామంలో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామస్థులు వందలాది మంది పాల్గొన్నారు. గ్రామ ప్రజల రవాణా సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని, ప్రధాన రహదారిపై గ్రామానికి బస్సు స్టాప్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

మెట్రో ఆర్టీసీ కామన్ పాస్ ఆవిష్కరణలో పట్నం మహేందర్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (సింగిడి): మెట్రో,ఆర్టీసీ కామన్ పాస్ ఆవిష్కరణ కార్యక్రమంలో శుక్రవారం శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్ ల తో కలిసి ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గాంధీ స్ఫూర్తితో.. స్వచ్ఛత బాటలో ఎన్‌టీపీసీ

- ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.. ముగిసిన స్వచ్ఛత పక్షోత్సవం--2026
- మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ
- ఉత్తమ ప్రతిభకు ప్రోత్సాహక బహుమతులు



రామగుండం, అక్టోబర్ 02 (సింగిడి): స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతను ప్రోత్సహించే దిశగా ఎన్‌టీపీసీ రామగుండం మరో అడుగు ముందుకు వేసింది. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛత పక్షోత్సవం--2026 ముగింపు కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, టౌన్‌షిప్ నివాసితుల భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు. మెయిన్ స్టేడియంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చూపిన అహింస, పరిశుభ్రత, సామాజిక బాధ్యత విలువలను స్మరించుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

మొక్కే భవిష్యత్తుకు పెట్టుబడి

గాంధీ జయంతి కార్యక్రమం అనంతరం స్కేటింగ్ రింక్ సమీపంలో భారీగా మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌టీపీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, టౌన్‌షిప్ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు సమిష్టి కృషి అవసరమని కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. కాకతీయ ఆడిటోరియంలో నిర్వహించిన స్వచ్ఛత పక్షోత్సవం--2026 ముగింపు వేడుకలకు సీఎంఎస్‌జీ ముకుల్ రాయ్ ముఖ్య అతిథిగా, రామగుండం జీఎం (ఓఅండ్‌ఎం) మనీష్ అగర్వాల్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. పక్షోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పరిశుభ్రత, పర్యావరణ అవగాహన కార్యక్రమాలను సమీక్షించారు.

ఉద్యోగులకు బహుమతులు.. ఉత్సాహానికి ప్రోత్సాహం

స్వచ్ఛత పక్షోత్సవంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న ఉద్యోగులను గుర్తించి బహుమతులు అందజేశారు. పరిశుభ్రత కార్యక్రమాల్లో ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని అభినందించారు. స్వచ్ఛత పక్షోత్సవం ముగిసినా పరిశుభ్రతపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఎన్‌టీపీసీ రామగుండం పిలుపునిచ్చింది. స్వచ్ఛమైన, పచ్చని సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశంతో కార్యక్రమాలు ముగిశాయి.



జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

ఆరు డిమాండ్లతో జిల్లా పాలనాధికారికి టీయూడబ్ల్యూజే వినతిపత్రం

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్





కరీంనగర్, అక్టోబర్ 2(సింగిడి): జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా పాలనాధికారి చిత్ర మిశ్రాను కలిసి ఆరు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, మీడియా సిబ్బంది రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధ హక్కులను పునరుద్ధరించాలని, వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, గృహాలు మంజూరు చేయడంతో పాటు ఆరోగ్య కార్డులు అందించి నగదురహిత వైద్య సేవలు కల్పించాలని, నిలిపివేసిన రైల్వే రాయితీలను పునరుద్ధరించాలని కోరారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షిస్తూ మీడియా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, అనుబంధ కమిటీల ప్రతినిధులు, ముద్రిత, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు నగదురహిత వైద్య సేవలు కల్పించాలి

ఆరోగ్య భద్రత కోసం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కరీంనగర్‌లో పోస్టుకార్డు ఉద్యమం



కరీంనగర్, అక్టోబర్2(సింగిడి): జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నగదురహిత ఆరోగ్య కార్డులు మంజూరు చేయడంతో పాటు, జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో పోస్టుకార్డు ఉద్యమం ప్రారంభమైంది. గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు నివాళులర్పించారు. అనంతరం తమ డిమాండ్లను పోస్టుకార్డులపై రాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణ మాట్లాడుతూ, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య కార్డులు అందించాలని కోరారు. పాత ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 2 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న దశలవారీ ఉద్యమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్, సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ, వెంకటేష్, నేరెళ్ల శ్రీనివాస్, వడ్లకొండ భాస్కర్, అనిల్, పడాల రవి, సుభాష్, సంపత్, రమేష్, రంజిత్ తదితరులతో పాటు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



మానకొండూరు, అక్టోబర్2(సింగిడి): మండల పరిధిలోని పచ్చునూరు గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పార్వంది కేశవ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి, సహనం వంటి అమూల్యమైన విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు. కోట్లాదిమంది భారతీయులలో స్వాతంత్ర స్ఫూర్తిని రగిలించి, దేశ విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహాత్ముడి అడుగుజాడలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ సాధారణ జీవితం, ఉన్నత ఆలోచనలు ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలిచాయని ఆయన తెలిపారు. హింసకు బదులు అహింసతోనే పోరాడి విజయం సాధించవచ్చనే ఆయన సిద్ధాంతానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని, ఆయన చూపిన బాట మన దేశానికే కాకుండా యావత్ ప్రపంచ మానవాళికి ఆదర్శమని కొనియాడారు. ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ సెక్రెటరీ జయరాజు,ఉప సర్పంచ్ మూడగాని అనిల్ గౌడ్,కారోబార్ కూరాకుల శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు నెలవేణి సుశీల, కోమల్ల నరేష్, కంది పవిత్ర, కూరాకుల లక్ష్మి, పిట్టల మల్లేశం, పూసాల సతీష్, కల్వల రవి, ఎలుకపెల్లి చిరంజీవి, ఆశా వర్కర్లు పాల్గొని విజయవంతం చేశారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విజయవంతంగా గ్రామసభ



మానకొండూర్, అక్టోబర్2(సింగిడి): రంగపేట గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం నాడు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కొత్త రాంరెడ్డి ఆధ్వర్యంలో 'గ్రామ సభ' నిర్వహించారు. ఈ సభలో గ్రామ అభివృద్ధి పనులు, స్థానిక సమస్యల పరిష్కారం రాబోయే ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బొంతల తిరుపతి, ఉప సర్పంచ్ వేల్పుల కొమురయ్య యాదవ్, వార్డు సభ్యులు కొత్త శ్రీకాంత్ రెడ్డి,మర్రి సంపత్ రెడ్డి,మర్రి రమ్య,గుడాల మహేందర్ గౌడ్,రుద్రారం అశోక్, రుద్రారం లచ్చయ్య, షేక్ కరీంభీ, అంగన్‌వాడీ టీచర్ కొత్త మంజుల,యువకులు,పంచాయతీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు.

దేవరాజన్‌కు ఏఐఎఫ్‌బీ నేతల అభినందనలు

కేరళ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియామకంపై హర్షం



కరీంనగర్, అక్టోబర్2(సింగిడి): కేరళ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా జి. దేవరాజన్ నియమితులైన సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. తేజ్ దీప్ రెడ్డి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కేరళ అభివృద్ధికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయన నియామకం పార్టీ శ్రేణులకు ఉత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని తెలిపారు. యువత, కార్మికులు, రైతులు, మహిళలను పార్టీతో అనుసంధానం చేస్తూ ప్రజా సమస్యలు, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణను విస్తరిస్తామని నేతలు పేర్కొన్నారు.

గాంధీజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించిన, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్



కరీంనగర్, అక్టోబర్2(సింగిడి): సత్యాగ్రహాన్ని ఆయుధంగా చేసుకుని అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అందించిన మహాత్మా గాంధీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించిన ఆయన, గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవడంతో పాటు గాంధీజీ చూపిన అహింస, సత్యం మార్గాలను ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ యూసుఫ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఐలందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్గాంలో నేరగాళ్లకు నో ఛాన్స్!

ఎస్‌హెచ్‌ఓగా టీ.ఉదయ్ కిరణ్ బాధ్యతలు

శాంతిభద్రతలపై ప్రత్యేక నజర్.. ప్రజలకు చేరువగా పోలీసింగ్



గోదావరిఖని, అక్టోబర్ 02 (సింగిడి): అంతర్గాం పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా టీ.ఉదయ్ కిరణ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్‌హెచ్‌ఓకు స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ టీ.ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖపై మరింత విశ్వాసం కలిగేలా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తామని పేర్కొన్నారు. అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తామని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళలు, బాలికల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని టీ.ఉదయ్ కిరణ్ అన్నారు. మహిళలపై వేధింపులు, దాడులు లేదా ఇతర నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధితులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. యువతను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎస్‌హెచ్‌ఓ పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగానికి సహకరించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత తమ భవిష్యత్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసులు, ప్రజల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేస్తామని టీ.ఉదయ్ కిరణ్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని, నేరాల నియంత్రణలో ప్రజల సహకారం కీలకమని అన్నారు. "ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తాం. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ.. సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేస్తాం" అని ఎస్‌హెచ్‌ఓ టీ.ఉదయ్ కిరణ్ స్పష్టం చేశారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విజయవంతంగా గ్రామసభ

మానకొండూర్, అక్టోబర్2(సింగిడి): రంగపేట గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం నాడు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కొత్త రాంరెడ్డి ఆధ్వర్యంలో 'గ్రామ సభ' నిర్వహించారు. ఈ సభలో గ్రామ అభివృద్ధి పనులు, స్థానిక సమస్యల పరిష్కారం రాబోయే ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బొంతల తిరుపతి, ఉప సర్పంచ్ వేల్పుల కొమురయ్య యాదవ్, వార్డు సభ్యులు కొత్త శ్రీకాంత్ రెడ్డి,మర్రి సంపత్ రెడ్డి,మర్రి రమ్య,గుడాల మహేందర్ గౌడ్,రుద్రారం అశోక్, రుద్రారం లచ్చయ్య, షేక్ కరీంభీ, అంగన్‌వాడీ టీచర్ కొత్త మంజుల,యువకులు,పంచాయతీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు.

గాంధీజీ ఆశయాలను ఆచరించాలి

అహింస, సత్యం, శాంతి, స్వచ్ఛత మార్గాల్లో పయనించాలని సీపీ గౌష్ ఆలం పిలుపు



కరీంనగర్, అక్టోబర్ 2(సింగిడి): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ గౌష్ ఆలం గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింస, సత్యం, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందించేందుకు ప్రజలు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ జానిమియా, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

జైలు జీవితం మార్పునకు వేదిక కావాలి

- నైపుణ్యాలు పెంచుకొని, విద్యను అభ్యసించి సత్ప్రవర్తనతో సమాజంలోకి రావాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, అక్టోబర్2(సింగిడి): జైలు జీవితం మార్పునకు వేదిక కావా లని, గతాన్ని తలచుకోకుండా జైలులో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు విద్యను అభ్యసించి బాధ్యతాయుత పౌరులుగా సమాజంలోకి రావాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఖైదీలకు సూచించారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా జడ్జి శివకుమార్, కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖైదీల కుటుంబ సభ్యులకు అవసరమైన వైద్య సహాయం, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా ఖైదీలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఖైదీల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, వైద్యం, వసతి, కౌన్సెలింగ్ కోసం జైలు సంక్షేమ సంఘం చేపడుతున్న చర్యలను అభినందించారు. జిల్లా జడ్జి శివకుమార్ మాట్లాడుతూ, జైలు శిక్షించే ప్రదేశం మాత్రమే కాకుండా ఖైదీలను సంస్కరించే వేదిక కావాలన్నారు. గాంధీజీ జైలు జీవితంలోనూ క్రమశిక్షణ పాటిస్తూ పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకున్నారని గుర్తుచేశారు. ఖైదీలకు యోగా, క్రీడలు, వైద్య సేవలు అందించడం అభినందనీ యమన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, జైలులో అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకొని బాధ్యతాయుత వ్యక్తులుగా బయటకు రావాలని సూచించారు. కోపంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో ఇబ్బందులకు దారితీస్తాయని, భావోద్వేగాలను నియంత్రించుకొని ముందుకు సాగాలని అన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఖైదీలు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యను కొనసాగించాలని సూచించారు. జైలు సెక్రటరీ యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ గతాన్ని మార్చలేమని, భవిష్యత్తును మాత్రం మంచి నిర్ణయాలతో తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో కళాకారుల పాటలు, చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పాటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఖైదీలకు బహుమతులు అందజేశారు. అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జైలు శాఖ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రాతిపదికన

రిజర్వేషన్లకు ఓసీ జేఏసీ మద్దతు

కేంద్రం ప్రత్యేక రాజ్యాంగ కమిషన్ ఏర్పాటు చేసి అన్ని వర్గాల ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేయాలి

ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు



కరీంనగర్, అక్టోబర్2(సింగిడి): సామాజిక కార్యకర్త ప్రవీణ్ ఆరోరా ఆధ్వర్యంలో ఢిల్లీ నుంచి ప్రారంభమైన ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్ల దేశవ్యాప్త బస్సు యాత్రకు ఓసీ జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించిన అనంతరం ప్రారంభమైన బస్సు యాత్రలో ఓసీ జేఏసీ తెలుగు రాష్ట్రాల ప్రతినిధులతో కలిసి జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో పాత్రికేయులతో రామారావు మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే ఓసీ జేఏసీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రస్తుత రిజర్వేషన్ విధానంలో క్రిమీలేయర్ నిబంధన లేకపోవడం వల్ల అట్టడుగు వర్గాల్లోని పేదలకు అన్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అన్ని సామాజిక వర్గాల ఆర్థిక స్థితిగతులను సమగ్రంగా అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాజ్యాంగ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని రామారావు విజ్ఞప్తి చేశారు.

అతివ Athiva

సింగిడి

గంజి నీటితో గ్లోయింగ్ స్కిన్, సిల్కీ హెయిర్.. మీరు మిస్ అవుతున్న బ్యూటీ ట్రిక్!



బియ్యం నానబెట్టిన నీటితో ఎన్ని ప్రయోజనా లున్నాయనే విషయం చాలా మందికి తెలియదు. అందమైన ముఖం, పొడవైన, ఒత్తైన జుట్టు కావాలని కోరుకునే వారికి ఇదొక అద్భుత ఔషధంగా పనిచేస్తుంది. ఇది చర్మం, జుట్టు సంరక్షణకు చాలా ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. దాని ప్రయోజనా లను ఇలా తెలుసుకోవచ్చు. బియ్యం నానబెట్టిన నీటిలో విటమిన్లు, ఖనిజాలు, అమైనో ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయని చెబుతారు. దీనిని ముఖ శుభ్రత కోసం ఉపయోగిస్తే చర్మం మృదువుగా మారుతుందని భావిస్తున్నారు. చర్మ సమస్యలను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది సహజమైన, తక్కువ ఖర్చుతో లభించే స్కిన్‌కేర్ ఎంపికగా ఉపయోగపడుతుంది.

ఫేస్ టోనర్‌గా ఉపయోగం:

రైస్ వాటర్‌ను టోనర్‌లా కూడా వాడవచ్చు. కాటన్‌తో ముఖంపై సున్నితంగా రాసి కొన్ని నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగితే చర్మం తేమగా మారుతుంది. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే పొడిబారడం తగ్గుతుందని చెబుతారు. దీని వల్ల చర్మం మెరుపుగా కనిపించడంలో సహాయపడుతుందని అంటారు.

సన్‌బర్న్ తగ్గించడంలో సహాయం:

ఎండ వల్ల చర్మం కందిపోతే రైస్ వాటర్ ఉపశమనం ఇవ్వగలదని సూచిస్తారు. కాటన్ సహాయంతో ప్రభావిత ప్రాంతంలో మృదువుగా అప్లై చేస్తే మంట తగ్గుతుందని భావిస్తారు.

జుట్టుకు పోషణ:

పోషకాహార లోపం, కాలుష్యం, ఎండ వంటి కారణాలతో జుట్టు బలహీనంగా మారుతుంది. ఇలాంటి సందర్భాల్లో రైస్ వాటర్ లేదా గంజిని తలకు అప్లై చేస్తే ఉపయోగం ఉంటుందని చెబుతారు. ఇందులో ఉండే ఇనోసిటాల్ అనే పదార్థం జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సహాయపడవచ్చని పేర్కొంటారు. అమైనో ఆమ్లాలు జుట్టు కుదుళ్లను బలపరచడంలో సహాయపడతాయి.

జుట్టు మృదువుగా, మెరిసేలా:

రైస్ వాటర్‌తో జుట్టు మరింత సాఫ్ట్‌గా మారి మెరుపు వస్తుందని అంటారు. దీనికి కొద్దిగా మజ్జిగ కలిపి తలకు పెట్టి 30 నిమిషాల తర్వాత తేలికపాటి షాంపూతో కడిగితే జుట్టు మరింత మృదువుగా మారుతుందని సూచిస్తారు.

చిక్కులు తగ్గించడం:

తరచూ రైస్ వాటర్ ఉపయోగించడం వల్ల జుట్టు మృదువుగా మారి చిక్కులు



తగ్గుతాయని చెబుతారు. దీంతో జుట్టును సులభంగా నిర్వహించుకోవచ్చు. వివిధ హెయిర్ ట్రీట్మెంట్ చేయడం కూడా సులభమవుతుంది.

అక్టోబర్ 3... తెలంగాణ ఏర్పాటును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన దినం

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కొన్ని ఘట్టాలలో అక్టోబర్ 3వ తేదీకి తగు ప్రాధాన్యత ఉంది. ఆ దినం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మంత్రి మండలి ఆమోదం తెలిపిన దినం. ఈ ముఖ్య ఘట్టం పూర్వా పరాలను ఒక్కసారి మననం చేసుకునే ప్రయత్నం...

1947, ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, తెలంగాణ ప్రాంతం నిజాం పరిపాలనలోని హైదరాబాదు సంస్థానంలో భాగంగా ఉండేది. తరువాత పోలీసు చర్య ద్వారా 1948, సెప్టెంబరు 17 న ఇది భారత దేశంలో కలప బడింది. 1948 నుంచి హైదరాబాదు రాష్ట్రంగా కొనసాగింది.



1956లో భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన జరుగగా హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలు, ఆంధ్రరాష్ట్రం కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడింది. వరంగల్లు నుండి కొంత ప్రాంతాన్నీ, గోదావరి జిల్లాలనుండి భద్రాచలం, దండకారణ్యం ప్రాంతాలకు వేరు చేసి ఖమ్మం రాజధానిగా ఖమ్మం జిల్లాను ఏర్పరచారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన కొన్నాళ్ళకే మళ్ళీ వేర్పాటు ఉద్యమాలు తలెత్తాయి. 1969లో మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉధృతరూపం దాల్చింది. అప్పుడు ప్రత్యేక తెలంగాణ నేపథ్యంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా సమితి పార్టీ 1971లో 11 లోకసభ స్థానలలో విజయం సాధించింది. 1979లో హైదరాబాదు జిల్లా గ్రామీణ ప్రాంతాన్ని వేరుచేసి రంగారెడ్డి జిల్లా ఏర్పాటుచేశారు. 2001, ఏప్రిల్ 27న కె. చంద్రశేఖర్ రావు ప్రత్యేక తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు.

2009 నవంబర్ 29న ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్షమలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, నివేదిక కూడా ఇచ్చాయి.

డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. అయితే రోజులోనే పూర్తిగా మారి పోయింది. తెలంగాణ ప్రకటనను అడ్డుకునేందుకు.. సీమాంధ్ర ప్రజా ప్రతినిధులు రాజీనామాలతో ఒక్కటయ్యారు. సీమాంధ్ర నేతల తీరుతో కేంద్రం కూడా వెనక్కి తగ్గింది. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పక్కన పెట్టింది. ఈ ఆలస్యమే తెలంగాణ ఉద్యమ కారుల్లో మరింత ఉద్రేకాన్ని రగిల్చింది. 2011 నుంచి తెలంగాణ ఉద్యమ నాయకత్వం "ఐక్య కార్యాచరణ సమితి" ద్వారా వివిధ రూపాలలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నారు. 2010లో తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటిని నియమించగా ఆ కమిటి 6 ప్రతిపాదనలు చేసింది.

తెలంగాణ అంతటా ఉద్యోగులు, కార్మికులు 2011లో 42 రోజుల సమ్మె చేశారు. 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణకై కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది.

2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభ ఆమోదం లభించింది. ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించింది. 2014 జూన్ 2 న తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది. కేసిఆర్ నేతృత్వంలోని తెరాస తొలి మలి ప్రభుత్వాలు ఏర్పాటు చేసి పరిపాలన కొనసాగిస్తున్నది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

గేమింగ్ రూల్స్ నోటిఫై చేసిన కేంద్రం..



దిల్లీ: నగదుతో ముడిపడిన ఆన్‌లైన్‌గేమ్‌లను నిషేధిస్తూ చట్టం తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. తాజాగా నిబంధనలను నోటిఫై చేసింది. గతేడాది పార్లమెంట్ ఆమోదం పొందిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్‌ను అమలు చేయడానికి అవసరమైన నిబంధనలను కేంద్రం నోటిఫై చేసింది. ఇవి మే 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో పాటు ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీని ఏర్పాటుచేస్తూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. ఏ గేమ్ చట్టబద్ధమైనదో, ఏది కాదో నిర్ణయించే అధికారం ఈ అథారిటీకి ఉంటుంది.

రియల్ మనీ గేములు కాకపోతే చాలా వరకు గేములకు తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేయాల్సిన అవసరం లేదని ఐటీ సెక్రటరీ ఎస్.కృష్ణన్ తెలిపారు. అయితే, ఈస్పోర్ట్స్ గేములు మాత్రం చట్టంలో పేర్కొన్న ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఆన్‌లైన్ మనీ గేమా? సోషల్ గేమా, ఈ-స్పోర్ట్సా అని నిర్ధారించుకోవడం అనేది పూర్తిగా ఐచ్ఛికమని పేర్కొన్నారు. అథారిటీ ఏదైనా గేమ్‌ను సుమోటోగా చేపట్టడం, ఈస్పోర్ట్స్ గేములు, నిర్దిష్ట సోషల్ గేమ్‌లను కేంద్రం నోటిఫై చేసిన సందర్భాల్లో మాత్రం గుర్తింపును నిర్ధారించుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.



ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటు: దేశంలో ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని క్రమబద్ధీకరించేందుకు ఆరుగురు అధికారులతో అథారిటీని ఏర్పాటు చేసింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ఛైర్మన్‌గా, ఎక్స్ అఫీషియోగా ఉంటారని కేంద్రం ప్రకటించింది. హోం శాఖ సంయుక్త కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాల సంయుక్త కార్యదర్శి, సమాచార ప్రసార శాఖ సంయుక్త కార్యదర్శి, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ సంయుక్త కార్యదర్శి, న్యాయశాఖ సంయుక్త కార్యదర్శి ఎక్స్ అఫీషియో సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొంది.



స్టాక్ మార్కెట్ Stock Market

లాభాలకు బ్రేక్

ముంబయి: దేశీయ స్టాక్ మారట?్ట సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించినప్పటికీ.. శాంతి చర్చల అంశం ఇంకా కొలిక్కి రాకపోవడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికితోడు గరిష్ఠ స్థాయిలో క్రూడాయిల్ ధరలు కొనసాగుతుండడం, ఇటీవల లాభాల నేపథ్యంలో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వంటివి ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. దీంతో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,400 దిగువకు చేరింది.

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 79,019.34 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,273.33) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల బాటలోనే పయనించింది. ఇంట్రాడేలో 78,442.30 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 756.84 పాయింట్ల నష్టంతో 78,516.49 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 198.50 పాయింట్ల నష్టంతో 24,378.10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 37 పైసలు క్షీణించి 93.81గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 10 శాతం మేర నష్టపోయింది. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టీసీఎస్, టెక్ మహీంద్రా స్టాక్స్ కూడా నష్టాలు చవిచూశాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, ఎటర్నల్, ట్రెంట్, అల్ట్రాటెక్ సిమెంట్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 99 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4754 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



ఐటీ స్టాక్స్ ధమాల్: ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలతో నేడు నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 4 శాతం మేర నష్టపోయింది. నిన్న నిరుత్సాహకర క్యూ4 ఫలితాలతో పాటు బలహీన భవిష్యత్ అంచనాలను హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వెలువరించడం ఇందుకు కారణమైంది. దీంతో హెచ్‌సీఎల్ స్టాక్ దాదాపు 11 శాతం మేర పతనం కాగా.. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్ స్టాక్స్ కూడా నష్టాలు చవిచూశాయి. దీంతో సూచీలపై ఒత్తిడి పడింది

రూ.15 వేలలోపు చెల్లింపులకు ఇకపై నో ఓటీపీ.. బ్యాంకింగ్ రూల్స్ మార్చిన ఆర్బీఐ.. కొత్త నిబంధనలు ఇవే..

డిజిటల్ చెల్లింపులను మరింత వేగవంతం చేసేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త రూల్స్ ప్రవేశపెట్టింది. ఆటోమేటిక్ ఇ-మాండేట్ ట్రాన్సాక్షన్లకు సంబంధించి కొత్త నిబంధనలను తీసుకొచ్చింది.

ఇక నుంచి కొత్త కార్డు పొందినప్పుడు పాత కార్డుపై ఉన్న ఇ- మాండేట్ చెల్లింపులు కొత్త కార్డుకు ఆటోమేటిక్‌గా బదిలీ అవుతాయి. ఇ-మాండేట్ చెల్లింపులను సులభతరం చేయడం, సురక్షితంగా కస్టమర్లు నిర్వహించేందుకు ఆర్బీఐ ఈ రూల్స్ ప్రవేశపెట్టింది.

ఈ కొత్త నిబంధనలకు సంబంధించి ఓ ప్రకటన కూడా జారీ చేసింది. కంపెనీలు, వ్యక్తుల నుంచి వచ్చిన సూచనల ఆధారంగా ఇ-మాండేట్ నిబంధనల్లో ఆర్బీఐ మార్పులు చేసింది. ఆటోమేటిక్ చెల్లింపులకు కస్టమర్‌కు నోటిఫికేషన్ పంపినప్పుడల్లా ఫిర్యాదును ఎలా నమోదు చేయాలనే పూర్తి సమాచారాన్ని కూడా ఇవ్వాలని బ్యాంకులకు ఆర్బీఐ సూచనలు చేసింది. అలాగే ఆటోమేటెడ్ చెల్లింపులపై ఆర్బీఐ మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది.

నెలకు రూ.15 వేల వరకు జరిగే ఆటోమేటిక్ చెల్లింపులకు ఎలాంటి ఓటీపీ, పాస్ వర్డ్ అవసరం లేదని ఆర్బీఐ తన ప్రకటనలో తెలిపింది. ఇంతకంటే ఎక్కువ పేమెంట్స్‌కు మాత్రమే ఓటీపీ లేదా పాస్ వర్డ్ ధృవీకరణ అవసరమవుతుందని స్పష్టం చేసింది. ఇక ఓటీసీ సబ్‌స్క్రిప్షన్లు, కరెంట్ బిల్లుల చెల్లింపుల కోసం ఇ-మాండేట్ ఎంచుకున్న వినియోగదారుల నుంచి ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేదా రుసుములు వసూలు చేయవద్దని బ్యాంకులకు ఆర్బీఐ సూచించింది.

ఇక ఇ-మాండేట్ ట్రాన్సాక్షన్లకు సంబంధించి వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు పటిష్టమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని బ్యాంకులను ఆదేశించింది. ఇక ఇన్యూరెన్స్ ప్రీమియంలు, మ్యూచవల్ ఫండ్స్



వాయిదాలు, క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులకు ఓటీపీ లేకుండా రూ.లక్ష వరకు ట్రాన్సాక్షన్ చేయవచ్చని ఆర్బీఐ స్పష్టం చేసింది. డిజిటల్ లావాదేవీలను మరింత వేగంగా నిర్వహించేందుకు ఈ నిర్ణయాలు ఉపయోగపడనున్నాయి.

డిజిటల్ చెల్లింపులు ఇటీవల పెరిగిపోయాయి. ప్రతీఒక్కరి చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉండటంతో నెట్, మొబైల్ బ్యాంకింగ్‌తో పాటు యూపీఐ సౌకర్యాన్ని ఎక్కుకుమంది ఉపయోగించుకుంటున్నారు. ఈ విధానాల ద్వారా డిజిటల్ విధానంలో చెల్లింపులు చేస్తున్నారు. ఇప్పటివరకు పేమెంట్స్ కోసం ఓటీపీ ఎంటర్ చేయాల్సి వచ్చేది. కానీ ఇక నుంచి రూ.15 వేలలోపు చేసే చెల్లింపులకు అవసరం లేకపోవడం వల్ల వేగంగా లావాదేవీలు చేయవచ్చు

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్



గద్వాల,(సింగిడి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్నఈవీఎం గోడౌన్‌ను ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగం గా గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ఈ సంద ర్శనంగా ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్ర త్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్ లలో కలెక్టర్ సంతకాలు చేశారు. తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల, ఉప తహసిల్దార్ ఉదయ్ కిరణ్,ఎన్నికల విభాగం సిబ్బంది సురేష్,తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ సీటు సాధించిన సౌమ్యనీ అభినందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి, (సింగిడి): కల్వకుర్తి మండలం తర్కిక‌ల్ గ్రామానికి చెందిన వాటం శ్రీశైలం కుమార్తె సౌమ్యకు సిద్దిపేట జిల్లాలోని వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు లభించింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన సౌమ్య వైద్య విద్యలో సీటు సాధించడం పట్ల ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా సౌమ్యను ఘనంగా అభినందిం చిన గోలి శ్రీనివాస్ రెడ్డి, ఆమె వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసేం దుకు తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఐదు సంవత్సరాల పాటు అవసరమైన స్టడీ మెటీరియల్‌తో పాటు ఆర్థిక సహాయం కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి తమ లక్ష్యాలను సాధించేందుకు ప్రోత్సాహం, సహకారం అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. వైద్య విద్యలో సౌమ్య ఉన్నతంగా రాణించి భవిష్యత్తులో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.సౌమ్య విద్యాభ్యాసానికి అండగా నిలిచి సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన గోలి శ్రీనివాస్ రెడ్డికి సౌమ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పట్టేపు బాలయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రుక్ముద్దీన్, వార్డు సభ్యుడు బచ్చలకూర మాణిక్యారావు, బీఆర్ఎస్ గ్రామ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, వర్కల దేవయ్య, వాటం శ్రీశైలం, వాటం రవి తదితరులు పాల్గొన్నారు.

సౌమ్యకు ఉప్పల వెంకటేష్ చేయూత



కల్వకుర్తి (సింగిడి): కల్వకుర్తి మండలం తర్కిక‌ల్ గ్రామానికి చెందిన సౌమ్య, శ్రీశైలం కుమార్తె, వైద్య విద్యలో సీటు సాధించారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి వైద్య విద్యలో సీటు సాధించిన సౌమ్యను ఉప్పల వెంకటేష్ అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సౌమ్య విద్యాభ్యాసానికి అండగా నిలిచారు. వైద్య విద్యను కొనసాగించేందుకు అవసరమైన విద్యా ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అం దజేసి, భవిష్యత్తులోనూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభ కనబరిచి ఉన్నత విద్యలో ముందుకు వస్తున్న విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైద్య విద్యలో సౌమ్య మరింత ఉన్నతంగా రాణించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.వైద్య విద్యకు ఆర్థిక సహాయం అందించి తమ కుమార్తెకు అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్‌కు సౌమ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ పట్టేపు బాలయ్య, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు రుక్ముద్దీన్, అజిలాపూర్ సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కర్ణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, వర్కాల దేవయ్య, మాజిక్య రావు, వాటం రవి, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం వంశీ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు శుభవార్త.. ఎస్పీ డాక్టర్ వినీత్

పోలీస్ ఉద్యోగ సాధనకు ఉచిత ప్రత్యేక శిక్షణ.. ఎస్పి

నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):నారాయణపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల ప్రవేశ పరీక్షకు సిద్ధమయ్యేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నాడు ఎస్పీ డాక్టర్ వినీత్ విలేకరుల సమావేశంలో తెలిపారు. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే తపన, లక్ష్యంతో ఉన్నబీద, మధ్యతరగతి యువతి, యువకులకు, ప్రతిభావం తులైన వారికి నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈనెల 11వ తేదీన చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఎంట్రన్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను ఎంపిక చేసి వారికి పోలీస్ ఉద్యోగాల సాధనకు అవసరమైన ప్రత్యేక శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే యువత ముందుగా క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి లేదా అందుబాటులో ఉన్న గూగుల్ లింక్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ బయోడేటా విద్యార్హతలు తదితర వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి క్యూఆర్ కోడ్ అక్టోబర్ 8వ తేదీన మూసి వేయడం జరుగుతుందని ఎస్పీ సూచించారు. ఇట్టి కార్యక్రమంలో డిఎస్పీలు మహేష్ నల్లపూ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ సొసైటీలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన చైర్మన్



ఆర్మూర్, (సింగిడి): నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియో జకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల సహకార పర పతి సంఘం కార్యాలయం ఆవరణలో గురువారం రోజున మోర్తాడ్ సొసైటీ చైర్మన్ బద్దం కల్లెడ అశోక్ రెడ్డి, మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో,హరీష్, డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, సొసైటీ డైరెక్టర్ బూత్ పురం మైపాల్, సొసైటీ డైరెక్టర్ కిషన్, పలువురు సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి కాశీరాం లు మోర్తాడ్ సొసైటీ కార్యాలయం ఆవరణలో గురువారం రోజున పూజా కార్యక్రమాలు నిర్వహించి వరికి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సొసైటీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించి లబ్ధి పొందాలన్నారు. దళారులకు రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలుకై అన్ని ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

అర్హులైన జంటలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల బ్యూరో ,(సింగిడి): కులాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకో వాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచిం చారు. గురువారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్‌లో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రోత్సాహక మొత్తా నికి సంబంధించిన బాండ్లను గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్నకులాంతర వివాహ ప్రోత్సాహక పథకం కింద గద్వాల నియోజకవర్గానికి చెందిన 8 మం ది,అలంపూర్ నియోజకవర్గానికి చెందిన 5 మంది మొత్తం 13 కులాంతర వివాహ జంటలకు ప్రోత్సాహక



బహుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఒక్కో జంటకు రూ. 2.50 లక్షల చొప్పున మొత్తం 13 మందికి రూ. 32.50 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. మంజూరైన ప్రోత్సాహక మొత్తాన్ని ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా సంబంధిత జంటల పేర్లపై ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో బాండ్లుగా అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. కులాంతర వివాహాల ద్వారా కుల,సామాజిక భేదాలను అధిగమించి సమానత్వ భావన పెంపొందుతుందని తెలిపారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ కులాంతర వివాహాలను ప్రోత్సహించడం ద్వారా సామాజిక సామరస్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అర్హులైన కులాంతర వివాహ జంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు వారి భవిష్యత్ జీవితానికి ఉపయోగపడేలా ఉంటాయని,అ-ర్హత కలిగిన ప్రతి జంట ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ శాఖల అధికారులు, సిబ్బంది, కులాంతర వివాహం చేసుకున్న జంటలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి

కల్వకుర్తి, (సింగిడి): మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం కర్మన్‌ఘాట్‌లో భారాస కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి జైపాల్ యాదవ్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పలు వురు పార్టీ నాయకులు,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు మాట్లాడు తూ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి చేపట్టాల్సిన సన్నాహక కార్యక్రమాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా కొత్తగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన పట్టభద్రులను గుర్తించి, అర్హత ఉన్న వారితో ఓటు నమోదు చేయిం చడం,



ఇప్పటికే పట్టభద్రుల ఓటు ఉన్న వారి వివరా లను సేకరించడం వంటి అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు.అలాగే పట్టభద్రుల ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చిం చినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్ని కల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేస్తూ అవసరమైన సమాచారాన్ని సేకరించాల్సిన అం శాలపై నాయకు లకు సూచనలు చేసినట్లు వెల్లడించా రు. ఈ సమావే శంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక కార్యక్రమాలు, ఓటరు నమోదు ప్రక్రియ, పట్టభద్రు లతో సమన్వయం వంటి అంశాలపై నాయ కులు చర్చించారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ టిఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి విజి తా రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచ్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ వినియోగంపై పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలి

నిజామాబాద్ విద్యుత్‌శాఖ ఎస్ఈ. రాజేశ్వర్‌రావు





నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):టీజీఎన్ పీడీసీఎల్, టీజీఆర్ఈడిసీవో, బ్యాంకుల సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) మార్గదర్శ కాల మేరకు సేవా సేతు అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమం నేటి నుంచి 3వ తేది వరకురకు నిజామాబాద్‌లో నిర్వహించబడు తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సౌర విద్యుత్ వినియోగం, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు, పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే ప్రయోజనా లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎస్ఈ (ఆపరేషన్స్) రాజేశ్వర్ రావు మాట్లాడుతూ గృహ అవసరాల కోసం సౌర విద్యుత్‌ను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. టీజీఆర్ఈడీ సీవో రవీందర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను ప్రజలకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ఈ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్ బిఐ డీజీఎం బిజయ కుమార్ సాహూ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపా యాలను వివరించారు. పథకం మార్గదర్శకాల ప్రకా రం 3 కెడబ్ల్యూ?వరకు సోలార్ వ్యవస్థల ఏర్పా టుకు, ఆదాయ ధృవీకరణ పత్రం అవసరం లేకుండా 2 లక్షల వరకు రుణ సదుపాయం అందుబాటులో ఉం దని వివరించారు. అలాగే పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే వివిధ ప్రయోజనాలను ప్రజలకు వివరించి, అర్హత కలిగిన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ బిఐ ఆర్ బీవో నిజామాబాద్ రీజినల్ మేనేజర్ రవికిరణ్, డీఈ ఆపరేషన్స్ ఎం. డి. ముక్తార్, డిఈ ఆపరేషన్స్ డిచ్‌పల్లి హరిచంద్, బ్యాంకర్లు, సోలార్ వెండర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలు, పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, అలాగే పర్యావరణహితమైన పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

బ్యాంకింగ్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు మరింత చేరువ చేయాలి

టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమావేశం

కల్వకుర్తి,(సింగిడి): గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ఆర్థిక అవగాహన పెంచేందుకు బీసీ సఖీలు కీలక పాత్ర పోషించాలని టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. సిద్దిపేట ఐటీ టవర్ లోని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) కేంద్రంలో నిర్వహించిన బ్యాంకింగ్ కరస్పాం డెంట్ సఖీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ సఖీలతో సమావేశమైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందు తున్న బ్యాంకింగ్ సేవలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల అవసరాలపై వివరాలను అడిగి తెలు సుకున్నారు. బ్యాంకింగ్ సేవలు ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాని ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సేవలను చేరువ చేయడం, ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాల ద్వారా అందే ఆర్థిక ప్రయోజనాలు ప్రజలకు సులభంగా చేరేలా చేయడంలో బీసీ సఖీల పాత్రపై చర్చించారు.అలాగే బ్యాంకింగ్ సేవలకు దూరంగా ఉన్న ప్రాంతాల్లో స్థానికంగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే ఔత్సా హికులను ప్రోత్సహించడం, స్వయం ఉపాధి అవకాశా లను పెంచడం, ఆర్థిక సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,బ్యాంకింగ్ సేవలు ప్రతి ఒక్కరికీ సుల భంగా అందుబాటులో ఉండాలి. ముఖ్యంగా బ్యాంకింగ్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సేవలను చేరువ చేయడంలో బీసీ సఖీలు కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించ డంతో పాటు, స్థానికంగా వ్యాపారాలు ప్రారంభించా లనుకునే ఔత్సాహికులకు సరైన మార్గదర్శకత్వం అందించాలి. ప్రజలకు ఆర్థిక సేవలు చేరువ కావడంతో పాటు స్థానిక స్థాయిలో ఉపాధి, స్వయం ఉపాధి



అవకాశాలు పెరగాలి" అని అన్నారు.అనంతరం బీసీ సఖీలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలకు సేవలు అందించడంలో ఎదురవుతున్న సవాళు ,, మరింత సమర్థవంతంగా సేవలు అందించేం దుకు అవసరమైన సహకారం తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అవగాహనను పెంచడం, బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, స్థానిక వ్యాపారాలు స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడం వంటి అంశాలపై సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో, బ్యాంకింగ్ కరస్పాండెంట్ సఖీలు, బ్యాంకు అధికారులు, టాస్క్ కేంద్రం ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో 21 మంది యువతకు ఇంటర్వ్యూలు

నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి (సింగిడి): నిరుద్యోగ యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురు వారం తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి మొత్తం 21 మంది నిరుద్యోగ యువత ఈ ఇం టర్వ్యూలకు హాజరయ్యారు. ఇందులో వెల్దండ మండ లం నుంచి 2 మంది, ఆమనగల్ మండలం నుంచి 11 మంది, మాడ్గుల మండలం నుంచి 5 మంది, తలకొం డపల్లి మండలం నుంచి 2 మంది, కడ్తాల్ మండలం నుంచి 1 వ్యక్తి పాల్గొన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు అవకాశాలు కల్పించేందుకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ డ్రైవ్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో యువతకు వారి అర్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి లక్ష్యమని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ వివిధ సంస్థలతో సమన్వయం చేసుకుని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. అదేవిధంగా నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలవడం, ఉచిత కోచింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి విద్యా, సేవా కార్యక్రమాలను కూడా నిరంతరం కొనసాగిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. యువతకు అందుబాటులోకి వచ్చే ఉద్యోగ, విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, చంద్రశేఖర్, ఇంటర్వ్యూకు హాజరైన నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న నిరసనలు

- డిమాండ్ల దినోత్సవంను విజయవంతం చేయాలి

నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):జర్న లిస్టుల హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే 'డిమాండ్ల దినోత్స వం'ను విజ యవంతం చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ నేషనల్‌కౌన్సిల్ సభ్యుడు నక్కశ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివశంకర్ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం తమ డిమాం డ్లతో కూడిన వినతిపత్రాలను కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు అందజే యాలని కోరారు. నారా యణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

మీడియా రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా నూతన మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక జాతీయ చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బందికి ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు కల్పించేం దుకు కొత్త వేతన బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.

జర్నలిస్టులకు ఇళ్లు.. ఆరోగ్య కార్డులు ఇవ్వాలి

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళు ,, మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు అందజేసి నగ దు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని కోరారు. అక్రిడిటేషన్, గుర్తింపు కార్డుల జారీతో పాటు జర్నలి స్టులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, సంజీవ్ ప్రకాష్, సురేష్, హన్మంతు, తఖీ, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో

కాకతీయ విద్యార్థుల సత్తా



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): ఈ నెల 27న తెలంగాణ జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండలో నిర్వహించిన షోటోకన్ 11వ తెలంగాణ రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ పోటీల్లో కాకతీయ విద్యాసంస్థలకు చెందిన 10 మంది విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో పతకాలు సాధిం చారు. అలాగే వారియర్స్ కప్‌ను కాకతీయ విద్యార్థులు సొంతం చేసుకున్నారు. అండర్ 14 విభాగంలో కటా, కుమిటేలో ప్రథమ స్థానాలు సాధించగా, బి. హర్షిత కుమిటేలో ద్వితీయ స్థానం, కటాలో తృతీయ స్థానం సాధించింది. బి.హితజ్ఞ కటాలో తృతీయ స్థానం సాధించింది. అండర్ -13 విభాగంలో జి. శ్రీకరి కటాలో ప్రథమ, కుమిటేలో ద్వితీయ స్థానం సాధించగా, ఐశ్వర్య కటాలో తృతీయ స్థానం సాధించింది. అండర్ -12 విభాగంలో షీమా నాజ్ కుమిటేలో ద్వితీయ, కటాలో తృతీయ స్థానం సాధించింది. ఎ. రిషిక, జి. హరిప్రియ, కె. వైష్ణవి, ఆరాధ్య కటా విభాగంలో తృతీయ స్థానాలు సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ ఎం. బ్రాహ్మిణి అభినందించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థాయి నుంచి సమిష్టి కృషి చేయాలి

2న జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు



గద్వాల బ్యూరో (సింగిడి): జిల్లాలోని అన్ని గ్రామాల్లో అక్టోబర్ 2న బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. బాల్ వివాహ్ ముక్త్ భారత్ (దీఎవీదీ) అభియాన్'లిలో భాగంగా నిర్వ హించే ఈ గ్రామసభల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, విద్య, ఆరోగ్

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం

అంగన్‌వాడీలను ఆధునిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం

పోషణ, ఆరోగ్యం, పూర్వ ప్రాథమిక విద్యతో పాటు డిజిటల్ పర్యవేక్షణ,కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, (సింగిడి): అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం పిల్లలకు ఆహారం అందించే కేంద్రాలుగా కాకుండా పోషణ, ఆరోగ్యం, పూర్వప్రాథమిక విద్య, డిజిటల్ పర్యవేక్షణ అందించే సమగ్ర కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్ల పూర్తయిన సందర్భంగా బీజేపీ చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ తీగలగుట్ట పల్లిలో 'అంగన్ మిలన్ సేవా' కార్యక్రమం నిర్వహిం చారు. బండి సంజయ్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సంద ర్శించి చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాన్ని పరి శీలించారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, సహాయ కులు, కార్యకర్తలను సన్మానించారు. ఆసరా ఫౌండే షన్ ఆధ్వర్యంలో సేవలందించిన వారికి ధ్రువఎ త్రాలు అందజేశారు.బండి సంజయ్ మాట్లాడుతూ,



గత 12 ఏళ్లలో అంగన్‌వాడీలు, చిన్నారులు, గర్భిణీలు,బాలింతల పోషణకోసంకేంద్రప్రభుత్వం రూ. 1.77 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందన్నారు. రెండు లక్షల అంగన్‌వాడీ కేంద్రాలను దశలవారీగా 'సాక్షమ్ అంగన్‌వాడీ'లుగా ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు. వీటిలో వై-ఫై, ఎల్‌ఈడీ తెరలు, శుద్ధి చేసిన తాగునీటి సౌకర్యం, స్మార్ట్ అభ్యాసం వంటి వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.పోషణ్ ట్రాకర్' ద్వారా దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రా లు, లబ్ధిదారులు, చిన్నారుల ఎదుగుదలను డిజిట ల్‌గా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. 2025 నాటికి 14 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు, 9 కోట్లకు పైగా లబ్ధిదారులు నమోదయ్యారని చెప్పారు. అనంతరం తీగలగుట్టపల్లి 2వ డివిజన్‌లో రూ. 65. 30 లక్షల పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధులతో చేపట్ట నున్న మురుగునీటి పైప్‌లైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక పాఠశాలలో రూ. 1. 05 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మౌలిక వసతుల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, ఉపమేయర్‌సునీల్‌రావు, బీజేపీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తీగలగుట్టపల్లిలో అభివృద్ధి పనులకు బండి సంజయ్ శంకుస్థాపన

రూ.65.30 లక్షల నిధులతో మురుగునీటి కాలువ, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

కరీంనగర్, (సింగిడి): కరీంనగర్ నగ రంలోని 2వ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ యాదగిరి సునీల్‌రావు, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, కార్పొరేటర్లతో కలిసి తీగలగుట్టపల్లిలోని చంద్రపురి కాలనీలో పనులను ప్రారంభించారు. నగర మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధుల నుంచి రూ. 65. 30 లక్షలతో మురుగునీటి పైప్‌లైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సంద ర్భంగా బండి సంజయ్‌కు స్థానికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు.బండి సంజయ్ మాట్లా డుతూ, కరీంనగర్‌ను అన్నిరంగాల్లో ఆదర్శ నగరం గా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. కేంద్ర నిధులతో నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. చంద్ర పురి కాలనీలో చేపడుతున్న పనులతో మురుగునీటి సమస్యతో పాటు రవాణా ఇబ్బందులు తొలగుతా యని పేర్కొన్నారు. మరో రూ. 30 కోట్ల పట్టణ మౌలిక వసతుల



అభివృద్ధి నిధులతో నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పలువురు కార్పొ రేటర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రక్తదాతలకు ఘన సన్మానం

ఆసరా ప్రాణదాత,2026' అవార్డులు అందజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, (సింగిడి): జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కరీంనగర్‌కు చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన 30 మంది రక్తదాతలను ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జాతీయ సేవా పథకం జాతీయ అవార్డు గ్రహీత డా. రాపోలు గోపికృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ వై. సునీల్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అత్యవసర సమయాల్లో నిస్వార్థంగా పలుమార్లు రక్తదానం చేసిన దాతలకు బండి సంజయ్ చేతుల మీదుగా 'ఆసరా ప్రాణదాత--2026' జిల్లాస్థాయి అవార్డులను అందజేసి సత్కరించారు. రక్తదాతలను అభినందించిన బండి సంజయ్.. ఆసరా ఫౌండేషన్ సమాజానికి అందిస్తున్న సేవలను ప్రశంసించారు.
కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి గొల్లె తిరుపతి, సభ్యులు ఎం. రవిచందర్, ఎస్. నిఖిల్, పి. సంతోష్, ఎస్. అద్వైత్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సేవ చేస్తే దేవుడికి సేవ చేసినట్లే

బజెపి ఎండోమెంట్ ధార్మిక జిల్లా ఉపాధ్యక్షులు బచ్చు శివకుమార్ .. వికలాంగుల పాఠశాలలో 80 వేల రూపాయలతో షెడ్డు నిర్మాణం

జమ్మికుంట, (సింగిడి):దివ్యాంగులు దేవుళ్ళతో సమానమని అలాంటి వారికి సేవ చేస్తే దేవతలను పూజించినట్లే అని బిజెపి ధార్మిక జిల్లా ఉపాధ్యక్షులు జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు శివకుమార్ అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్య సాయి దివ్య పాఠశాలలోదివ్యాంగ పిల్లల సౌక ర్యార్థం 80 వేల రూపాయల రేకుల షెడ్డు నిర్మాణం చేయించి ప్రారంభించారు.జమ్మికుంట పట్టణం లోని మారుతి నగర్ లో గల సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో, దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే 80 వేల రూపాయల విలువ గల రేకుల షెడ్డు ను నిర్మించి, అట్టి రేకుల షెడ్డు ను భారతీయ జనతా పార్టీ ఎం డోమెంట్ ధార్మిక జిల్లా ఉపాధ్యక్షులు జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, రామసాయి మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ





బచ్చు శివకుమార్ ఆయన అర్ధాంగి ప్రేమలత దంపతుల కుమారుడు చిరంజీవి బచ్చు రాకేష్ ,శృతి ల కుమార్తె నక్షత్ర పుట్టినరోజు సం దర్భంగా రేకుల షెడ్డు నిర్మించి ప్రారంభించారు. ఇట్టి రేకుల షెడ్డు దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాలుగా ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చిరాములు శాంత దేవి , అన్నారు.బచ్చు శివకుమార్ కుటుంబానికి వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, టంగుటూరి రాజ్ కుమార్, గర్రెపల్లి వెంకన్న ,గర్రెపల్లి దయానందం ,ముక్కా శివప్రసాద్, లక్ష్మీ జిరాక్స్ రమేష్, ప్రముఖ వ్యాపారి కొమరవెల్లి జగదీశ్వర్ దంపతులు, వాసవి క్లబ్ రమేష్, తదితర వాసవి క్లబ్ మెంబర్స్, నిత్య యోగ టీమ్ మెంబర్స్, ఆశ్రమ సిబ్బంది ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నాళాలు రోడ్లను అక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ కిషన్



జమ్మికుంట, (సింగిడి): హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో గల వార్డుల్లో ప్రజలు నాళాలు రోడ్లను ఆక్రమించి నిర్మా ణాలు చేపడితే కఠిన చర్యలు తీసు కుంటామని మున్సిపల్ కమిషనర్ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మురికి కాలువలు నాళాలు రోడ్లను ఆక్రమించి కొంతమంది నిర్మాణాలు చేపడుతున్నారని అదేవిధంగా వ్యాపారస్తులు వారి వ్యాపారమును వ్యాపార సామాగ్రిని రోడ్లపై నాలాలపై మురికి కాలువలపై ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్నారని దీని ద్వారా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నా యని ఎట్టి పరిస్థితుల్లో నాళాలపై తమ సామాన్లు పెట్టి విక్ర యిస్తే చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. పట్టణ సుందరి తరపు పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై పురపాలక పరిపాలన చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మీ సమస్యల పరిష్కారం కోసమే మున్సిపల్ సిబ్బంది పని చేస్తారని వారికి సహకరించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాల
మెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ

ఎస్ఏ-1 పరీక్షల నిర్వహణను పరిశీలించిన డీఈఓ రమేష్ కుమార్



కోడేరు, (సింగిడి): కోడేరు పెద్దకొత్తపల్లి మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రమేష్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పసుపుల, కోడేరు, జనుంపల్లి, తీగలపల్లి, దేవుని నిర్మలాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రీ ప్రైమరీ పాఠశాలలను సందర్శించి విద్యా బోధన, పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించిన డీఈఓ, విద్యార్థుల అభ్యసన స్థాయిలు, విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచేలా బోధన చేపట్టాలని సూచించారు.నేటి నుంచి ప్రారంభమైన ఎస్ఏ-1 పరీక్షల నిర్వహణ తీరును కూడా డీఈఓ పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించి, పరీక్షలను నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.
ముఖ్యంగా 9వ తరగతి విద్యార్థుల ఎస్ఏ-1 పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల భద్రత, వాటిని సేవ్ చేయడం, మూల్యాంకనం కోసం నిర్దేశిత పాఠశాలలకు పంపించే ఏర్పాట్లపై సంబంధిత అధికారులను, ప్రధానోపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జవాబు పత్రాల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు.పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును డీఈఓ పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం అందించాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్‌కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల హాజరు శాతం పెంపుతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎస్ఏ-1 పరీక్షలను నిబంధనల ప్రకారం నిర్వహించి జవాబు పత్రాలను పకడ్బందీగా భద్రపరచాలని సూచించారు.

దళిత జర్నలిస్టుల ఐక్యతకు వేదికగా రాష్ట్ర మహాసభలు

అయిజలో డీజేఎఫ్ 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



గద్వాల ప్రతినిధి, (సింగిడి):దళిత జర్నలిస్టుల హక్కులు, ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా నిర్వహించనున్న దళిత జర్నలిస్ట్ ఫోరం (డీజేఎఫ్) 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని ఉత్తనూర్ రోడ్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రెటరీ, మాజీ సింగిల్ గుండు అధ్యక్షులు, సంకాపురం రాముడు, సంకాపురం మాజీ సర్పంచ్ సుజాతతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రస్తుత కౌన్సిలర్ జెమిని మద్దిలేటి మాట్లాడుతూ.. డీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ నాయకత్వంలో ఫోరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. ప్రతి ఏడాది నిర్వహించే రాష్ట్ర మహాసభలు జర్నలిస్టుల ఐక్యతకు, హక్కుల సాధనకు వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈసారి నిర్వహించ నున్న 11వ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రంలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీఆర్ శ్రీకాంత్, జిల్లా నాయకులు రిపోర్టర్ ఆంజనేయులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షయ మహిళా కళాశాలలో నూతన విద్యార్థినుల స్వాగత వేడుకలు

ఆరేలియా ద గోల్డెన్ బిగినింగ్' వేడుకల్లో విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యపై కళాశాల చైర్మన్ రవీందర్‌రెడ్డి సూచనలు

కరీంనగర్,(సింగిడి):అక్షయ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థినులకు స్వాగతం పలుకుతూ 'ఆరేలియా--ద గోల్డెన్ బిగినింగ్' పేరుతో స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్ష తన జరిగిన కార్యక్రమానికి శాతవాహన విశ్వవి ద్యాలయం ఉపకులపతి ప్రత్యేక విధుల అధికారి ప్రొఫెసర్ డా. డి. హరికాంత్ ముఖ్య అతిథిగా, వీఐటీ-జేఈఈ జూనియర్ కళాశాల చైర్మన్ జె. ప్రభాకర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు.డా. డి. హరికాంత్ మాట్లాడుతూ, డిగ్రీ కేవలం పట్టా పొందడం కోసం కాకుండా విలువలతో కూడిన విద్యను అభ్యసించేందుకు ఉపయోగపడాలని సూచించారు. మొదటి సంవత్సరం నుంచే భవిష్య



త్తు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని అన్నారు.జె. ప్రభాకర్ మాట్లాడుతూ, విద్య ఎంతో విలువైనదని, ఉన్నత విద్యకు అవకాశం కల్పించిన తల్లిదండ్రులు, గురు వుల పట్ల కృతజ్ఞతతో ఉండాలని సూచించారు. మహిళ ఉన్నత విద్యావంతురాలైతే కుటుంబంతో పాటు తదుపరి తరాలు కూడా అభివృద్ధి చెందుతా యని పేర్కొన్నారు. చైర్మన్ వి. రవీందర్ రెడ్డి మాట్లా డుతూ, చదువుతో పాటు సమాచార ప్రసార నైపు ణ్యాలు, ఆంగ్లభాష, క్రీడలు, సృజనాత్మకత తదితర రంగాల్లో ప్రతిభను పెంపొందించుకో వాలని సూచించారు. భవిష్యత్తులో ఉద్యోగాలు కోరుకునే వారిగా కాకుండా ఉద్యోగాలు కల్పించే వారిగా ఎదగాలని ఆకాంక్షించారు.వేడుకల్లో విద్యార్థినుల నృత్య, సంగీత, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థినులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అంద జేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉప ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం
స్వతంత్రతను కాపాడాలి

ఫారం 6 మార్పులు, అభ్యంతరాలపై పూర్తి వివరాలు వెల్లడించాలి

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి



కరీంనగర్, (సింగిడి): ఎన్నికల సంఘం తన రాజ్యాంగస్వతంత్రతను కాపాడుతూ స్వేచ్ఛా యుత, నిష్పక్షపాత, పారదర్శక ఎన్ని కలు నిర్వహించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి కోరారు.
గురువారం ఆయన మాట్లాడు తూ.. ఫారం 6లో మార్పులు, ఎన్నికల సంఘానికి అందిన అభ్యంతరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని అన్నారు. సెప్టెంబర్ 26న ఎన్నికల సంఘం విడుద ల చేసిన ప్రకటనతో నెలకొన్న సందేహాలు పూర్తిగా నివృత్తి కాలేదని పేర్కొన్నారు. నిర్ణయాల ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా తగిన రక్షణ చర్యలు చేప ట్టాలని సూచించారు. ఫారం--6, అభ్యంతరాలు, నిర్ణయాల ప్రక్రియపై సమగ్ర, స్వతంత్ర, పారదర్శక దర్యాప్తు జరపాలని కోరారు. ఎన్నికల సంఘం విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తిన నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని అంబటి జోజి రెడ్డి డిమాండ్ చేశారు.

4న కరీంనగర్‌కు అమిత్ షా

ప్రతిమ వైద్య కళాశాల రజతోత్సవ వేడుకలకు హాజరు. డీమ్డ్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్, (సింగిడి): ప్రతిమ వైద్యకళాశాల ప్రారంభమై 25 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఈనెల 4న నిర్వహించనున్న రజతోత్సవ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ప్రతిమ డీమ్డ్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.అమిత్ షా పర్యటన ఏర్పాట్లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరిశీలించారు. నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మేయర్ కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, ప్రతిమ కళాశాల యాజమాన్య ప్రతినిధులతో కలిసి కళాశాల ప్రాంగణాన్ని గురువారం సందర్శించారు. పైలాన్ ఆవిష్కరణ, డీమ్డ్ విశ్వవిద్యాలయ శంకుస్థాపన స్థలం, ఛాయాచిత్ర ప్రదర్శన, విద్యార్థుల సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ, ప్రతిమ వైద్య కళాశాల ప్రారంభ సమయంలో నాటి కేంద్ర హోంశాఖ మంత్రి ఎల్.కె. అద్వానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సీహెచ్. విద్యాసాగర్ రావు పాల్గొన్న విషయాన్ని గుర్తుచేశారు. 4న జరిగే రజతోత్సవ వేడుకల్లో అమిత్ షా పాల్గొని పైలాన్ ఆవిష్కరించడంతో పాటు డీమ్డ్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారని పేర్కొన్నారు.అమిత్ షా పర్యటన ఇలా...అమిత్ షా ఈనెల 3న రాత్రి 9 గంటలకు హైదరాబాద్‌బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి గ్రాండ్ కాకతీయ హోటల్‌లో బస చేస్తారు. 4న ఉదయం 11 గంటలకు హెలికాప్టర్‌లో మెదక్ జిల్లా తూప్రాన్‌కు వెళ్లి సబర్ డెయిరీ పాల ఉత్పత్తుల కర్మాగారం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు హెలికాప్టర్‌లో కరీంనగర్‌కు చేరుకుని ప్రతిమ వైద్య కళాశాల రజతోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు.

వృద్ధుల హక్కులు, సంక్షేమంపై
న్యాయ అవగాహన కార్యక్రమం



గద్వాల బ్యూరో,(సింగిడి):అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని శాంతి సీనియర్ సిటిజన్ హోమ్లో వృద్ధులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నిష్కా పాత్రుడు హాజరై వృద్ధులకు న్యాయపరమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మరియు వృద్ధ పౌరుల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007(తల్లిదండ్రులు మరియు వృద్ధ పౌరుల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007)లోని ముఖ్యమైన అంశాలను వివరించారు.వృద్ధ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల సంరక్షణ, వారి హక్కులు, గౌరవప్రదమైన జీవనం, నిర్లక్ష్యం లేదా వేధింపులకు గురైన సందర్భంలో తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలు, అలాగే వారికి అందుబాటులో ఉన్న న్యాయ సహాయ సేవల గురించి వివరించారు.అదేవిధంగా నల్సా (వృద్ధులకు న్యాయ సేవలు) పథకం, 2016 ప్రకారం అర్హులైన వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహా మరియు ఇతర న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తమ హక్కుల పరిరక్షణ కోసం అవసరమైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని సూచించారు.వృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు, సమాజం గౌరవం, ఆప్యాయత మరియు బాధ్యతతో వ్యవహరించాలని, వృద్ధుల భద్రత మరియు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్యదర్శి తెలిపారు. కార్యక్రమం అనంతరం శాంతి సీనియర్ సిటిజన్ హోమ్‌లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో శాంతి సీనియర్ సిటిజన్ హోమ్ ఇన్‌చార్జ్ రంగన్న, వృద్ధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్‌లో బతుకమ్మ, దాండియా వేడుకలు

విద్యార్థులు, తల్లిదండ్రుల నృత్య ప్రదర్శనలతో సందడిగా సాగిన వేడుకలు

కరీంనగర్, (సింగిడి): కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ మైదానంలో బతుకమ్మ, దాండియా వేడుకలను ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ వి. వనజా నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగగా బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ దుస్తులు,





పాటలు, కోలాటాలు తెలంగాణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. విద్యార్థులు రూపొం దించిన ఆకర్షణీయమైన బతుకమ్మలు, దాండియా నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచా యి. తల్లిదండ్రులు సైతం కోలాటాల్లో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి హత్య కేసును చేదించిన పోలీసులు

నలుగురి అరెస్ట్.. పరారీలో ఐదుగురు



జమ్మికుంట,(సింగిడి):హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పెద్ద పాపయ్య పల్లి గ్రామ శివారులో గత నెల 27న జరిగిన హత్య కేసులో నలు గురిని పోలీ సులు అరెస్టు చేయగా ఐదుగురు పరారీలో ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కమలాపూర్ మండలం ఉప్పల్ పల్లి గ్రామానికి రాకేష్ అదే గ్రామానికి చెందిన అమరగొండ ప్రశాంత్ భార్యతో అక్రమ సంబం ధం పెట్టుకున్నాడు. ఈ విషయంలో పలుమార్లు పంచా యితీలు జరిగినప్పటికీ పాతకక్షలు దృష్టిలో పెట్టుకొని రాకేష్‌ను హత్యచేయాలని నిర్ణయించుకొని తనకు హత్యకు సహకరించాలని మిగతా ఏడుగురుని కోరారు. మధ్యలో సహకరించినందుకు ముగ్గురికి లక్ష రూపా యల చొప్పున ఐదుగురికి 20వేల చొప్పున డబ్బులు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ తరుణంలో మృతుడు రాకేష్ తో రాజ్‌కుమార్ పరిచయం పెంచుకొని ఎల్కతుర్తి నుండి హుజరాబాద్‌కు తీసుకుని వచ్చి మద్యం సేవించిన అనంతరం పెద్దపాపయ్యపల్లి గ్రామ శివారు లోని ఎస్సారెస్పీ కాల్వ వద్దకు తీసుకుని వచ్చి ప్రశాంత్ కుమార్ తో పాటు మిగతా నిందితులు కత్తులతో దాడి చేసి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని కాలువలో పడవేసి వెళ్లిపోయారు. నిందితులు అద్దె ఇంట్లో ఉంటు న్నారని సమాచారం మేరకు సోదా నిర్వహించగా అమర గుండ ప్రశాంత్, రాజ్‌కుమార్, అమరగుండ రుత్విక్, తుమ్మల అ

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

గాంధీ ఆశయాలను ఆచరించాలి

మంచిర్యాల, (సింగిడి) సత్యం.. అహింస.. ప్రజా సేవ.. మహాత్మా గాంధీ చూపిన ఈ మార్గాలు నేటి రాజకీయాల్లోనూ స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంతెన జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాలలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ పోషించి న పాత్రను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. సామాన్య ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి అహింసా మార్గంలో స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపించిన గాంధీజీ సిద్ధాంతాలు నేటి తరానికి కూడా మార్గదర్శకమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే కేంద్రబిందువుగా ఉండాలని గాంధీజీ భావించారని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడమే నిజమైన ప్రజాసేవ అని జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. అధికారమే లక్ష్యంగా కాకుండా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలు సాగాలని అన్నారు. గాంధీజీని జయంతి రోజున మాత్రమే స్మరించుకోవడం కాకుండా ఆయన చూపిన సత్యం, అహింస, సేవా భావాలను నిత్య జీవితంలో



ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం ద్వారా ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే రాజకీయాలే గాంధీజీకి నిజమైన నివాళి అనే సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్మిల్ల వేణు, వనపర్తి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

పార్టీలకు అతీతంగా అభివృద్ధి.. లింగాపూర్‌కు కొత్త రూపం!

ఎన్నికల వరకే రాజకీయాలు..
ఆ తర్వాత ప్రజలందరూ సమానమే
29వ డివిజన్ అభివృద్ధికి అండగా ఉంటానన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
లింగాపూర్‌లో రూ.8 కోట్లతో అభివృద్ధి పనులకు హామీ.. సోలార్ ప్లాంట్‌తో ఉపాధి అవకాశాలపై దృష్టి

గోదావరిఖని,(సింగిడి) లింగాపూర్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఎన్నికల సమయంలోనే పార్టీలకు ప్రాధాన్యత ఉంటుం దని, ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజలందరూ తనకు సమానమేనని పేర్కొన్నట్లు 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని-రవి తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన కార్పొరేటర్ దంపతులు

29వ డివిజన్ పరిధిలోని లింగాపూర్, హౌసింగ్ బోర్డు ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్



నిమ్మరాజుల రజిని-రవి ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. 29వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. లింగాపూర్, హౌసింగ్ బోర్డు ప్రాంతాలతో పాటు డివిజన్‌లోని ప్రతి ప్రాంతంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించినట్లు వెల్లడించారు.

లింగాపూర్‌లో రూ.8 కోట్ల అభివృద్ధి పనులు

లింగాపూర్ అభివృద్ధికి ప్రత్యేకంగా సుమారు రూ. 8 కోట్ల నిధులు కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. రహదారులు, మౌలిక వసతులు తదితర అవసరాలను దశలవారీగా పరిష్కరిస్తూ లింగాపూర్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు తెలిపారు. సోలార్ ప్లాంట్‌తో ఉపాధి అవకాశాలులింగా పూర్ శివారులో త్వరలో సోలార్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపట్టి, స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ వెల్లడించారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలి

పార్టీలకు అతీతంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు నిమ్మరాజుల రజిని--రవి తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువచ్చి, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగాపూర్, హౌసింగ్ బోర్డు ప్రాంతాల ప్రజల తరఫున, అలాగే తన తరఫున ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని-రవి కృతజ్ఞతలు తెలిపారు.

గాంధీజీ బాటలో పోలీస్ సేవలు.. ప్రజలే కేంద్రంగా విధులు

సత్యం, అహింస, నిబద్ధతే గాంధీజీ చూపిన మార్గం
ప్రజా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలి: సీపీ అంబర్ కిషోర్ ఝా

రామగుండం, (సింగిడి) మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, సహనం, నిబద్ధత వంటి విలువలను స్ఫూర్తిగా తీసుకుని పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సీపీ పాల్గొని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు

గాంధీ జీవితం.. నేటి తరానికి ఆదర్శం

దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ అనుసరించిన సత్యం, అహింసా మార్గాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని సీపీ అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ సత్యాన్ని వీడకుండా, శాంతియుత మార్గంలో లక్ష్యాలను సాధించవచ్చని గాంధీజీ తన జీవితంతో నిరూపించారని పేర్కొన్నారు .గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా నిత్య జీవితంలోనూ ఆచరించాలని ఆయన సూచించారు.

విధుల్లో నిజాయితీ.. ప్రజల పట్ల బాధ్యత

పోలీసు విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతకు అత్యంత ప్రాధాన్యత



ఇవ్వాలని సీపీ స్పష్టం చేశారు. ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు వారి సమస్యలను సానుభూతితో ఆలకించి చట్ట పరిధిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.ప్రజలకు అందించే ప్రతి సేవలో గాంధేయ విలువలు ప్రతిబింబించేలా పనిచేస్తే పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు మల్లేశం, శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, సభ్యులు వినోద్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

రోడ్డు పక్కనే వ్యర్థాల దహనం.. పొగతో ప్రజలకు అవస్థలు

గొల్లపల్లి పత్తి నూనె మిల్లు నిర్వాకంపై గ్రామస్తులు, రైతుల ఆగ్రహం
పంట పొలాలపై బూడిద.. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్

పెద్దపల్లి , (సింగిడి) పెద్దపల్లి మండలం సబితం గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి శివారు లో పత్తి నూనె మిల్లు యాజమాన్యం వ్యర్థాలను రోడ్డు పక్కన పడేసి బహిరంగంగా దహనం చేస్తోందని గ్రామస్తులు, రైతులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే వ్యర్థాలను గుట్టలుగా పోసి నిప్పంటించడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ, దుర్వాసన వ్యాపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొగతో ప్రయాణికులకు ఇబ్బందులు

నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే రహదారి పక్కనే వ్యర్థాలను కాల్చడం వల్ల ప్రయాణికులు, రైతులు,



విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గాలి వీచినప్పుడు పొగ సమీప గ్రామాల్లోకి వ్యాపిస్తోందని, ముఖ్యంగా పృద్ధులు, చిన్నారులు శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పంటలపై బూడిద.. రైతుల్లో ఆందోళన

వ్యర్థాల దహనం కారణంగా వెలువడుతున్న బూడిద సమీపంలోని పంట పొలాలపై పడుతోందని రైతులు వాపోతున్నారు. దీనివల్ల పంటలకు నష్టం కలిగే అవకాశముందని, భూమి సారంపై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నారు. పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న బహిరంగ వ్యర్థాల దహనాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరుతున్నారు.

ఫిర్యాదు చేసిన స్పందన కరువు.

సమస్యపై గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. రహదారి పక్కన వ్యర్థాలు వేయడం, బహిరంగంగా దహనం చేయడాన్ని అరికట్టి, ప్రజల ఆరోగ్యంతో పాటు రైతుల పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ బరిలో ఐపీఎస్ విద్యార్థిని

జిల్లా స్థాయి ప్రతిభతో 52వ రాష్ట్రస్థాయి పోటీలకు
డి. ప్రియదర్శిని ఎంపిక

సుల్తానాబాద్, (సింగిడి)రాజన్న సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం నుంచి నిర్వ హించనున్న 52వ జూనియర్ రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలకు సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని డి. ప్రియదర్శిని ఎంపికైంది. జిల్లా స్థాయి పోటీల్లో అద్భుత



ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభను చాటుకుని పాఠశాలతో పాటు పెద్దపల్లి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఆకాంక్షించారు. విద్యార్థిని ఎంపిక కావడం పట్ల వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్, జ్యోతి అభినందనలు తెలిపారు.

2 టౌన్‌లో ఫిర్యాదుల జాప్యం.. రెండేళ్ల కొనసాగింపుపై చర్చ

ఫిర్యాదుదారులకు నిరీక్షణ
ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం
పై అధికారులను ఆశ్రయిస్తున్న బాధితులు
రెండేళ్ల కొనసాగింపుపై సమీక్ష ఏది?

పెద్దపల్లి, (సింగిడి) సమస్యతో పోలీస్‌స్టేష న్‌కు వచ్చే బాధితులకు సత్వర స్పందన అందాల్సి ఉండగా.. గోదావరిఖని 2 టౌన్ పోలీస్‌స్టేష న్‌లో ఫిర్యాదుల స్వీకరణ, తదుపరి చర్యల విషయంలో జాప్యం జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన తర్వాత గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, కొన్ని సందర్భాల్లో రోజుల తరబడి స్టేషన్ చుట్టూ తిరగాల్సి వస్తోందని కొందరు బాధితులు పేర్కొంటున్నారు. దీంతోఫిర్యాదులపై పోలీసుల స్పందన తీరుపై చర్చ మొదలైంది.

ఫిర్యాదు చేసినా.. ప్రక్రియపై స్పష్టత ఏది?

తమ సమస్యను పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన తర్వాత ఫిర్యాదు స్వీకరణ, విచారణ, కేసు నమోదు వంటి అంశాల్లో స్పష్టత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొందరు బాధితులు చెబుతున్నారు. ఫిర్యాదు ఇచ్చిన తర్వాత కూడా పలుమార్లు స్టేషన్‌కు రావాల్సి వస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రతి ఫిర్యాదుపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఉండకపోయినా.. ఫిర్యాదుదారుడికి తదుపరి ప్రక్రియను తెలియజేయడం, చట్ట



ప్రకారం చర్యలు తీసుకోవడం పోలీసుల బాధ్యతగా ఉంటుంది.

పైస్థాయికి వెళ్తేనే కదలిక?

స్థానిక స్టేషన్‌లో స్పందన లేదని భావించిన కొందరు బాధితులు ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్నట్లు సమాచారం. అక్కడ ఫిర్యాదు చేసిన అనంతరం స్థానికంగా చర్యలు మొదలయ్యాయని వారు చెబుతున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ కేసుల నమోదు, ఫిర్యాదులపై స్పందన విషయంలో ఉన్నతాధికారుల దృష్టికి ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచారం. అలాంటి ఫిర్యాదులపై అప్పట్లో ఏం చర్యలు తీసుకున్నారన్నది స్పష్టత రావాల్సి ఉంది.

రెండేళ్లుగా అదే స్థానంలో..

ఇదే సమయంలో 2 టౌన్ సీఐగా రెండేళ్ల కాలవ్యవధి పూర్తయినా అదే స్థానంలో కొనసాగుతున్న అంశం కూడా చర్చనీయాంశంగా మారింది. ఒకే పోలీస్ స్టేషన్‌లో దీర్ఘకాలం పనిచేస్తున్న అధికారుల పనితీరుపై శాఖాపరమైన సమీక్ష ఎప్పటికప్పుడు జరుగుతుందా? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. బదిలీ, కొనసాగింపు శాఖాపరమైన నిర్ణయాలే అయినప్పటికీ.. స్టేషన్ పనితీరుపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో రెండేళ్ల కాలంలో జరిగిన వ్యవహారాలపై సమీక్ష అవసరమన్న అభిప్రాయాలు ఉన్నాయి.

రికార్డులు పరిశీలిస్తే వాస్తవం

గత రెండేళ్లలో 2 టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులు ఎన్ని? వాటిలో ఎన్ని ఎఫ్ఐఆర్‌లుగా నమోదయ్యాయి? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ఉన్నతాధికారుల దృష్టికి ఎన్ని ఫిర్యాదులు వెళ్లాయి? వాటిపై తీసుకున్న చర్యలేమిటి? అనే వివరాలను పరిశీలిస్తే ఆరోపణల్లో వాస్తవమెంతో తేలే అవకాశం ఉంది. పోలీస్‌స్టేషన్‌పై ప్రజలకు నమ్మకం కలగాలంటే ఫిర్యాదుదారుడికి అందుబాటులో ఉండే విధానం, ఫిర్యాదుపై స్పష్టమైన స్పందన, చట్టపరమైన చర్యలు అవసరం. 2 టౌన్ పోలీస్‌స్టేషన్‌పై వస్తున్న ఆరోపణలను ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, గత రెండేళ్ల ఫిర్యాదులు, కేసుల నమోదు, పెండింగ్ అంశాలు, తీసుకున్న చర్యలపై సమీక్ష చేస్తే వాస్తవ పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

మ్యాపింగ్‌తో నర్సయ్యపల్లె అభివృద్ధికి కొత్త దిశ

గ్రామసభలో సర్పంచ్ తిరుమలరావు వినూత్న ఆలోచనకు ప్రశంసలు...
ప్రజల నమ్మకమే పాలనకు బలం
ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు
సాకారంతో మరింత అభివృద్ధి
సర్పంచ్ జూపల్లి తిరుమల రావు





ప్రజల నమ్మకమే పాలనకు బలం..

ఈ సందర్భంగా సర్పంచ్ జూపల్లి తిరుమలరావు మాట్లాడుతూ, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమ ణారావు సహకారంతో నర్సయ్యపల్లెను అభివృద్ధి పథంలో ముందుకు తీసు కెళ్లడమే తన లక్ష్యమ న్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం బాధ్య తగా భావిస్తున్నానని తెలిపారు.అభివృద్ధిలో రాజకీయాలకు తావులేదు. ప్రజల అవసరాలే మా పాలనకు మార్గదర్శకం. మౌలిక వసతులు బలోపేతం అయితేనే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుంది. ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు కృషి చేస్తాం" అని సర్పంచ్ స్పష్టం చేశారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమన్వ యంతో పనిచేసినప్పుడే అభివృద్ధి లక్ష్యాలను సాధించగలమన్నారు. గ్రామాభివృద్ధిలో యువత, మహిళలు, ఆశా కార్య కర్తల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలు ఎప్పటిక ప్పుడు తమ సమస్యలు, సూచ నలను తెలియజే స్తే వాటిని ప్రాధాన్యతతో పరిగణ నలోకి తీసుకుని పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చా రు.ప్రజల భాగస్వామ్యంతో.. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితో నర్సయ్య పల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న సర్పంచ్ తిరుమలరావు సంకల్పానికి గ్రామసభలో సానుకూల స్పందన లభించింది. ఈ కార్యక్రమం లో మాజీ గర్రెపల్లి సొసైటీ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, పాలకమం డలి సభ్యులు ఉపసర్పంచ్ మ్యాకల మమత సంపత్, మద్దెల సుధాకర్, కొత్తపల్లి స్వరూప చంద్రయ్య, సుంక ఉప్పలయ్య, రాయిల్ల కవిత నందయ్య, మేకల అనూష శ్రీనివాస్, గన్నెబోయిన తిరుపతి, అమ్ముల రాజు, కారోబార్ సంపత్, అంగన్వాడి టీచర్ సునీత, మాజీ ఎంపీటీసీ మద్దెల లింగమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఘనంగా పాలకమండలి అధ్వ ర్యంలో గాంధీ జయంతి వేడుకలను సర్పంచ్ జూపల్లి తిరుమలరావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు.

సుల్తానాబాద్, (సింగిడి) గ్రామాభివృద్ధికి ప్రణాళి కాబద్ధమైన అడుగులు వేస్తూ, సుల్తానాబాద్ మండలం నర్సయ్యపల్లెను మ్యాపింగ్ ద్వారా సమగ్రం గా అర్థం చేసుకుని అ భివృద్ధి పనులకు దిశానిర్దేశం చేయాలన్న ఆ లోచన గ్రామసభలో ఆకట్టుకుంది. సర్పంచ్ జూపల్లి తిరుమ లరావు అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వ హించిన గ్రామసభ ఉత్సాహభరిత వాతావ రణంలో జరిగింది. గ్రామ సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కార మార్గాలు రూపొందిం చాలన్నసర్పంచ్ ఆలోచనపై పలు వురు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామసభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, అభ్యర్థనలు, సూచనలను ప్రజాప్రతి నిధుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, ఆశా కార్యకర్తలు పాల్గొని గ్రామాభివృద్ధిపై విస్తృ తంగా చర్చించారు.సభలో ప్రధానంగా మౌలిక వస తులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, ఉపాధి హామీ పథకం పనులు, గ్రామంలో ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై చర్చ సాగింది. గ్రామంలోని అవసరాలను సమగ్రంగా గుర్తించి, భవిష్యత్ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు మ్యాపింగ్ విధానం ఉపయోగప డుతుందని సర్పంచ్ వివరించినట్లు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలకు ఘన సన్మానం

స్వచ్ఛతపై బీజేపీ పిలుపు!
గాంధీ-శాస్త్రి జయంతి సందర్భంగా
సేవా సంకల్ప అభియాన్
కార్మికులను సత్కరించిన కందుల
సంధ్యారాణి.. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమం

గోదావరిఖని, (సింగిడి)దేశ ప్రజల ఆరోగ్యం, పట్టణాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ నిరం తరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి బీజేపీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియా న్‌లో భాగంగా ఎన్టీపీసీ ప్రధాన కూడలి లో ఈ కార్యక్ర మం జరిగింది.ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బేట కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు కందుల సంధ్యారాణి పారిశుద్ధ్య కార్మికు లను శాలువాలతో సత్కరించారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతికూల పరిస్థితుల్లోనూ విధులు నిర్వహిస్తున్న వారి సేవలను ఆమె



అభినందించారు.

స్వచ్ఛతే ఆరోగ్యానికి పునాది

ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజహితం కోసం తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.అనంతరం బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీపీసీ ప్రధాన కూడలి పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి, ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు.

స్వచ్ఛ భారత్.. ప్రతి ఒక్కరి బాధ్యత

స్వచ్ఛత అనేది కేవలం ఒకరోజు నిర్వహించే కార్యక్రమం



గా కాకుండా నిత్య జీవితంలో భాగం కావాలని సంధ్యారాణి అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు."పరిశుభ్రమైన పరిసరాలు.. ఆరోగ్యకరమైన సమాజం" అనే లక్ష్యంతో ప్రజలు ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ తోట కుమారస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ, లేబర్ సెల్ జిల్లా కన్వీనర్ తడగొండ నర్సయ్య, సిలివేరి అంజి, ఓర్సు రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా మీడియా ఇన్‌చార్జి గోషిక రమేష్, నాయ కులు జుల విజయ్, బూత్ అధ్యక్షుడు పల్లికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్.. బట్టలు ఆరేసేందుకేనా?

బంధంపల్లి చెరువు కట్టపై నిరుపయోగంగా వ్యాయామ పరికరాలు
పట్టించుకోని అధికారులు





పెద్దపల్లి, (సింగిడి): ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిరుపయోగంగా మారింది. పెద్దపల్లి జిల్లా బంధంపల్లి గ్రామంలోని చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిర్వ హణ లోపంతో ప్రజలకు ఉపయోగపడని పరిస్థితి నెలకొంది. వ్యాయా మం చేసేందుకు ఏర్పాటు చేసిన పరికరాలపై బట్టలు ఆరేస్తుండటం విమర్శలకు తావిస్తోంది. గ్రామ ప్రజలు, యువత ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువు కట్టపై వివిధ రకాల వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం వాటిని వ్యాయామానికి వినియోగిం చకుండా కొందరు బట్టలు ఆరేసేందుకు ఉపయోగిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీంతో ప్రజల కోసం ఏర్పాటు చేసిన లక్ష్యం నీరుగారుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ జిమ్ పరిసరాలు కూడా నిర్వహణ లేకపోవడంతో పిచ్చిమొక్కలు పెరిగి అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన పరికరాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ, నిర్వహణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

ఓపెన్ జిమ్‌ను వెంటనే శుభ్రం చేసి, పరికరాలను వినియోగానికి అనుకూలంగా మార్చడంతో పాటు బట్టలు ఆరేయకుండా, ఇతర అవసరాలకు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన సదుపాయాలు నిరుపయోగంగా మారకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రమజీవులకు సన్మానం.. సేవా కార్యక్రమానికి శ్రీకారం!

మోదీ జన్మదిన సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మోదీ కార్మికులకు శాలువాలతో సత్కారం
కష్టజీవుల సేవలను గుర్తించడం సమాజ బాధ్యత
: బీజేపీ లేబర్ సెల్ నేతలు

గోదావరిఖని, (సింగిడి)ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మది నాన్ని పురస్కరించుకుని నిర్వహి స్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్ర మాల్లో భాగంగా గోదావరిఖని ప్రధాన కూడలిలో శ్రమజీవులైన మోచీ కార్మికులను ఘనంగా సత్కరించారు. బీజేపీ లేబర్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడ





గొండ నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న కార్మికులకు శాలువాలు కప్పి గౌరవించారు.రోజువారీ జీవితంలో ప్రజలకు అవసరమైన సేవలు అందిస్తూ, తమ శ్రమతో కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికులను గ

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మునిసిపల్ చైర్మన్ సి.ఎం. సురేష్

గద్వాల ప్రతినిధి, (సింగిడి) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని సంత బజారు అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ సి.ఎం. సురేష్ వచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తుకు ఆటంకంగా మారుతాయని పేర్కొన్నారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం, విద్యపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు.ప్రతి బాలికకు విద్య, ఆరోగ్యం, స్వేచ్ఛగా ఎదిగే అవకాశం కల్పించాలని సూచించారు. బాల్య వివాహాల నివారణకు తల్లిదండ్రులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే సంబంధిత అధికారులకు



సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం...

నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు
వెలుగుమట్లలో అక్రమ మైనింగ్‌పై తనిఖీలు





ఖమ్మం ప్రతినిధి,(సింగిడి) అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం మోపుతామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ హెచ్చరించారు. అక్రమ మైనింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ఖమ్మం సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతంలో అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు సమాచారం అందడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. వెలుగుమట్ల పార్కు సమీపంలోని ప్రైవేట్ వెంచర్ పట్టా భూముల్లో కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా బరైటీస్ ఖనిజాన్ని తవ్వుతున్నట్లు అధికారులు గుర్తించారు. చిన్నచిన్న గుంతలు తీసి లభించిన బోల్డర్లను పగలగొట్టి చిప్పింగ్ చేసి, ట్రాక్టర్ల ద్వారా సమీపంలోని మినరల్ డీలర్లకు విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కలెక్టర్ తెలిపారు. మైనింగ్ అధికారులు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్‌తో కలిసి అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి తవ్వకాల కొలతలను నమోదు చేసినట్లు వెల్లడించారు. అక్రమ తవ్వకాలకు పాల్పడిన పట్టాదారులు, ఇతర బాధ్యులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారికి నోటీసులు జారీ చేసి భారీగా పెనాల్టీలు విధించనున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తవ్విన ఖనిజాలను కొనుగోలు చేసే మినరల్ డీలర్లపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

విజయ డెయిరీ నూతన ప్లాంట్లను ప్రారంభించిన మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, (సింగిడి) రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శివరాంపల్లి లో తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య ఆధ్వర్యంలో పలు నూతన అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం విజయ డెయిరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులతో కలిసి ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యే చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు: రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన "మెగా ఆయిల్ ప్యాకింగ్ కేంద్రం"ను ప్రజాకిరణానికి అందుబాటులోకి తెచ్చారు. విజయ డెయిరీ ఆధ్వర్యంలో కొత్తగా అందుబాటులోకి తెచ్చిన "విజయ పర్ఫ్ - మినరల్ వాటర్ ప్లాంట్"ను ప్రారంభించారు. వినియోగదారులకు విజయ ఉత్పత్తులను మరింత చేరువ చేసేందుకు రూ. 2 కోట్ల వ్యయంతోలిలి నిర్మించనున్న విజయ డెయిరీ నూతన విక్రయ కేంద్రం" భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజేంద్రనగర్ పరిధిలో విజయ డెయిరీ విస్తరణ పనులు వేగవంతం కావడం సంతోషదాయకమని, ఇక్కడి ప్లాంట్ల ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయని పేర్కొన్నారు. విజయ డెయిరీ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి ఆదరణ ఉందని, కొత్తగా ప్రారంభించిన వాటర్ ప్లాంట్, ఆయిల్ ప్యాకింగ్ కేంద్రాలు ప్రజలకు మరింత గుణాత్మక సేవలు అందిస్తాయని వారన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, విజయ డెయిరీ సిబ్బంది స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

30 నెలల్లో రూ.100 కోట్ల సంక్షేమ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యేగా సహాయం కాదు.. బాధ్యతగా పనిచేస్తున్నా
వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (సింగిడి)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 30 నెలల్లో వనపర్తి నియోజకవర్గంలో దాదాపు రూ.100 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి పెద్దకొడుకులా పనిచేస్తున్నానని, తాను అందిస్తున్న సంక్షేమం సహాయం కాదని, ఎమ్మెల్యేగా తన బాధ్యత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమా నికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో రూ. 3,459 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, విద్యాభివృద్ధికి రూ. 600 కోట్లు, త్వరలో రూ. 240 కోట్లతో పారిశ్రామిక రంగానికి సంబంధించిన సెక్టార్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 500 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్



వంటి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేసిన ఎమ్మెల్యే.. ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో ఉండేలా పాలన సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, తహసీల్దార్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం కోసం గాంధీ చేసిన పోరాటం చిరస్మరణీయం

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి
శాంతి మార్గాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మహాత్మా గాంధీ: కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి,(సింగిడి): దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటం చిరస్మరణీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం మహా త్మా గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని గాంధీ చౌక్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ సేవలను, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరిం చుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గా లను ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన తీరు, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణ యమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సత్యం, అహింస, సేవ, స్వచ్ఛత వంటి విలువలను ఆచరణలో చూపిన గాంధీజీ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శ కమని చెప్పారు. సమాజంలో సమానత్వం, సామరస్యం, సోదరభావం వెల్లివిరి యాలన్న ఆయన ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లడమే మహాత్మా గాంధీకి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి ఐడీఓసీలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సి పల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, తాహసిల్దార్ రమేష్ రెడ్డి, ఆర్ఐ మధుసూదన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధి కారులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ సిద్ధాంతాలే విజయానికి బాట

షార్ట్‌కట్ కాదు.. నిరంతర కృషితోనే లక్ష్యసాధన : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, (సింగిడి) గాంధీ మహాత్ముని సిద్ధాంతాలను జీవితంలో ఆచరిస్తేనే నిజమైన విజయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ త్వరగా ఫలితాలు సాధించాలని, షార్ట్‌కట్‌లను ఆశ్రయించాలని భావిస్తున్నా రని అన్నారు. అయితే గాంధీజీ తన జీవితంలో ఎప్పుడూ షార్ట్‌కట్‌లను అనుసరించలేదని, న్యాయం, సత్యం, సహనం, నిరంతర పోరాటాన్ని నమ్ముకుని లక్ష్యాలను సాధించారని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం, విదేశీ వస్త్రాల బహిష్కరణ వంటి స్వాతంత్ర్య ఉద్యమాలు ఒక్కరోజులో విజయవంతం కాలేదని, గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతిరోజూ నిరంతరం చేసిన కృషి ఫలితంగానే అవి



సఫలమయ్యాయని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో జైలు శిక్షలు సహా ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ గాంధీజీ తన లక్ష్యాన్ని, సిద్ధాంతాలను విడిచిపెట్టలేదన్నారు. నేటి యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని.. ఎన్ని అవరోధాలు ఎదురైనా లక్ష్యాన్ని విడిచిపెట్టకుండా నిరంతరం శ్రమించాలని కలెక్టర్ సూచించారు. నిత్య జీవితంలో ఒత్తిళ్లు, సమస్యలు సహజమేనని, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ పట్టుదలతో ముందుకు సాగితే ఆశించిన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ బండి ప్రకాష్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టుకార్డులతో జర్నలిస్టుల నిరసన గళం..

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీజేఎఫ్ పోస్టుకార్డు ఉద్యమం..
ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్





ఖమ్మం ప్రతినిధి, (సింగిడి) జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని టీజేఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లాలో వారం రోజులపాటు నిర్వహించనున్న పోస్టుకార్డు ఉద్యమాన్ని శుక్రవారం ప్రారంభించారు. గాంధీ జయంతి సందర్భంగా ఖమ్మం గాంధీచౌక్‌లోని గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తమ సమస్యలను వివరిస్తూ పోస్టుకార్డులు రాసి, మహిళా డిగ్రీ కళాశాల సమీపంలోని పోస్టాఫీసు బాక్సుల్లో వేశారు. జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి అన్ని ఆసుపత్రుల్లో వాటిని అమలు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని పోస్టుకార్డుల ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా చిర్రా రవి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఖమ్మం జర్నలిస్టుల నివాస స్థలాల కోసం 23.2 ఎకరాల భూమికి క్యాబినెట్ ఆమోదం తెలిపి జీవో జారీ చేసిందన్నారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. గతంలో జారీ చేసిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలోనూ సక్ర మంగా అమలు కావడం లేదని, హెల్త్ కార్డులు ఏయే ఆసుపత్రుల్లో చెల్లుబాటు అవుతాయో ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్‌బాబు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు న్యాయ బద్ధంగా రావాల్సిన ఇళ్ల స్థలాలను వెంటనే కేటాయించాలని కోరారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేయలేకపోవడం బాధాకర మన్నారు. జర్నలిస్టు కాలనీ పనులకు శ్రీకారం చుట్టి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మందులు ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షుడు యలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పొన్నె బోయిన పాపకాలరావు, పులి శ్రీను, రేపాక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు ఉత్కంఠం శ్రీను, తిరుపతిరావు, ఉలో జు రమేష్, గౌరీశంకర్, మహిళా ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, మాధవి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఎదుగుదలకు పోషకాల "తొలిముద్ద"

ప్రారంభించిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



కల్వకుర్తి,(సింగిడి) చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తొలిముద్ద' కార్యక్ర మం కల్వకుర్తిలో ప్రారంభమైంది. కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డు హరిజనవాడ కాలనీలో ఉన్న 2వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రారంభిం చారు.జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, డీఆర్వో పాండు తదితరులతో కలిసి ఎంపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో భాగంగా తొలిరోజు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నా రులకు కిచిడీ, ఉప్మా, ఉడకబెట్టిన గుడ్లు అందిం చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. చిన్నారులకు రుచికరమైన, నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాలను అందించ డమే 'తొలిముద్ద' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

చిన్నారుల పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: ఎంపీ మల్లు రవి

ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. చిన్నారుల పోషణ అనేది భవిష్యత్ తరాల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ముఖ్యమైన అంశమని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పోషకాహార కార్యక్రమాలు ప్రతి అర్హుడైన చిన్నారికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ చిన్నారుల నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను అమలు చేసేలా చర్యలు చేపడుతోందని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాలకు సహకా రం అందిస్తాం:

ఎమ్మెల్యే కసిరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ప్రతి చిన్నారికి 'తొలిముద్ద' కార్యక్రమం పూర్తి ప్రయోజనం అందేలా స్థానికంగా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై తల్లిదండ్రుల్లో కూడా అవగా హన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే కేంద్రాలుగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

ఆహారం నాణ్యతపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, 'తొలిముద్ద' కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అందిం చే ఆహారం నాణ్యత, పరిమాణం, నిర్ణయించిన మెనూ అమలు వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పంపిణీ ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, పోషక స్థాయిని ఎప్పటికప్పుడు గుర్తిస్తూ అవసరమైన సేవలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. చిన్నారులకు ఇంటి వద్ద కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో 'తొలిముద్ద' కార్యక్రమం పటిష్టంగా అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, పి సి సి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్, మున్సిపాల్టీ కౌన్సిలర్ లు సర్పంచులు ఉపసర్పంచ్ సంబూ ఇస్తారీ,ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో మంత్రుల వరాల జల్లు..

రైతులకు 150 స్ప్రింక్లర్లు, మహిళా సంఘాలకు 7.23 కోట్ల చెక్కు



కల్వకుర్తి, (సింగిడి): కల్వకుర్తి మున్సి పాలిటీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పా టుకు శు క్రవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. రూ. 50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్డూరి లక్ష్మణ్ కుమార్, నాగర్‌కర్నూ ల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వస తుల కల్పనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌కు అదనపు నిధులు

కల్వకుర్తిలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌కు అవసరమైన అదనపు నిధులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటా మని మంత్రులు తెలిపారు. అభివృద్ధి పనులు నిధుల కొరతతో నిలిచిపోకుండా అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. రైతులకు 150 స్ప్రింక్లర్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రైతులకు 150 స్ప్రింక్లర్లను అందజేశారు. వ్యవసాయ రంగంలో నీటిని పొదుపుగా వినియోగించుకునేందుకు సూక్ష్మ సేద్య పద్ధతు లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాలకు రూ. 7.23 కోట్ల చెక్కుమహిళా సంఘాలకు రూ. 7 కోట్ల 23 లక్షల 20 వేల విలువైన చెక్కును మంత్రులు అందజేశారు. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని మహిళలు మరింత స్వయం సమృద్ధి సాధించాలని ఈ సందర్భంగా సూచించారు.ఎస్సీ సంక్షేమానికి ప్రాధాన్యత కల్వకుర్తి నియోజకవర్గంలో ఎస్సీ సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో రాజ్యాంగ నిర్మాత సేవలు, సమాజానికి ఆయన అందించిన మార్గదర్శకత్వం ప్రజలకు మరింత చేరువ అవుతుందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్,మున్సిపాల్టీ కౌన్సిలర్ లు సర్పంచులు ఉపసర్పంచ్ సంబూ ఇస్తారీ,ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ అభివృద్ధికి 52 వేల కోట్లతో మౌలిక వసతులు

ప్రజాభవన్‌లో 'ఆర్టీసీ, మెట్రో' కామన్ పాస్‌ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్.
రూ.38,000 కోట్లతో మెట్రో ఫేజ్-2, శనివారం కామన్ పాస్‌పై ప్రయాణించనున్న మంత్రుల బృందం





కుత్బుల్లాపూర్, (సింగిడి) ప్రజా పాలన ప్రభుత్వంలో హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాలు, శరవేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నా మని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహానగర సమగ్ర ప్రగతే లక్ష్యంగా రూ



స్టన్నింగ్ బ్యూటీ దిశా

దిశా పటానీ ఒక ప్రముఖ భారతీయ చలనచిత్ర నటి మోడల్. ఆమె ప్రధానంగా హిందీ (బాలీవుడ్) చిత్రాలలో నటిస్తుంది. తెలుగు ప్రేక్షకులకు కూడా ఆమె సుపరిచితురాలే.

ప్రముఖ సినిమాలు:
బాఘీ 2
భారత్
మలంగ్
రాధే
ఏక్ విలన్ రిటర్న్స్
యోధ

సినీ ప్రస్థానం

తెలుగులో తొలి సినిమా: దిశా పటానీ తన నటనా జీవితాన్ని టాలీవుడ్ సినిమాతోనే ప్రారంభించారు. 2015లో పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వరుణ్ తేజ్ సరసన నటించిన 'లోఫర్' సినిమాతో ఆమె వెండితెరకు పరిచయమయ్యారు.

బాలీవుడ్ ఎంట్రీ: 2016లో వచ్చిన 'వీ.ూ. ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాతో ఆమె బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఈ సినిమాలో ధోని ప్రియురాలిగా ప్రియాంక పాత్రలో నటించి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు.

వ్యక్తిగత జీవితం..

పుట్టిన తేదీ: జూన్ 13, 1992న ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో జన్మించారు.

చదువు: ఆమె లక్నోలోని అమిటీ యూనివర్సిటీ నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో పట్టా పొందారు. మోడలింగ్ రంగంపై ఆసక్తితో ఆమె సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టారు.

అంతర్జాతీయ ప్రాజెక్ట్..

ప్రఖ్యాత నటుడు జాకీ చాన్‌తో కలిసి 'కుంగ్ ఫు యోగా' అనే చైనీస్ యాక్షన్ కామెడీ సినిమాలో కూడా ఆమె నటించారు. కల్కి 2898 AD: పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం 'కల్కి 2898 ూాణ'లో ఆమె ఒక కీలక పాత్ర (రోక్సీ) పోషించారు.

సోషల్ మీడియా గుర్తింపు

దిశా పటానీకి సోషల్ మీడియాలో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నారు. ఆమె తన ఫిట్‌నెస్ వీడియోలు, గ్లామరస్ ఫోటోషూట్‌లు, మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాల ద్వారా ఎప్పుడూ వార్తల్లో ఉంటారు. ఆమెను బాలీవుడ్ గ్లామర్ క్వీన్స్‌లో ఒకరిగా భావిస్తారు.

సిన్మా సింగిడి
Cinma Singidi

శనివారం
3-10-2026



ఆ స్వేచ్ఛతో భారమంతా దిగిపోయింది..

డైరెక్టర్ అవ్వాలన్నదే

నా కోరిక..

అక్షర హాసన్

కోలీవుడ్ లోకనాయకుడు కమల్ హాసన్ కూతురిగా ఇండస్ట్రీకి వచ్చిన అక్షర హాసన్ ప్రత్యేకమైన గుర్తింపును రాబట్టుకున్నారు. 'షమితాబ్తో' నటిగా మారిన ఆమె బాలీవుడ్‌లో పలు చిత్రాలతో మెప్పించారు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ స్టార్ కిడ్‌గా అమ్మడుకి క్రేజ్ బాగానే వచ్చింది. ఇటీవల 'సిమ్యులాక్రా' చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన ఈ భామ.. తాజాగా, ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన కెరీర్ గురించి చెబుతూ అక్షర ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తన మొదటి ఉద్యోగం నటిగా గానీ, అసిస్టెంట్ డైరెక్టర్‌గా గానీ కాదని, మొదట కొరియోగ్రాఫర్‌గా కెరీర్ ప్రారంభించానని చెప్పారు. స్నేహితుల మ్యూజిక్ వీడియోలకు డాన్స్ కంపోజ్ చేసేదానినని, అసలైన తన లక్ష్యం దర్శకత్వం వహించడమేనని తెలిపారు.



అందుకే డైరెక్టర్ కావాలనే ఉద్దేశంతోనే ఏడీగా పనిచేశానని, అయితే నటనను కనీసం ప్రయత్నించకుండా ఎలా వదులుకోగలం అనే ఉద్దేశంతోనే ఈ రంగంలోకి అడుగుపెట్టానని చెప్పారు. భవిష్యత్తులో ఖచ్చితంగా డైరెక్టర్ అవుతానని అన్నారు. అలాగే తమ కుటుంబం గురించి చెబుతూ.. కమల్ హాసన్, సరికా తమను ఎప్పుడూ నటులు కావాలని బలవంతం చేయలేదని అక్షర అన్నారు. మీరు నటీనటుల కూతుళ్లు కాబట్టి నటన వైపే రావాలని తల్లిదండ్రులు ఎప్పుడూ చెప్పలేదని, మీకు ఇష్టం లేకపోతే నటనలోకి రావొద్దని, మీ ఇష్టమైన రంగంలో అడుగుపెట్టమని స్వేచ్ఛనిచ్చారని తెలిపారు. దీంతో తమపై ఉన్న పెద్ద భారం దిగిపోయిందని చెప్పారు. ఇక సినిమాల విడుదల తర్వాత తమ పనితీరుపై కుటుంబంలో జరిగే విమర్శల గురించి మాట్లాడుతూ.. తాము ఏదైనా తప్పు చేస్తే మొహమాటం లేకుండా ముఖం మీదే విమర్శిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

తెలుగులోకి 'హనుమాన్ అంశ్'..

రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్



ఆధ్యాత్మిక కథాంశంతో తెరకెక్కిన 'హనుమాన్ అంశ్' సినిమా బాలీవుడ్‌లో విడుదలై బాక్సాఫీసు వద్ద రికార్డు స్థాయి వసూళ్లతో సంచలనం సృష్టిస్తోంది. ఎలాంటి భారీ అంచనాలు లేకుండా చిన్న సినిమాగా వచ్చి, నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, హనుమాన్ భక్తుడు నీమ్ కరోలి బాబా జీవిత చరిత్ర మరియు ఆయన బోధనల ఆధారంగా దర్శకుడు విశాల్ చతుర్వేది ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. కేవలం రెండు కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ, ఏకంగా నాలుగు వందల కోట్ల వసూళ్లను రాబట్టి ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ అద్భుతమైన చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించేందుకు రంగంలోకి త్రివిక్రమ్ శ్రీనివాస్‌కు చెందిన ఫార్చూన్ ఫోర్ సినిమాస్ దిగింది.

అయితే మొదట ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18న విడుదల చేయాలని ప్లాన్ చేసినప్పటికీ పలు కారణాలతో వాయిదా పడింది. డీల్ కుదరకపోవడంతోనే త్రివిక్రమ్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోగా.. చివరి నిమిషంలో ఊహించని విధంగా ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ రంగంలోకి దిగింది. తాజాగా అడ్డంకులన్నీ తొలగిపోవడంతో, ఈ సినిమాను అక్టోబర్ 9న గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు హోంబలే ఫిల్మ్స్ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు పెద్ద తెరపై ఈ దైవిక వైభవాన్ని అనుభవించేలా 'హనుమాన్ అంశ్' చిత్రాన్ని తెలుగులో విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. తక్కువ బడ్జెట్‌తో వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ డివైన్ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి

ఫైనల్లీ దాడికి సమయం ఆసన్నమైంది..

ఓమ్ రిలీజ్ డేట్ ప్రకటిస్తూ పవర్‌ఫుల్ పోస్టర్ వదిలిన టీమ్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, మాలీవుడ్ స్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఓమ్'. బ్లాక్ బస్టర్ హిట్ 'అమరన్' ఫేమ్ డైరెక్టర్ రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 16న రిలీజ్ కావాల్సి ఉండగా.. అదే తేదీన సూపర్ స్టార్ రజినీకాంత్ 'జైలర్-2' విడుదల ఉన్న కారణంగా 'ఓమ్' సినిమాను వాయిదా వేశారు. ఈ క్రమంలో తాజాగా కొత్త విడుదల తేదీని ప్రకటిస్తూ సరికొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. 'అత్యంత శక్తివంతమైన దాడికి సమయం ఆసన్నమైంది.. ూవీ ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 20, 2026న థియేటర్లలో విడుదల కానుంది' అని తెలుపుతూ విడుదల చేసిన పోస్టర్‌లో ధనుష అండ్ మమ్ము?ట్టి సీరియస్ యాక్షన్ మూడ్‌లో చేతిలో గన్‌లు పట్టుకుని కనిపిస్తూ సినిమాపై హైప్‌ను క్రియేట్ చేస్తున్నారు. కాగా... ఎర్రచందనం స్మగ్లింగ్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమాలో సాయి పల్లవి, శ్రీలీల, నసీరుద్దీన్ షా కీలక పాత్రలు పోషిస్తుండగా.. సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నాడు.

తండ్రిగా మారిన అనుభవం అద్భుతం: విక్కీ కౌశల్



బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కైఫ్వి క్కీ కౌశల్) గతేడాది నవంబరులో మగబిడ్డకు (విహాన్) జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. తండ్రిగా మారిన తర్వాత తన జీవితంలో వచ్చిన మార్పుల గురించి విక్కీ కౌశల్ తాజాగా వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. కొడుకుతో కత్రినా గడుపుతున్న క్షణాలను చూస్తుంటే తన జీవితం పరిపూర్ణమైనట్లుగా ఎంతో సంతృప్తిగా అనిపిస్తోందన్నారు. "తండ్రి అయ్యాక జీవితంలో వచ్చిన మార్పులను మాటల్లో వివరించలేను. అదొక అద్భుతమైన అనుభూతి. బిడ్డతో కత్రినా పంచుకుంటున్న సంతోషాన్ని చూసినప్పుడు.. ఆ అందమైన క్షణాలు అలాగే ఉండిపోతే బాగుంటుందనిపిస్తోంది" అని విక్కీ చెప్పుకొచ్చారు. "తండ్రి అయ్యాక నాలో సున్నితత్వం, బాధ్యత మరింత పెరిగాయి. పిల్లలు ఇంట్లో వాళ్లని చూసే అన్నీ నేర్చుకుంటారు. అందుకే గత పది నెలలుగా నా ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ మార్చుకుంటున్నా. ఇటీవల ముకేశ్ అంబానీ ఇంట జరిగిన గణేశ్ వేడుకల్లో కత్రినా కైఫ్ పాల్గొన్న విషయం తెలిసిందే. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత బరువు పెరగడంతో కొందరు నెటిజన్లు ఆమెను ట్రోల్ చేశారు. దీనిపై విక్కీ దంపతులు మౌనంగా ఉన్నప్పటికీ.. స్టార్ హీరో సల్మాన్ ఖాన్ (ఝుశ్రీఝుఅ ఖఫ్ఝుఅ) 'బిగ్ బాస్' వేదికగా ట్రోలర్స్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు. "బిడ్డకు జన్మనిచ్చిన ఓ తల్లిని ట్రోల్ చేయడం ఏంటి? ప్రెగ్నెన్సీ తర్వాత బరువు పెరగడం సహజం. కత్రినా ప్రస్తుతం తన కుటుంబంతో సమయం గడుపుతోంది. మళ్లీ షూటింగ్స్‌లో పాల్గొనే సమయానికి ఆమె కచ్చితంగా తిరిగి ఫిట్‌నెస్ సాధిస్తుంది" అని సల్మాన్ పేర్కొన్నారు.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737